# సమాజ జ్ఞానాధారిత అభివృద్ధి

## ప్రజాసమీకరణ కొరకు కరదీపిక

జోసెఫ్ జేవియర్



# సమాజ జ్ఞానాధారిత అభివృద్ధి

## ప్రజాసమీకరణ కొరకు కరదీపిక


## జోసెఫ్ జేవియర్

అసోసియేట్స్

శ్రీమతి విద్యాసాయినాథన్

డాక్టర్ సదానంద్ బాగ్

అనువాదము:

శ్రీ కొండూరి వీరయ్య, రేవ. ఫా. పప్పుల సుధాకర్,

రేవ. ఫా. కనపాల కిరణ్, కోన తంబి

# సమాజ జ్ఞానాధారిత అభివృద్ధి ప్రజాసమీకరణ కొరకు కరదీపి

## రచయిత: జోసెఫ్ జేవియర్

© ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్, బెంగుళూరు
కారిటాస్ ఇండియా, న్యూఢిల్లీ

మొదట 2021లో ప్రచురించబడింది.

ISBN: 978-81-952078-3-1

**ప్రచురణ :**

**ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్**
24 బెన్సన్ రోడ్, బెన్సన్ టౌన్
బెంగుళూరు – 560046
Email: ajoexavier@gmail.com
Web : www.isibangalore.com

కారితాస్ ఇండియా
సీబీసీఐ సెంటర్, 1 అశోక్ ప్లేస్
న్యూఢిల్లీ – 110001
Web : www.caritasindia.org

కవర్ అండ్ డిజైన్ : జ్యోతి ప్రింటర్స్
ముద్రణ: జ్యోతి ప్రింటర్స్, సి–12, సెక్టార్ –8, నోయిడా – 201301

ప్రచురణకర్తల సహకారంతో ఈ ప్రచురణను ఏ రూపంలోనూనా, ఏవిధంగానైనా పునఃప్రచురణ చేయవచ్చు లేదా ప్రసారం చేయవచ్చు. భారతదేశం మరియు / లేదా ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్, బెంగుళూరు అనువదించడానికి, పునరుద్ధరించుటకు పూర్తి హక్కులను కలిగి ఉంటుంది మరియు భవిష్యత్తులో లాభాపేక్షలేని ప్రయోజనాల కోసం ఇతర సంస్థలు తగిన అంగీకారంతో విషయాన్ని స్వయంగా లేదా ఇష్టపడే సంస్థల భాగస్వామ్యంతో తిరిగి ప్రచురించవచ్చు.

# విషయసూచిక


ముందుమాట . . . . . . . . . . 4

స్పందనలు . . . . . . . . . . 8

సందేశం. . . . . . . . . . 10

Abbreviations. . . . . . . . . . 13

1. సమాజ భాగస్వామ్యంతో సాగే అభివృద్ధి – పరిచయం . . . . . . . . . . 15
2. నమ్మకం మరియు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడం . . . . . . . . . . 29
3. ప్రాజెక్టు లక్ష్యాలు, విలువలు, సంఘ సమీకరణ ఉద్దేశ్యాలు ఉమ్మడి అవగాహనను పెంపొందించటం . . . . . . . . . . 35
4. వైవిధ్య భరితమైన మరియు సమన్వయంతో కూడిన సిబిఓల ఏర్పాటు – పనివిధానం . . 41
5. నాయకత్వం, విజ్ఞానాభివృద్ధి, విమర్శనాత్మక చైతన్యం అభివృద్ధి చేయటం . . . . . . . . . . 49
6. సామాజిక సమస్యలు గుర్తించటం ప్రాధాన్యతలు ఎంచుకోవటం . . . . . . . . . . 57
7. బాధ్యతలు నెరవేర్చేవారు – విస్తృతమవుతున్న ఉపాధి అవకాశాలు . . . . . . . . . . 65
8. విస్తృతానుభవం . . . . . . . . . . 75
9. కార్యచరణ – పునరాలోచన ప్రక్రియ, మరియు ప్రయోగాత్మక ఉదాహరణలు . . . . . . 83
10. కలిసి పని చేయుట, సమూహాల ఏర్పాటు న్యాయ సహాయక చర్యలు . . . . . . . . . . 91
11. స్వచ్ఛంద సేవ, ఇచ్చుట, పంచుకొను . . . . . . . . . . 99
12. వేడుకలు నిర్వహించుట, సంఘాలకు, సభ్యులకు గుర్తింపు మరియు గౌరవం . . . . . . 107
13. క్రియాశీల సహాయక సంస్థ యొక్క పాత్రలో మార్పు . . . . . . . . . . 113

ఎపిలాగ్ . . . . . . . . . . 119

Select Bibliography . . . . . . . . . . 123

# ముందుమాట



ప్రజాస్వామ్య సమాజంలో వివిధ వర్గాల్లో హక్కులు, సంక్షేమం వంటివి సామాజిక ఉద్యమాల ద్వారా రూపుదిద్దుకుంటాయి. ప్రధాన సామాజిక రూపాలలో ప్రజా ఉద్యమాలు ఒకటి, వీటి ద్వారా సామూహిక జ్ఞానం పొందటం మరియు సామూహిక స్వరమును పెంచటం, సమాజంలో మానవ హక్కులు, ప్రజా సంక్షేమం మరియు శ్రేయస్సు కోరుకుంటూ, న్యాయవాద మరియు సామూహిక చర్య అను వివిధ రూపాలయందు అందరిని భాగస్తులను చేయటం. గత 50 ఏళ్లుగా జరిగిన ఎన్నో ఉద్యమాలు, భారీ జన సందోహాలకు మనమే సాక్ష్యం. అలాంటి గొప్ప సంస్కరణల ద్వారా యువతగన్న కలలు, ఆశయాలతో పాటు కార్మికులు, రైతులు, దళితులు, వివిధ మతాల మైనారిటీలు, మహిళలు, ట్రాన్స్ జెండర్ల మొదలగు వారందరి హక్కులు ముందుకు వచ్చాయి. వర్గాలను కూ డగట్టడం, వారిని నడిపించడం, కార్యకర్తలును తయారు చేయడం,కార్యకర్తలకు సూచనలిచ్చి నడిపించడం వంటి వాటిలో విజయం సాధించడం వల్లే ఈ ఉద్యమాలన్నీ ప్రభావితం చూపినాయి. నిర్ణయాలు తీసుకోగల సామర్ధ్యాన్ని పెంపొందించడం, నాయకులుగా వారి పాత్రలను పెంచడం అదే సమయంలో వారు పనిచేస్తున్న స్థానిక ప్రాంతాల బాధ్యతలను వారికి అప్పగించడం ద్వారా ఇది సాధ్యమైంది. సామాన్య జనం నుంచి కార్యకర్తలనుఎంచుకొని వారికి సామాజిక వ్యవహారాల ను నేర్పి చైతన్యవంతులను చేసేందుకు ఓ కరదీపికనేడు అవసరమైంది. సమాజ జ్ఞానాదారిత అభివృద్ధి – ప్రజా సమీకరణ కొరకు కరదీపిక ద్వారా ఆ అవసరం నెరవేరింది. దీన్ని డాక్టర్ జోసెఫ్ జేవియర్, శ్రీమతి శ్రీవిద్యా సాయినాతన్ మరియు డాక్టర్ సదానంద్ బాగ్‌లతో కలసి తయారు చేశారు.

సమాజ భాగస్వామ్యంతో సాగే అభివృద్ధి – పరిచయం అనే మొదటి అధ్యాయం, ఈ కరదీపికకు అవసరమైన అంశాలతో కూడిన ముసాయిదాను అందిస్తుంది. ఇది జన చైతన్య ప్రక్రియకు, సమాజ మార్పునకు దోహదపడే కోణాలతో కూడి ఉంటుంది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత వచ్చిన ప్రభావిత అభివృద్ధి సిద్ధాంతాలపై ఇది విమర్శనాత్మక వ్యాఖ్యలను చేస్తుంది. అందులో ప్రత్యేకించి ఆధారపడుట సిద్ధాంతం, ఆధునికీకరణ సిద్ధాంతం, కొనసాగింపు అభివృద్ధి సిద్ధాంతం, సామాజి క అభివృద్ధి సిద్ధాంతం వంటి వాటిపై సాధారణ ప్రజలకు అర్ధమయ్యే భాషలోవ్యాఖ్యానాలను అం దిస్తుంది. అభివృద్ధిలోని నాలుగు రకాల అంశాల గురించి ఇది ప్రస్తావిస్తుంది. అందులో సహాయ విధానం, అభివృద్ధి విధానం, సామాజిక చర్యల విధానం, అలాగే మానవ హక్కుల విధానాలు ఉన్నాయి. ఈ చర్చ సామాజిక – సాంస్కృతిక యొక్క లోటుపాటులు స్పర్శిస్తుంది.

ఇందులో ప్రత్యేకించి డాక్టర్ అమర్త్యసేన్ సిద్ధాంతాలను గూర్చి ఈ అధ్యాయం వివరిస్తుంది. ప్రజా సమీకరణ ప్రక్రియ గురించి పటాలు ద్వారా అర్ధమయ్యేలా సులువుగా వివరిస్తుంది. ప్రమాదకరమైన

పరిశోధనలు, ప్రజాభివృద్ధి నైతిక విలువలను దాటి ప్రయోగాలు చేయడం పై ఉన్న ప్రమాదాలపై కూడా ఈ అధ్యాయం వ్యాఖ్యానిస్తుంది.

గౌరవం ఇచ్చి పుచ్చుకోకుండా, నిర్ణయాత్మక వ్యవహారాల్లో అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఓ బృందాన్ని తయారు చేయడం కుదరని పని. దీనిపై పని చేసేందుకు దీర్ఘకాలం పాటు స్థిరమైన నిర్ణయంతో, నిబద్ధతతో పని చేయగల కార్యకర్తలు అవసరం. రెండవ అధ్యాయంలో 'నమ్మకం మరియు ఆత్మ విశ్వాసాన్ని పొంపొందించడం' ప్రజా సమీకరణకు కావాల్సిన ప్రజాస్వామిక, భాగస్వామ్య పద్ధతులకు సంబంధించి పలు విషయాలను కార్యకర్తలకు తెలియజేస్తుంది.

సామాజిక కార్యకర్తకు, ప్రత్యేకమైన పని, లక్ష్యాలు అత్యంత ప్రధానమైనవి. ఇవి సమాజంలోని ఇతరులకు కూడా ఉండాల్సిన అవసరం ఉంది. దీన్ని పెంపొందించేందుకు అవసరమైన వ్యూహాలు కూడా ఉండాలి. సంయుక్త అవగాహన కలిగిన ఉద్దేశాలు, విలువలను అభివృద్ధి చేయడం, పలు ఉమ్మడి ఆసక్తికర అంశాలు, విలువలు, సౌభ్రాతృత్వం, సామాజిక సహకారం, సామాజిక న్యాయం, దయ, పర్యావరణ సంరక్షణ వంటి అంశాలను గురించి ఈ మూడవ అధ్యాయం చర్చిస్తుంది.

ఏ కార్యక్రమం లేదా ప్రాజెక్ట్ విజయానికైనా సమాజంలో ఉన్న వివిధ ప్రజా సంఘాలు (సీబీఓ) చాలా ముఖ్యమైనవి. సామాజిక స్థాయిలో వివిధ సంఘాల ఏర్పాటు, స్థిరమైన విభిన్న సంఘంలో పనితీరు, ఉమ్మడి లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకోవడం, ఎవరెవరు సంఘ సభ్యులుగా ఉండాలి, విధి విధానాలు, పలు కార్యనిర్వ హణ వ్యవహారాలు మొదలగు వాటిని ఈ నాల్గొవ అధ్యాయం వివరిస్తుంది.

సమాజం కేంద్రంగా ఉన్న ప్రపంచంలో సామాజిక న్యాయం, సమానపంపకం, లింగ పరమైన న్యాయం వంటివి పునాది కావాలి. అయిదో అధ్యాయం విమర్శనాత్మక చేతనా మేల్కొలుపు విధానాన్ని, నాయకత్వం, జ్ఞానాన్ని అభివృద్ధి చేయడం గురించే మాట్లాడుతుంది. ఈ అధ్యాయం ప్రకారం ఈ వ్యవహారం ఒక చెట్టుతో పోల్చబడింది. సమాజం అనేది చెట్టు పై భాగమైతే, దాని వేర్లు యువత, మహిళలు, పురుషులు, మరియు పిల్లలు అని పోల్చి వివరించారు. సమాజంలోని పలు అసమానతలు, నిస్సహాయతలు, వివక్షలపై విమర్శ నాత్మక ఆలోచన చెయ్యడం ద్వారా, సామాజిక చైతన్యం ద్వారా ఎవరిని ప్రశ్నించాలి అనే విషయాలను ఈ అధ్యాయం వివరిస్తుంది. తన సోదరి పై జరిగిన అక్రమ రవాణా దాడిని ఓ గిరిజన బాలిక ఎలా ఎదుర్కొందనే విషయాన్ని ఈ అధ్యాయం చివర్లో తెలుసుకుంటాం.

ప్రజా చైతన్యమునకు సంబంధించి రెండు ముఖ్యమైన అంశాల్లో సూక్ష్మ స్థాయి ప్రణాళిక అవసరం. ఆరోవ అధ్యాయంలో సామాజిక సమస్యలను గుర్తించడం, వాటి ప్రాధాన్యత గురించి వివరిస్తుంది. దీన్ని స్మార్ట్ అనే పద్ధతి ద్వారా వివరిస్తుంది. ఇందులో చురుకైన – నిర్దిష్ట, కొలవగల, సాధించదగిన, నిర్దిష్ట కాలపరిమితి అనే అయిదు అంశాలు ఉంటాయి. ఒకేసారి ఎక్కువ సమస్యల పై ద్రుష్టి పెట్టకూడదు అని సూచిస్తుంది.

ప్రజా కార్యకర్తలకు, అధికారులు, కార్యలయాలకు సంబంధించిన వాస్తవిక నిధుల నిల్వ, పనులు – పని తీరు వంటి విషయాలపై తప్పక అవగాహన ఉండాలి. వీటితో పాటు చట్టం, చట్టపరమైన వ్యవస్థకు సం బంధించిన విషయాలపై కూడా అవగాహన ఉండాలి. సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తులు చేయ డం, ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేయండం, శాంతియుతంగా సమస్యలను పరిష్కరించడం, సో షల్ మీడియా, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా పలు పద్ధతులను ఉపయోగించి విషయాలను ప్రజల ఎదుటకు తీసుకెళ్లే నైపుణ్యం కావాలి. దీని ద్వారా సామాజిక భద్రత అవకాశాలు మెరుగవుతాయి. బాధ్యతలు నెరవేర్చేవారు – విస్తృతమవుతున్న ఉపాధి అవకాశాలు అనే ఏడో అధ్యాయం దీని గురించే వివరిస్తుంది. స్థానిక ప్రభుత్వాలు, అధికారులు, రాజకీయ – ప్రభుత్వ విధివిధానాల గురించి ఇది మాట్లా డుతుంది.

వివిధ రకాల సామాజిక –సాంస్కృతిక, భౌగోళిక పలు ప్రదేశాల్లో జరిగిన సౌభ్రాతృత్వ ఉద్యమాలతో పాటు ప్రజా సామాజిక సంస్థలు, ప్రభుత్వేతర సంస్థల గురించి ప్రజా సమీకరణ చేసే కార్యకర్తలకు అవగాహన ఉండాలి. దీని కోసం పలు కార్యక్రమాలు, అధ్యయన పర్యటనలను పరిశీలించాల్సి ఉంటుంది. 'విస్తృతా నుభవం అనే ఎనిమిదో అధ్యాయం' క్షేత్రస్థాయి పరిశీలనపై ముఖ్యమైన విషయాలను తెలియజేస్తుంది. పలువురు సహపనివారు చెప్పిన అంశాలపై ఈ అధ్యాయంలో ఉంటుంది.

నేర్చుకున్న ముఖ్యమైన అంశాల్లో ఏయే కారణాలు ఎందుకు, ఎప్పుడు, ఎలా, ఎక్కడ విజయాలకు, అపజ యాలకు మూలంగా మారాయో పరిశీలన, ప్రభావిత మూల్యాంకనం ద్వారా మనకు అర్థమవుతుంది. కార్యచరణ – పునరాలోచన ప్రక్రియ, ప్రత్యక్ష అనుభవాలు గురించి తొమ్మిదో అధ్యాయం మనకు తెలియ జేస్తుంది. దీనికి సంబంధించిన ఉదాహరణలను మనకు వివరిస్తుంది. చర్య, సమాలోచన, నేర్చుకోవడాన్నిడం చిత్రాల ద్వారావివరిస్తుంది. నేర్చుకోవడం మరియు ప్రణాళిక (ఎం.యల్.పి) పద్ధతి, గిబ్స్ సమాలోచన పద్ధతి, ప్రణాళికా పద్ధతి, క్రమ పద్ధతీకరణ సాధనం పద్ధతి, ఇగ్నేషియన్ లోతయిన సంభాషణ పద్ధతి, పని చెయ్యడం ద్వారానేర్చుకునే పద్ధతి గురించి తెలియజేస్తుంది.

మానవ హక్కులను ప్రోత్సహించి, సంరక్షించే అభివృద్ధి కార్యక్రమాలు, మానవ హక్కుల ఉల్లంఘనకు గురైన ప్రజా సంఘాలను గుర్తించే ప్రక్రియను కలిగి ఉంటాయి. ప్రజలు ఎందుకు తమ హక్కులను అనుభవిం చలేకపోతున్నారు. ప్రజల హక్కుల నిరాకరణను, అన్యాయమైన అధికార పంపిణీని పరిష్కరించడం ద్వారా హక్కుదారులు తమ హక్కులను పొందగలిగేలా వారిని సమర్థవంతులను చెయ్యడం ద్వారా ప్రజల హక్కు లను కాపాడే బాధ్యత కలిగిన వారిని, వారి బాధ్యతలను నెరవేర్చే విధంగా ఒత్తిడి చెయ్యడం, కార్యాచరణకు, ప్రాధాన్యతలకు మార్గదర్శకమైన పరస్పర సహకారం, నెట్ వర్క్ పెంపొందించడం. ప్రజలు నడిపించే ప్రక్రియల ద్వారా హక్కులను సాధించే ప్రక్రియ, సమాచారయుక్త పరస్పర సహకారం మరియు వనరుల భాగస్వామ్యాలు వివరణ కొరకు మార్గదర్శకమైన మార్గాలను పదవ అధ్యాయం పరస్పర సహాకారం, నెట్ వర్కింగ్ మరియు అడ్వొకసీ కార్యక్రమాల గురించి తెలియజేస్తుంది.

స్వచ్ఛంధ సేవ, ఇచ్చుట, పంచుకోను అనే పదకొండో అధ్యాయం స్వయం పరీక్షను ఎలా చేసుకోవాలో నేర్పి స్తాయి. సామాజిక అభివృద్ధికి, సంక్షోభ యాజమాన్యం, పట్టణ, పల్లె ప్రాంతాల్లో ఎలా స్వచ్ఛందంగా నిర్వ హించవచ్చో తెలియజేస్తుంది.

సామాజిక స్ఫూర్తిని కొనసాగించేందుకు సంబరాలు వేడుకలు ఎంతగానో ప్రాముఖ్యమైనవి. సమాజంలోని వ్యక్తుల మధ్య బంధాలను పెంపొందించడం, కలసి నడిచేవారితో, జాలి చూపే వారితో, ఏకం చేసుకోవా లనే భావం ఉన్న వారితో సంబరాలు చేసుకోవాల్సి ఉంటుంది. తద్వారా అందులో పాల్గొన్న వారు సంతో షంగా ఉండటంతో పాటు తమకు గుర్తింపు ఉందని భావిస్తారు. సమూహ వేడుకలు ఎక్కువ మందిని ఆహ్వానించడం ద్వారా సుస్థిరాభివృద్ధిని, ఏకీకృత ప్రయత్నావకాశాలను పొందగలుగుతాం.

వేడుకలు నిర్వహించడం, సంఘాలకు, సభ్యులకు గుర్తింపు మరియు గౌరవం అనే పన్నెండో అధ్యాయం సాంస్కృతిక వేడుకలుసమాజంలో చేసేటటువంటి మేలు గురించి మరియు సంఘ సభ్యుల యొక్క కృషిని వారి యొక్క పాత్రనుబాహ్యంగా గుర్తించడం, కార్యక్రమాలు జరపడంలో ప్రత్యక్షంగా ఎదురయ్యే అడ్డంకులు, అపజయాలను,తీసుకోవలసిన జాగ్రత్తలను ఈ అధ్యాయం వివరిస్తుంది.

ప్రజా సమీకరణ ప్రక్రియకు అత్యంత కీలకమైంది సామర్థ్యాభివృద్ధి, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించు కోవ డం మరియు స్వయం సమృద్ధిగా నిలిచేందుకు సమాజానికి సాధికారత అవసరం. దీని ద్వారా సుస్థిర అ భివృద్ధి కొరకు అవసరమైన నిర్ణయాలను క్రియాశీలకంగా వ్యక్తి స్వీయాభివృద్ధి కొరకు మరియు సమాజ సమగ్రాభివృద్ధి కొరకు ఒక క్రమబద్ధమైన పద్ధతిలో ప్రజా సమీకరణ ప్రక్రియ అనేది అతి ముఖ్యమైనది. క్రీయా

శీల సహాయక సంస్థ యొక్క పాత్రలో మార్పు అనే పదమూడవ అధ్యాయం పని చేసే సంస్థ యొక్క కృషి, ముఖ్యమైన సహాయ సహకారాలు, సుస్థిర అభివృద్ధి కొరకు సమాజంలో ఉత్పన్నమైన విధివిధానాలు ఈ క్రమంలో సమాజ అభివృద్ధిని కొనసాగించుటకు వ్యక్తులను, సంఘాలను గుర్తించడం వంటి విషయాలను ఈ పదమూడవ అధ్యాయం వివరిస్తుంది.

ఈ కరదీపిక చిట్టచివరి సందేశంలో కూడా ఈ పుస్తకం ఎవరైతే ముఖ్యముగా సామాజిక అభివృద్ధికి, సముదాయ సమీకరణ ప్రక్రియలో నిమగ్నమైన వృత్తి కార్యకర్తలకు, సంస్థలకు కరదీపిక ఒక మంచి సహచరునిగా, స్నేహితునిగా చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేస్తుంది. ఈ కరదీపిక సమాజంలో ఉన్నటువంటి ప్రజలను లక్ష్యంగా చేసుకొని వారిని సమాజ అభివృద్ధిలో కేంద్ర బిందువులగా, రథసారథులుగా చేసి స్వచ్ఛంద సేవా సంస్థలను వాటి కార్యకర్తలను, మానవ పరోపకారవాదులు, శిక్షకులను కేవలము ప్రేరకులుగా చూస్తుంది. ఈ కరదీపికలో సామాజిక అభివృద్ధి ప్రక్రియ యొక్క స్వభావము పూర్తిగా మారింది. అది ఇతరుల సహాయం మరియు పరోపకారం పై ఆధారపడే విధానం నుండి హక్కుల సాధన ఆధారిత సమాజ అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లడం మనం ఈ కరదీపికలో చూస్తాం. ఇది సముదాయక వ్యవస్థాపన అనేది ముఖ్యముగా సామాజిక పురోభివృద్ధికార్యక్రమాలను లక్ష్యంగా చేసుకొని ముందుకు వెళ్ళాలి అని తెలియజేస్తుంది. ఈ కరదీపిక అభివృద్ధిని ఎక్కడకూడా సంకుచితంగా ఆర్థికాభివృద్ధి కోణంలో మాత్రమే చూడలేదు కానీ ఈ పుస్తకము మానవ అభివృద్ధి పై సంపూర్ణ అవగాహనే ప్రామాణికంగా తీసుకొనబడి విద్య, ఆరోగ్యము, గౌరవప్రదమైన ఉద్యోగము,మనిషి యొక్క ఆత్మగౌరవం, పౌరసత్వము, బానిసత్వము నుండి, అన్యాయం, పీడింపబడుట, అణచివేతలనుండి స్వేచ్ఛాజీవులుగా అభివృద్ధిని సాధించుటను గురించి వివరించి ఉపయోగకరముగా ఉంటుంది. ఈ కరదీపిక చివరి భాగంలో ఇవ్వబడిన సూచన సాహిత్యములో సామాజిక అభివృద్ధి కొరకు ఆమోదించబడిన సంబంధిత పుస్తకాలు, వ్యాసాలు, సిద్ధాంతాలు మొదలగునవి కలిపి ఇవ్వబడినవి. ఈ కరదీపిక ఏవైతే సంస్థలు, వ్యవస్థలు మనిషిని కులపరమైన, మతపరమైన, స్వార్థపూరితమైన వ్యవస్థలో, వ్యక్తుల యొక్క కోరలమధ్య చిక్కుకొన్న మానవుడిని విముక్తుణ్ణి చేస్తాయో వాటికి సార్వత్రిక ప్రతిజ్ఞ చేస్తూ మానవుని యొక్క ఆత్మ గౌరవమే ప్రామాణికంగా సామాజిక అభివృద్ధికి తోడ్పడుచున్న స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రజా సంఘాలు, సంఘ సంక్షేమ కృషి సంస్థలు, పంచాయితీ రాజ్ సంస్థలు, సామాజిక అభివృద్ధి వృత్తి నిపుణులకు ఈ కరదీపిక శిక్షణ ఇవ్వడానికి, తరగతి గదిలో నేర్పడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది మరియు అందరికిఅందుబాటులో సిద్ధంగా ఉన్నటువంటి జ్ఞానదీపిక.

నేను ప్రత్యేకముగా డాక్టర్ జోసెఫ్ జేవియర్, శ్రీమతి శ్రీ విద్యాసాయినాథన్, డాక్టర్ సదానంద్ బాగ్‌లను ఈ అమూల్యమైన కరదీపికను అద్భుతముగా వ్రాసినందుకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేయుచున్నాను. అదే విధముగా ఈ పుస్తకమును వ్రాయటానికి ప్రచురించటానికి ఆర్థిక వనరులను సమకూర్చిన కారిటాస్ జర్మనీ, కారిటాస్ ఇండియా – న్యూఢిల్లీ వారికి మరియు దీనిని సమయానికి ప్రచురించిన ఇండియన్ సోషల్ ఇన్సిట్యూట్ – బెంగుళూరు వారికి కూడా నా యొక్క ప్రత్యేక అభినందనలు.

**డాక్టర్ విభూతి పటేల్**
మాజీ ప్రొఫెసర్
టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, ముంబై

# కృతజ్ఞతలు - అంగీకారములు



ప్రాజెక్ట్ మూల్యాంకనములు అంచనా అధ్యాయములు అనేవి అభివృద్ధి రంగములో సర్వసాధారణ ముగా జరుగుతుంటాయి. సామాజిక అభివృద్ధి కొరకు ఆర్థిక వనరులు సమకూర్చే సంస్థలు, ప్రాజెక్టులను అమలు పరిచే సంస్థలు, నిత్యం వారు అమలు పరిచే ప్రాజెక్టుల కార్యక్రమాల ద్వారా ప్రజలలో సమాజంలో ఎటువంటి మార్పులు తీసుకువచ్చాయి అని తెలుసుకోవటానికి ఆసక్తితో ఎదురు చూస్తుంటారు. ఇటువంటి అధ్యయనాలు గొప్ప అంతరార్థాలను, అభ్యసనాలను వెలికి తీసుకొని వస్తాయి. అయినప్పటికీ ఇటువంటి గొప్ప ఆలోచనలను చాలా తక్కువగా జ్ఞానాభివృద్ధి ఉత్పత్తులుగా మార్చి ఇతరులకు పంచడం జరుగుతుంది. కానీ ఈ కరదీపిక అటువంటి ఖాళీని పూరించడానికి ఉపయోగపడుతంది. కారిటాస్ జర్మనీ, మిజిరియోర్ వంటి ఆర్థిక స్వచ్ఛంధ సేవా సంస్థలు మరియు భారతదేశములో ఉన్నటువంటి చాలా మైత్రాసనము లలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్న బడుగు బలహీన వర్గాల సముదాయాలతో పని చేస్తూ ప్రజలే సామాజిక అభివృద్ధి ప్రక్రియలకు  నాయకత్వం వహించి బాధ్యత తీసుకొనే విధంగా ప్రోత్సహిస్తూ వస్తున్నారు. ఈ సామాజిక అంచనా అధ్యయనము ఐదు ప్రాంతాలలో చేయబడినది అవి ఎస్.కె.ఎస్. - కోల్కత్త, చేతనాలయ - ఢిల్లీ, ఎస్.కె.ఎస్.ఎస్.ఎస్.-అహ్మ దాబాద్, కృప - ఉజ్జయిని, పి.జి.ఎస్.ఎస్. - ఘోరక్‌పూర్. సముదాయం యొక్క మరియు సమాజాభివృద్ధి సాకారంలో ప్రజలను ప్రోత్సహించే స్వచ్ఛంధ సేవా సంస్థల యొక్క గొప్ప విశాల మైన అనుభావాలను పరిగణలోకి తీసికొని వాటి ఆధారంగా భవిష్యత్తులో సామాజిక ప్రజా సమీకరణ ప్రక్రియలకు, ఇటు భారత దేశంలోనూ మరియు ఇతర దేశాలలో కూడా సామాజిక అభివృద్ధి కార్యకర్తలకు, నిపుణులకు, సంస్థలకు ఉపయోగపడే విధంగా ఈ కరదీపికను తయారు చేయటానికి మొదటి నుండి చివరి వరకు సహృదయంతో నాకు తోడ్పాటును సహాయ సహకారా లను అందించినటువంటి వ్యక్తులను నేను సంతోషముగా ప్రేమ పూర్వకంగా కృతజ్ఞతలు తెలి యచేయుచున్నాను.   వారు శ్రీ పీటర్ సైడిల్ - ఆసియ డెస్క్ కారిటాస్ జర్మనీ, గురుశ్రీ పాల్ ముంజెలి - ఎగ్జిక్టీవ్ డైరెక్టర్ కారిటాస్ ఇండియా, శ్రీ రాజేష్ ఉపాధ్యాయ్ - హెడ్ ఆఫ్ ప్రోగ్రామ్స్ కారిటాస్ ఇండియా, శ్రీ జేమ్స్ - కన్సల్టెంట్ కారిటాస్ జర్మనీ, వీరి యొక్క సహకారాన్ని

ధారాళముగా అందించారు. ప్రత్యేకముగా ప్రొఫెసర్ జొహెన్నెస్ నిఫ్కి – కన్సల్టెంట్ కారిటస్ జర్మనీ, జాన్ పీటర్ నెల్సన్ – ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఐ.జి.ఎస్.ఎస్.ఎస్.లకు తమ యొక్క ఆలోచనాత్మకమైన సలహాలు ఈ కరదీపికకు అందించినందుకు కృతజ్ఞతలు మరియు ప్రతి ఒక్కరికి మరి యొకసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఐదుగురు సాంఘిక సేవా సంస్థల డైరెక్టర్లు – గురుశ్రీ ఫ్రాంక్లిన్ మోసెస్, జాన్ బ్రిట్టో, ఐజాక్ రోమానో, సునీల్ జార్జ్, జేసన్ మాన్యువల్, మరియు పూర్వ సాంఘిక సేవా సంస్థ ఎస్.ఎక్స్.ఎస్.ఎస్.ఎస్. – అహ్మదాబాద్, గురుశ్రీ రాజీవ్ చక్ర నారాయణ్ వారి యొక్క పరిజ్ఞానంతమైన పరిశీలనలను, సూచనలను ఇవ్వడం ద్వారా సామాజిక బహుళ విధానాలు కారణాల ప్రక్రియలను అర్థం చేసుకోవటానికి, సవాళ్ళను సంతోషకర పరిస్థితులను తెలుసుకున్నాము. వారి యొక్క ప్రేరణాత్మక కథనాలు వినడం నాకు చాలా ఆసక్తికరంగా, ఆనందంగా అనిపించాయి. నేను వ్యక్తిగతంగా వారి యొక్క నమ్మకాలు మరియు నిబద్ధతకు ముగ్ధుడనైయున్నాను. సంస్థ యొక్క కో–ఆర్డినేటర్లు, సిబ్బంది అందరు చాలా విధాలుగా వారి య ఒక్క సహాయ సహకారాలను అందించారు.

నేను ఆయా అధ్యయన ప్రాంతాలలో ఉన్న ప్రజలందరికి వారి యొక్క సమాజ సమీకరణ పై వారి అభిప్రాయములను, అవగాహనలను, విమర్శనాత్మక సూచనలను పారదర్శకంగా నాతో తెలియపరచినందుకు అందరికి ప్రత్యేకమైన అభినందనలు తెలియచేయుచున్నాను. ముఖాముఖీ సమావేశాలలో పాల్గొన్న పెద్దలు, మతాధికారులు, పి.ఆర్.ఐ. సభ్యులు, సమాఖ్య భాగస్వాములు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు, గురువులు, పీఠాధిపతులు, బృందచర్చ సభ్యులు, వర్క్ షాప్ బృంద సభ్యులు, వ్యక్తులు , బృంద నాయకులు, మహిళా సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు, పిల్లల సంఘాల ప్రతినిధులు, సముదాయ, బృందాల నాయకులు, వారి యొక్క వ్యక్తిగతమైన పరిజ్ఞానము ద్వారా మరియు ఉమ్మడి సముదాయ అనుభవాలను అనుసరించి వారి యొక్క అమూల్యమైన విషయాలను తెలియచేశారు. ఈ ప్రక్రియ అంతాకూడాను మాకు సామాజిక ఉమ్మడి మేధోసంపత్తిని సంగ్రహముగా తెలుసుకోవటానికి ఉపయోగపడింది. దీనికి వారందరికీ కృతజ్ఞుడనై ఉన్నాను. ఈ అధ్యయన బృందంలో నాతోపాటు కోల్కతాకు చెందిన శ్రీమతి శ్రీ విద్య సాయినాథన్ గారు, మరియు ఢిల్లీకి చెందిన సదానంద్ భాగ్ గారు సభ్యులుగా ఉన్నందుకు వారితో కలిసి మెలసి పని చేసినందుకు నా అదృష్టంగా భావిస్తున్నాను. మరియు వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

**డాక్టర్ జోసెఫ్ జేవియర్ ఎస్.జె**

డైరెక్టర్, ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్, బెంగుళూరు

# సందేశం




మిత్రులారా సమాజ జ్ఞానంలో వేళ్లూనుకున్న అభివృద్ధి అన్న శీర్షికతో ఉన్న ఈ చేపుస్తకాన్ని విడుదల చేస్తున్న సందర్భంగా మీకందరికీ శుభాకాంక్షలు. ఈ పుస్తకం నియంత్రిత సామాజికాభివృద్ధి కార్యాచరణకు ఉపయుక్తంగా ఉంటుంది.

కారిటాస్, ఇండియా నియంత్రి అభివృద్ధిని "చైతన్యపూరితమైన, సామాజిక మార్పు దిశగా, ప్రత్యేకించిపేదలు, అభివృద్ధి క్రమం నుండి పక్కకు నెట్టేయబడిన వారి జీవితాల్లో మార్పుసాధించే దిశగా అమలుజరిగే ఆచరణాత్మక క్రియ" అని నిర్వచిస్తోంది. దోపిడీ శక్తుల గురించి విమర్శనాత్మక అవగాహన పెంపొందించటం ద్వారా అభివృద్ధి క్రమం నుండి నెట్టేయబడిన వారి చైతన్యాన్ని పెంపొదించటం, చైతన్యాన్ని పెంపొందించటానికి కావల్సిన విద్యార్జనకు మార్గం చూపించటం ఈ పద్ధతిలో కీలకమైనప్రక్రియలు. అవగాహన కల్పించటానికి మాత్రమే పరిమితం కాకుండా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొదించాలి. పెరిగిన ఆత్మవిశ్వాసంతో ఈ ప్రజలు ఐక్యం కావాలి. తమతమ సామాజిక జీవితాలను మార్చుకోవటానికి ఉమ్మడిగా ప్రయత్నం చేగయలిగేలా చేయాలి.

సంఘ సమీకరణ కారిటాస్ ఇండియా కార్యకలాపాల్లో కీలకమైనది. పేదరికం నుండి ప్రజలను విముక్తి చేయటానికి ఉద్దేశించిన కార్యక్రమం. న్యాయమైన సమాజాన్ని నిర్మించే క్రమంలో పేదలందరి ఆత్మగౌరవాన్ని పెంపొందిచేలా చేయటం కారిటాస్ ఇండియా లక్ష్యాల్లో ముఖ్యమైనది. కారిటాస్ జర్మనీ సహకారంతో సాగుతున్న ఈ ప్రయాణంలో స్థానిక సమాజాల నిర్దిష్ట పరిస్థితులను అధ్యయనం చేసి విశ్లేషించి వారిని సశక్తులను చేసే దిశగా జోక్యం చేసుకుంటున్నాము.

స్థానిక సమాజాల నేతృత్వంలో సాగుతున్న అభివృద్ధి క్రమాన్ని అమలు చేయటంలో మన క్షేత్ర స్థాయి కార్యకర్తలు సాధించిన అనుభవాలను క్రోడీకరించటం ద్వారా ఈ కార్యాచరణ ప్రణాళికను రూపొందించు కున్నాము. క్షేత్రస్థాయిలో మన కార్యకర్తలు, మోటివేటర్లు సాధించిన నైపుణ్యాలు, అనుభవాలు, అభిప్రాయాలు, జ్ఞానం సమాహారమే ఈ నివేదిక. ఈ అనుభవాలతో కూడిన ఆచరణ ద్వారానే క్షేత్ర స్థాయి కార్యకర్తలు స్థానిక సమాజాల అభివృద్ధి యజ్ఞంలో తమ పాత్రను మరింత ఇనుమడింప చేసుకున్నారు. ఈ కార్యాచరణ ప్రణాళికను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయటంలో, పూర్తిస్థాయిలో ఉపయోగించాలని అంకిత భావంతో ఉంది. మన సంస్థలో పని చేస్తున్న సంఘ శిక్షకులకు విస్తృతంగా ఈ పాఠ్యాంశాన్ని అందించనున్నాము. దీనికి గాను వివిధ భాషల్లో అనువాదం చేయిస్తున్నాము. ఈ పాఠ్యాంశం సంఘ సమీకరణ నైపుణ్యాలు పెంపొందించుకోవటానికి, నూతన అభివృద్ధి నమూనాలు రూపొందించటానికి, సంఘ యాజమాన్యాన్ని అభివృద్ధి చేయటానికి, విశేషంగా ఉపకరిస్తుందని భావిస్తున్నాము.

కారిటాస్ ఇండియా తరఫున డాక్టర్ జోసెఫ్ జేవియర్ నాయకత్వంలో ఈ పరిశోధనలో నిమగ్నమై ఉన్న వారందరికీ అభినందనలు. ఈ పాఠ్యాంశాన్ని రూపొందించటానికి కావల్సిన అన్ని రకాల సహాయ సహకారాలు అందించిన కొలకత్తా, ఉజ్జైని, అహ్మదాబాద్, ఢిల్లీ, గోరఖ్‌పూర్ డియోసెస్ అందించిన సహకారానికి ధన్యవాదాలు.

**ఫాధర్ పాల్ మూంజెలి**

కారిటాస్ ఇండియా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

# సందేశం



సంఘ సమీకరణ విషయంపై ఇండియన్ సోషల్ ఇనిస్టిట్యూట్, బెంగుళూరు, కారిటాస్ ఇండియా సాగించిన ఈ ఉమ్మడి కృషికి నా అభినందనలు. ప్రజా జీవితాన్ని పలు రకాల మార్గాల్లో ముందుకు తీసుకెళ్లటానికి జరిగే ప్రతి ప్రయత్నంలోనూ సంఘ సమీకరణ స్థానిక సమాజాల సమీకరణ అనివార్య ప్రక్రియ.

ఈ పుస్తకాన్ని రూపొందించేందుకు సాగించిన పరిశోధన ప్రభుత్వేతర సంస్థలకు బాగా ఉపయోగపడుతుందనటంలో సందేహం లేదు. ఈ పుస్తకం రూపొందించటం కోసం వివిధ సంస్థలు, వ్యక్తులతో సమన్వయం చేసుకోవడంద్వారా కారిటాస్ ఇండియా సాంఘికాభివృద్ధి రంగానికి ఇతోధిక సేవలందించి నట్లవుతుంది. విశేష ప్రతిభతో సాగించిన ఈ పరిశోధన దేశంలో అనేకమందికి ఉపయోగపడుతుందని విశ్వసిస్తున్నాము. క్షేత్రస్థాయి సమీకరణకు నిర్దిష్టమైన ప్రణాళిక, పార్శ్యాంశమూ ఏమీ లేనందున క్షేత్రస్థాయిలో పని చేసే వాళ్లు వివిధ దశల్లో అనుసరించాల్సిన కార్యాచరణ ప్రణాళికను ఈ పుస్తకం వివరిస్తోంది.

సంస్కృతి, విలువలు, ప్రమాణాలు విషయంలో వైవిధ్యం ఉన్నప్పటికీ వివిధ ప్రాంతాల్లో అమలు జరుగుతున్న క్షేత్ర స్థాయి కార్యకలాపాలు, వాటి నుండి పోగుపడ్డ అనుభవాలను క్రోడీకరించటంలో పరిశోధకులు మంచి ప్రతిభ కనబర్చారు. ఈ కృషి సామాజిక అభివృద్ధి రంగంలో పని చేసే ప్రతి ఒక్కరికీ అవసరమైనది. అనుసరణీయమైనది. వారి పరిశోధనా ప్రతిభకు ఈ నివేదిక నిదర్శనం.

ప్రోత్సాహకుల పాత్రకున్న పరిధి పరిమితి గురించి స్పష్టమైన అవగాహన ఉంది. సంఘ నిర్మాణం, అభివృద్ధి నమూనాలు రూపొందించేటప్పుడు మార్గదర్శక పాత్ర పోషించే వాళ్లు ఆచరణలో ప్రజలు పోషించాల్సిన పాత్రను తమ చేతుల్లోకి తీసుకోరాదని హెచ్చరించారు. నిజమైన కార్యాచరణ ప్రజలకే వదిలేయాలి. ఈ క్రమానికి మార్గదర్శకత్వం వహించాల్సిన పాత్రకు మాత్రమే నియంత్రి ప్రోత్సాహకులు, సంఘాలు పరిమితం కావాలి. స్థానిక సమూహాన్ని అభివృద్ధి చేయటంలో నిరంతరాయమైన కృషి సాగించాలంటే ఆయా స్థానిక సమూహ సభ్యులు ఈ క్రమానికి నాయకత్వం వహించాలి.

సంఘ సమీకరణ అంటే ఏమిటో ఈ గ్రంథం అద్భుతంగా వివరించింది. ముందుకెళ్లటం ఎలా, ఉపయుక్త సూచనలు, హెచ్చరికలు, సామర్థ్య సూచికలు, ఆత్మ పరిశీలన కోసం రూపొందించిన పద్ధతులు, సాధనాలు మొత్తం సంఘ సమీకరణ క్రమాన్ని లోతుగానూ, తేలికపాటి పద్ధతిలోనూ వివరించింది. ఈ నివేదికలో కనిపించే మరో ప్రత్యేక అంశం నియంత్రిత జోక్యం. నియంత్రిత జోక్యం అంటే స్థానిక సమాజాభివృద్ధికి అవసరమైన విధి విధానాలు, కార్యాచరణ రూపొందించుకోవటానికి స్థానిక సమాజాలను, వాటి ప్రతినిధులను ప్రోత్సహించటం, వారిచే పని చేయించటం, వారి ద్వారా ప్రజలను పనిలోకి తీసుకురావడం. ప్రోత్సహించటం. ఈ వ్యాఖ్యానాల్లో పూసల్లో దారంలా కనిపించే సందేశం ఒక్కటే. ఉమ్మడి చైతన్యం, జ్ఞానం సంఘ సభ్యత్వాన్ని, సంఘంలోని స్వతంత్ర సభ్యుల అస్తిత్వాన్ని గుర్తింపును, సంఘ చైతన్యాన్ని పెంపొందించటం ద్వారా విస్మరించబడిన సమూహాల జీవితాలను అభివృద్ధి పథంలో నడిపించే లక్షణం.

సంఘసమీకరణ గురించి రూపొందించిన ఈ చేపుస్తకం శక్తివంతమైన సాధనం. సంఘ సమీకరణ రంగంలో పని చేయాలనుకునే వాళ్లూ, క్షేత్రస్థాయిలో పని చేసే కార్యకర్తలందరూ అధ్యయనం చేసి ఆచరణలో పెట్టాల్సిన గ్రంథం.

**మిస్సెస్ రోస్ జోసెఫ్**
కారిటాస్ ఇండియా బోర్డు సభ్యులు

# సందేశం



“ మనం ఒంటరిగా కలలు కంటే అది కలగానే మిగిలి పోతుంది.
అందరం కలిసి కలలు కంటే ఓ నూతన వాస్తవికత అవుతుంది. ”

డామ్ హెల్డర్ కామరా/ రెసిఫ్ ఆర్చిబిషప్, బ్రెజిల్
ఫ్రెడెన్సిరిఖ్ హుందర్‌వాస్సర్ / ఆస్ట్రియాకు చెందని కళాకారుడు

విశ్లేషించుకుని, నూతన కలలుగని వాటిని ఆచరణలో రుజువు చేసుకోవటానికి ఉమ్మడిగా పని చేయటం సామాజిక కృషిలో కీలకమైన అంశం. నూతన సామాజిక సంబంధాలు ఏర్పాటు చేసుకోవటం, సంబంధాలు కలుపుకోవటం, నూతన సంఘ నిర్మాణ రూపాలు ఆవిష్కరించటం, నూతన సంస్కృతి నిర్మించటం, విశ్వాసం కల్పించటం, ఉమ్మడి వనరులు సమీకరించటం వంటివన్నీ ఈ కృషిలో భాగమే. సామాజిక సంఘీభావాన్ని అభివృద్ధి చేయటమే కారిటాస్ ఇండియా లక్ష్యం.

నిర్దిష్ట అనుభవాల ఆధారంగా రూపొందించిన ఈ గ్రంథం క్షేత్రస్థాయి కార్యకర్తలకు దైనందిన కార్యాచరణలో ఉపయోగపడే గ్రంథం. సంఘ సమీకరణలో పని చేసే కార్యకర్తలు విన్నూత్న పద్దతులు రూపొందించటానికి, జ్ఞానాన్ని ఆర్జించటానికీ, వేర్వేరు విభాగాల మధ్య సమన్వయాన్ని సాధించటానికి కావల్సిన సహకార పని పద్ధతులు రూపొందించటానికి మార్గదర్శనం అందిస్తుంది. వివిధ బృందాలుగా ఉన్న ప్రజలను పౌరసత్వం విలువ తెలిసిన సమూహాలుగా అభివృద్ధి చేయటం ఎలా? సంయుక్త కార్యాచరణ ప్రణాళికలు రూపొందించటం ఎలా? అన్న పలు కోణాల్లో మన పనిని మెరుగపరిచే సాధనం ఈ గ్రంథం. పరస్పరం పంచుకోవటం, సహకార సంస్కృతిని పెంపొందించటం గురించి తెలుసుకోవాలంటే ఈ గ్రంథాన్ని అధ్యయనం చేయాలి. ఆచరణలో పెట్టాలి. సంఘ నిర్మాణ క్రమాన్ని ఆచరణ సాధ్యం చేయటం ఎలా? విస్తృత సంబంధాలు ఏర్పర్చుకోవటం ఎలా? సైద్ధాంతిక భావజాల పరిమితులను అధిగమించి పని చేయటం ఎలా? వంటి అనేక ప్రశ్నలకు ఈ గ్రంథం సమాధానం ఇస్తుంది.

అటువంటి ఉమ్మడి కార్యాచరణ దిశగా భారతదేశంలో అమలు జరిగే ఓ రూపం శ్రమదానం. ఉమ్మడి లక్ష్యాలు సాధించటం కోసం వేర్వేరు తరగతులకు చెందిన ప్రజలను ఏకం చేయటం శ్రమదానపు నిర్మాణాత్మక రూపం.

ప్రపంచ వ్యాప్తంగా ఈ రంగంలో పని చేసేవారికి నియంత్రిత జోక్యాన్ని అభివృద్ధి చేయటం, సంఘ సమీకరణకు కృషి చేయటం కీలకమైన కర్తవ్యాలుగా ఉన్నాయి. కోవిడ్ 19 లాంటి ఉత్పాతాలను ఎదుర్కోవటానికి సమీకృత సమన్వయం ప్రపంచ దేశాలకు అవసరం. ఈ రచనను వెలువరించినందుకు కారిటాస్ ఇండియా, ఇండియన్ సోషల్ ఇనిస్టిట్యూట్ బెంగుళూరు వారిని అభినందిస్తున్నాను. దక్షిణాసియాలో విశాల ప్రజానీకానికి ఈ గ్రంథం ఉపయోపగపడుతుందని ఆశిస్తున్నాను.

ఈ అధ్యయన గ్రంధాన్ని రూపొందించటంలోనూ, పలు కార్యక్రమాలు అమలు చేయటంలోనూ కావల్సిన ఆర్థిక సహకారం అందించిన జర్మన్ ప్రభుత్వ ఆర్థిక సహకారం, అభివృద్ధి మంత్రిత్వ శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు.


**పీటర్ సైడెల్**
డెస్క్ ఆఫీసర్, కారిటాస్ జర్మనీ.

# Abbreviations

| | |
|---|---|
| ARLP | Action, Reflection, Learning and Planning |
| B.Ed | Bachelor of Education |
| BPL | Below Poverty Line |
| CBO | Community-based Organisation |
| CBR | Community-based Rehabilitation |
| CD | Community Development |
| CM | Community Mobilisation |
| CO | Community Organisation |
| CSR | Corporate Social Responsibility |
| DPO | Disability People's Organisation |
| HR | Human Resource |
| IEC | Information, Education and Communication |
| KSWS | Kripa Social Welfare Society (Kripa) |
| NGO | Non-Government Organisation |
| PANEL | Participation, Accountability, Non-discrimination and Equality, Empowerment and Legality |
| PGSS | Purvanchal Gramin Seva Samiti |
| PLA | Participatory Learning and Action |
| PRA | Participatory Rural Appraisal |
| PWD | People with Disability |
| RTI | Right to Information |
| SHG | Self-help Group |
| SKC | Seva Kendra Calcutta |
| SMART | Specific, Measurable, Achievable, Realistic and Time-bound |
| SXSSS | St. Xavier's Social Service Society |
| UNTERM | United Nations Terminology Database |

అధ్యాయం 1

# సమాజ భాగస్వామ్యంతో సాగే అభివృద్ధి - పరిచయం



# సమాజ భాగస్వామ్యంతో సాగే అభివృద్ధి - పరిచయం

## సమాజము - సమాజాభివృద్ధి:

ఓ నిర్దిష్ట ప్రదేశంలో నివశిస్తూ ఉమ్మడి ప్రయోజనాలు, ఆకాంక్షలు కలిగియుండీ, తమను తాము నింరంతరం మారుతున్న సమాజంలో ఓ భాగంగా పరిగణించుకునే తరగతిలే సమూహం, బృందం లేదా ఓ తరగతి అని నిర్వచిస్తాము. అంటే ఒకే ప్రాంతంలో నివసిస్తూ ఒకరికొకరు తెలుసుకుంటూ ఒకరికోసం ఒకరు అన్న అవగాహనతో మసలుకుంటూ ఉమ్మడి ప్రయోజనాలు సాధించటానికి సిద్ధపడే ప్రజలను సమూహం లేదా సంఘం అని చెప్పవచ్చు. అయితే భారతీయ సమాజంలో సంఘం లేదా సమూహం అంటే సాంప్రదాయికంగా కులం (బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులు), స్థానికత (సంతాల్, ఓరాన్, ముండా వంటి ఆదివాసీ తెగలు), మతాలు (హిందూ, ముస్లింలు, క్రైస్తవం, బౌద్ధం) ఒకే భాష మాట్లాడే సమూహాలు (బెంగాలీ, తమిళ్, మళయాళీ లేదా మరాఠీ) లేదా నిర్దిష్ట భౌగోళిక ప్రాంతాల్లో నివసించే వారు (మురికివాడలు, లేదా కులపరంగా విభజించబడిన , నిర్మించబడిన కాలనీల్లో నివసించే వారు) లేదా పలు జాతులకు చెందిన వారు (సింహళీలు, బంగ్లాదేశీయులు) అన్న అర్థంలో చూస్తాము. భావిస్తాము. నిజానికి ఇటువంటి దొంతరలు అంతిమంగా విలక్షణమైన అస్తిత్వాల ఏర్పాటుకు, వివిధ సామాజిక సమూహాల మధ్య ఐక్యతకు అవరోధాలు సృష్టిస్తూ, ఒంటరిపాటుకు దారితీస్తూ అనారోగ్యంతో కూడిన నిచ్చెనమెట్ల నిర్మాణానికి కారణమవుతోంది. అటువంటి సంకుచిత భావనకు దూరంగా ఉండటమే సామాజికాభివృద్ధికి తొలి మెట్టు. ప్రజలు ఉమ్మడి విలువలు, ఆసక్తులు, వ్యవస్థీకృత మానవ హక్కులకు సంబంధించిన మౌలిక అవగాహనలు అంగీకరిస్తూ తమ మధ్య పరస్పర సంబంధాలు ఏర్పర్చుకుని, అలా సంబంధాలు ఏర్పాటు చేసుకోవటానికి

సిద్ధంగా ఉండి గౌరవంతో కూడిన సమీకృతాభివృద్ధి క్రమంలో భాగస్వాములు కావటానికి సంసిద్ధులై ఉండేవారినే సంఘం, ఏకీకృత లక్షణాలు కలిగిన సామూహిక తరగతిగా పరిగణించవచ్చు.

ముగింపుగా చెప్పాలంటే సమాజం గురించిన మన అవగాహనను ఈ విధంగా నిర్వచించుకోవచ్చు:- మౌలికంగా సమూహం అన్నప్పుడు ధనిక పేద, కులం, మతం ఆధారిత సామాజిక సాంస్కృతిక తరగతులనుద్దేశించి మాట్లాడుతున్నట్లు భావించకూడదు. లింగం, స్థానికత వంటి ప్రమాణాల పరిధిలో కూడా సమూహాన్ని కుదించలేము. దీనికి భిన్నంగా సమూహం, సంఘం అంటే "కనీసం ఒక ఉమ్మడి లక్ష్యాన్ని సాధించే దిశగా రూపొందించిన ఉమ్మడి కార్యాచరణ పునాదిగా ఏర్పడే సంబంధాల సమాహారం"గా నిర్వచించవచ్చు. (స్ట్రాస్, 1978). ఈ నిర్వచనం ప్రకారం సమూహం, సంఘం అంటే పరస్పర సంబంధాలతో ఏర్పడిన అస్తిత్వమే. సంఘ సమీకరణ, సంఘ నిర్మాణం కూడా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఉమ్మడి లక్ష్యాలు, ప్రయోజనాలు ఆధారంగా ఇటువంటి పరస్పర సంబంధాలు ఏర్పాటు చేసే యంత్రాంగమే. సంఘ అభివృద్ధి లేదా సామూహికాభివృద్ధి అని ప్రస్తావించినప్పుడు మనం ఈ అర్థంలోనే ప్రస్తావిస్తున్నామ. సంఘ నిర్మాణం ఉమ్మడి లక్ష్యాల సాధన దిశగా ఉమ్మడి అవగాహన ఏర్పర్చుకోవటం కోసం నిరంతరం కొనసాగే ప్రక్రియ. ఈ ప్రక్రియలో ఈ లక్ష్యాలు, వాటి అమలు సాధనాల దిశగా అనుసరించాల్సిన విధి విధానాలను నియమనిబంధనలను రూపొందించుకుంటూ ముందుకెళ్తాము.

సామూహికాభివృది, సంఘాభివృద్ధి, సంఘ సమీకరణ పదాలు ఒకదానికొకటి పర్యాయపదాలుగా వాడబడుతున్నాయి. ఐక్యరాజ్యసమితి పదకోశం ప్రకారం సామూహికాభివృద్ధి అంటే ఉమ్మడి సమస్యల పరిష్కారం కోసం నిర్దిష్ట ప్రాంతంలో నివశించే ప్రజలు ఏకమవట"మే. ఈ మూడు పద్ధతులూ ఒకే ప్రయోజనాలు, ఒకే లక్ష్యాలు ఆశించి జీవన పరిస్థితులను మెరుగుపర్చుకోవటం కోసం ఉమ్మడిగా తీసుకోబడే చర్యలే.

సామూహికాభివృద్ధి అన్నది సాధికారత, మానవహక్కులు, సమీకృత స్వభావం, సామాజిక న్యాయం, స్వయం నిర్ణయాధికారం, ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికతో కూడి సమగ్ర దృక్పధం. (కెన్నీ, 2007). సామూహికాభివృద్ధి దృక్పధం ప్రజల అభివృద్ధికి సంబంధించిన విషయాల్లో వారి అభిప్రాయాలకే పెద్ద పీట వేస్తుంది. సామూహిక పరిజ్ఞానం ప్రాధాన్యతను గుర్తిస్తుంది. ఈ దృక్పధంతో జరిగే కార్యక్రమాల్లో అన్ని దశల్లోనూ ఆ తరగతికి చెందిన ప్రజలే వ్యూహకర్తలు, పాత్రధారులుగా ఉంటారు. ఏ సమస్యలు మీద పని చేయాలి అన్నది మొదలు కార్యాచరణ రూపాల ఎంపిక, అమలు, వాటి ఫలితాలను మదింపు వేయటం వరకూ అన్ని దశల్లోనూ సంఘ సభ్యులే కీలకపాత్ర పోషిస్తారు. ఈ దృక్పధం అసమాతలను తగ్గించటానికి అధికారాల పంపిణీ అవసరమని గుర్తిస్తుంది. (http://aifs.gov.au.cfa/publications/what-community-development)

ఈ చర్యలను సంఘ సభ్యులు తమవని స్వంతం చేసుకోవాలి. అదేసమయంలో అంతర్గత, బాహ్య వనరుల సమీకరణకు కూడా కృషి చేయాలి. ఈ విధంగా చూసినపుడు ఈ అభివృద్ధి క్రమాన్ని సంఘ నిర్దేశిత అభివృద్ధి క్రమం అని నిర్వచించవచ్చు. ఈ క్రమంలో నిమగ్నమైన ప్రభుత్వేతర సంస్థలు లేదా ఇతర సంస్థలను ప్రోత్సాహక పాత్ర పోషించే సంస్థలుగానే పరిగణించాలి. ఆయా సంస్థల్లో పని చేసే సిబ్బందిని సామూహిక అభివృద్ధి నమూనాలు అమలుచేసే వారిగా గుర్తించాలి. ఈ సంస్థలు కానీ వాటిలో పని చేసే సిబ్బంది కానీ మొత్తం సంఘ అభివృద్ధి క్రమంపై ఆయా సమూహాలకు తప్ప వారిని ప్రోత్సహిస్తున్న సంస్థలకు అజమాయిషీ ఉండదు. సంఘం తరపున ఈ సంస్థలు కానీ వారి సిబ్బంది కానీ నిర్ణయాలు చేయలేవు.

అభివృద్ధి రంగంలో సంఘ అభివృద్ధి, సామూహిక అభివృద్ధి విస్తృతంగా వాడకంలో ఉన్న పదజాలం. కొందరు ఈ సామూహిక అభివృద్ధి క్రమాన్ని " నిర్దిష్ట ప్రాంతంలో నివశించే ప్రజానీకంలో అత్యధికులు తమ మధ్య ఉన్న భిన్నాభిప్రాయాలను పక్కనపెట్టి భాగస్వామ్య ప్రక్రియల ద్వారా ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకునే

క్రమంలో భాగస్తులు అవుతూ ఆయా సమాజంలోని ప్రజల జీవితాలను మెరుగుపర్చేందుకు ప్రయత్నించటాన్నే సామూహికాభివృద్ధి” అని నిర్వచిస్తున్నారు.

భారతదేశపు నిర్దిష్ట పరిస్థితుల్లో వివిధ సామాజిక సాంస్కృతిక దొంతరలతో కూడిన నిర్మాణంలోనూ వేర్వేరు భౌగోళిక ప్రాంతాల్లోనూ అనధికారికంగా అమల్లో ఉన్న వివక్షాపూరిత ఆధిపత్య వ్యవస్థల్లో ఇమిడి పోయిన ప్రజల మధ్య పరస్పర సంబంధాలు నెలకొల్పటం సంఘ అభివృద్ధి సాధనలో తొలి సవాలు. పట్టణ మురికివాడల్లో ఈ వాస్తవం మరింత కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఉదాహరణకు కొల్‌కతాలోని తాంగ్ర మురికివాడలో ప్రజలు బిహారీలు, బెంగాలీలు, ముస్లింలుగా చీలిపోయి ఉంటారు. వీరిమధ్య ఇచ్చిపుచ్చుకునే సంబంధాలు తక్కువ. ఒకరికంటే ఒకరు ఎక్కువ జాతికి చెందిన వారిమన్న భావన ప్రబలంగా ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఒక కులానికి చెందిన వారంతా ఒకే వీధిలో నివశించటం వాస్తవిక దృశ్యం. అందు వల్ల భారతదేశంలో సంఘ అభివృద్ధి అంటే దేశీయంలో అమల్లో ఉన్న భావనలను సమర్ధవంతంగా అర్థం చేసుకోవటంతో ప్రారంభం కావాలని రచయితు భావిస్తున్నారు. అంటే భిన్న సామాజిక, సాంస్కృతిక, మతపరమైన, ఆర్థిక భౌగోళిక దొంతరల నడుమ చీలిపోయిన ప్రజల మధ్య పరస్పర సంబంధాలు నెలకొల్పటం ద్వారా మొదలుకావాలి. ఆయా విలక్షణ సమాజాలను అర్థం చేసుకోవటం సంఘ అభివృద్ధి వ్యూహాల రూపకల్పనలో ముఖ్యమైన చర్య.

మరో రకంగా చెప్పాలంటే సంఘ అభివృద్ధిలో సంఘ సభ్యులే నిర్ణాయక పాత్ర పోషిస్తారు. చోదకశక్తులుగా ఉంటారు. సంఘం తనను తాను సాధికారవంతం చేసుకునే దిశగా ప్రయాణిస్తుంది. ఈ ప్రయాణంలో అంతర్గత బాహ్య శక్తులు దోహదపడుతూ ఉంటాయి. సంఘ అభివృద్ధి సంఘ సభ్యుల చొరవతో ముందుకెళ్లే క్రమమే.

## నియంత్రిత కదలికలు

సంఘ సమీకరణకు సమాంతరంగా కొనసాగే మరో ప్రక్రియ ఉంది. దాన్నే సమీకృత కదలికలు అని పిలుస్తారు. ఈ క్రమంలో లబ్ధిదారులైన ప్రజలు, సమూహాలతో సన్నిహితంగా పని చేస్తూ సామూహిక భాగస్వామ్యం దిశగా వారిని ప్రోత్సహిస్తూ, ప్రేరేపిస్తూ, పర్యవేక్షిస్తూ, వారిని కార్యాచరణ దిశగా నడిపించటం, వేగంగా కార్యరంగంలోకి దించటం ద్వారా ఆశించిన ఫలితాలను సాధించటం ప్రధానమైన మార్గంగా ఉంటుంది. అయితే అటువంటి సమీకృత కదలికలకు మార్గదర్శకత్వం వహించే యానిమేటర్ల పరిది ముందుగానే నిర్ధారించబడి ఉంటుంది. మరీ ముఖ్యంగా ఈ యానిమేటర్లు లక్షిత సమూహంలో సభ్యులు కాకపోతే ఈ మొత్తం క్రమంలో వారు నిర్ణయాత్మక పాత్ర పోషించటానికి అవకాశం ఉండదు. లక్షిత సమూహంలోని భాగస్వాములే ఆ పాత్ర పోషించాలి. అటువంటి సమూహాన్ని సమీకరించే క్రమంలో సమూహంతో సమీకృతమయ్యే సంస్థ ఆచరణాత్మక విషయాల్లో వ్యవహారాల్లో జోక్యం చేసుకోరాదు. కేవలం ప్రోత్సహకారి పాత్ర మాత్రమే పోషించాలి.

ఇటువంటి సమూహ సమీకరణల ద్వారా శక్తివంతమైన మన్నికైన క్రియాశీలకమైన సంస్థల ఏర్పాటు లక్ష్యంగా ఉంటుంది. అటువంటి సంస్థలోని సభ్యులు సమాచార పరిజ్ఞాన్ని సంపాదించటంలో నానాటికీ పరిణతి సాధించేవారుగా ఉంటారు. విశ్లేషణాత్మక సామర్ధ్యాన్ని, నాయకత్వ దక్షతలు, వ్యక్తిగత సామర్థ్యాలు, యాజమాన్య, పర్యవేక్షణా సామర్థ్యాలను పెంపొందించేదిగా ఉండాలి. ఈ సామర్థ్యాలు పెంపొందించాలంటే పౌరహక్కుల గురించి పరిజ్ఞానం, విమర్శనాత్మక విశ్లేషణ సామర్ధ్యం సంపాదించాలి. నిర్ణయాలు తీసుకోవటంలోనూ, సంబంధాలు విస్తృపర్చుకుంటూ పలు సామాజిక సేవలు సమన్వయం చేసుకోవటం


DOON

లోనూ, స్థానిక, బయటి వనరులను సమకీరించటంలోనూ, భిన్న సమూహాల్లో విస్తృతంగా భాగస్వాములు కావటంలోనూ, వేర్వేరు సమస్యల పరిష్కారానికి పని చేస్తున్న వేర్వేరు సంస్థలతో సమన్వయం చేసుకునే సామర్థ్యం పెంచుకోవటంలోనూ, విధానపరమైన ప్రభావాన్ని చూపటంలోనూ, వనరుల వినియోగంలోనూ ఓ క్రమపద్ధతిలో వ్యవహరించాలి.

## పేదరిక నిర్మూలన నుండి సంఘ సమీకరణ వరకు

పేదరిక నిర్మూలన నమూనా మెరుగైన ఫలితాలనిస్తుంది. ఈ రంగంలో పని చేసే లక్షిత సమూహాల్లో మార్పు గుర్తించదగిన స్థాయిలో ఉంటుంది. బాహ్య శక్తులు పేదల అభివృద్ధికి పాటుపడటమే కాకుండా కొన్ని సందర్భాల్లో వారి తరఫున వకాల్తా పుచ్చుకుని కూడా పని చేశారు. "నిమ్న వర్గాలు తమ గొంతు విప్పగలుగుతాయా" అన్న ప్రశ్నను మనం కూడా వేసుకోవాలి. (స్పివాక్, 1988). ఏ సామాజిక తరగతుల అభ్యున్నతి కోసం పరిశోధనలు సాగిస్తున్నామో ఆయా సామాజిక తరగతుల జీవితాన్ని కూడా మనం చదవగలగాలి. సంఘ సభ్యులు పూర్తి స్వతంత్రతతో వ్యవహరిస్తారు. ఈ విధానాన్ని సంఘ నిర్మాణ క్రమంలో ఇమిడ్చి మద్దతివ్వాలి.

సహజంగా విద్యావంతులైన ఇతరులు ఓ సమూహానికి ఏది మంచో ఏది చెడో ఆ సమూహ సభ్యులుకంటే ఎక్కువగా అర్థం చేసుకోగలుగుతారని, తమతమ సమాజాల్లో మార్పుతేవటం ఆయా సమాజాల్లో ఉన్న వారితో సాధ్యం కాదన్న అభిప్రాయం సర్వత్రా నెలకొని ఉంది. తార్కిక నేపథ్యం, ప్రాజెక్టు వ్యూహాలు, నిర్దిష్టకాల వ్యవధిలో చేరుకోవాల్సిన లక్ష్యాలు ఫలితాల ఆధారిత నమూనాల ద్వారా సాధించేందుకు వీలుగా కార్యకలాపాలు ముందుగానే నిర్ణయించబడుతున్నాయి. లాభ నష్టాలు బేరీజు వేసుకుని పని చేస్తారు. ఈ ప్రయోగం ద్వారా వ్యక్తులు, సమూహాల్లో వస్తున్న మార్పులను సమాజం ముందు ప్రదర్శించాలన్న ఆసక్తి కూడా ఉంటుంది. బయటి శక్తులు కీలక పాత్ర పోషిస్తున్న సందర్భాల్లో ఇవన్నీ మనం చూస్తాము. ఈ నవ యానాలో అభివృద్ధి వ్యూహం, తీరుతెన్నులు బయటి సంస్థల లక్ష్యాలు, ఉద్దేశ్యాలకు అనుగుణంగా నడుస్తాయి. దాంతో సంఘ సభ్యులు బయటి వ్యక్తులు, శక్తులు, సంస్థలపై ఆధారపడే సంస్కృతి పెరుగుతుంది. ఇటువంటి బయటి శక్తులను, సంస్థలను స్థానికులు ఆర్థిక సేవలతో పాటు జ్ఞానం, విశ్లేషణ, నైపుణ్యం, వ్యూహాలు కూడా అందిస్తారని భావిస్తారు. ఈ తరహా అభివృద్ధి నమూనాల్లో కొన్ని సత్వర ఫలితాలు కూడా సాధించవచ్చు. సంఘ సభ్యులు ఇటువంటి సంస్థలు తెచ్చిపెట్టే ప్రయోజనాల పైనే దృష్టి కేంద్రీకరిస్తారు తప్ప అభివృద్ధి క్రమంలో ఆ సంస్థలు నేర్పే విషయాలపై కేంద్రీకరించరు. అటువంటి వైఖరి కారణంగా ఈ సంస్థలు చేసే కృషి ద్వారా దీర్ఘకాలంలో ఆశించిన ఫలితాలు సమకూడవు.

## అభివృద్ధి సిద్ధాంతాలు:

అభివృద్ధి భిన్న కోణాల్లో, భిన్న అర్థాలతో, భిన్న వ్యాఖ్యానాలతో ఉంటుంది. వేర్వేరు మేధావులు వేర్వేరు సిద్ధాంతాలు ప్రతిపాదించారు. అభివృద్ధి నూతన అభివృద్ధి నిర్మాణాల కోసం చొరవ తీసుకుంటూ సమస్యలను అధిగమించగలిగేలా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మార్చుకుంటూ నూతన లక్ష్యాలు నిర్దేశించుకుంటూ వాటిని సాధించటం కోసం ప్రయత్నిస్తూ సాగే నిరంతర పరిణామం గా నిర్వచించవచ్చు. అభివృద్ధి దిశగా ప్రజల నాయకత్వంలో జరిగే ప్రయత్నాల ప్రాసంగికతను, ప్రాధాన్యతను అర్థం చేసుకోవటానికి వీలుగా వేర్వేరు అభివృద్ధి సిద్ధాంతాలను ఇక్కడ ప్రస్తావిస్తున్నాము.

## ఆధారిత సిద్ధాంతం

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చెల్లాచెదురుగా విసిరేయబడిన దేశాల్లో ఉండటం కారణంగానే ఆయా దేశాల్లోని ప్రజలు వెనకడి ఉన్నారని ఈ సిద్ధాంతం భావిస్తోంది. వెనకబడిన దేశాలు ప్రపంచ మార్కెట్‌కు అవసరమైన ముడిసరుకులు, శ్రమ శక్తి చౌకగా సరఫరా చేస్తూంటాయి. ఈ వనరులను దిగుమతి చేసుకున్న అభివృద్ధి చెందిన దేశాలు వినియోగానికి వీలైన సరుకులుగా మారుస్తాయి. ఈ విధంగా తయారైన సరుకులను వెనబకడిన దేశాలు అధిక ధరలకు దిగుమతి చేసుకుంటాయి. తద్వారా తమను తాము అభివృద్ధి చేసుకో వటానికి ఖర్చు పెట్టాల్సిన పెట్టుబడిని విదేశాలకు ఎగుమతి చేయటంతో సరిపెట్టుకుంటాయి. ఫలితంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సంపన్న దేశాలు, పేద దేశాలు అన్న విషవలయం ఏర్పడుతుంది.

## ఆధునీకరణ సిద్ధాంతం

ఈ సిద్ధాంతం ప్రకారం ఆసియా, లాటిన్ అమెరికా దేశాలు, ఆఫ్రికా దేశాలు వెనకబడటానికి ప్రధాన కారణం ఆయా దేశాలకున్న సాంస్కృతిక వెనకబాటుతనమే. అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ సాంస్కృతిక విలువల కారణంగానే వెనకబడ్డాయని ఈ సిద్ధాంతం ప్రతిపాదిస్తుంది. పెట్టుబడిదారీ విధానం పారిశ్రామి కీకరణ ద్వారా సమర్ధవంతమైన ఉత్పత్తులను సాధ్యం చేస్తున్నందన్న నమ్మకంతో పరిశ్రమల ఆధారిత ఉత్పత్తి విధానాన్ని అమలు చేసే ప్రయత్నంలో ఈ దేశాలు కూడా పెట్టుబడిదారీ అభివృద్ధి నమూనాలనే ఆశ్రయిస్తాయి. అయితే వెనకబడిన దేశాలు పెట్టుబడిదారీ అభివృద్ధి నమూనాలను ఆశ్రయించటానికిగాను విదేశీ సహాయం అవసరం. పాశ్చాత్య దేశాల ప్రభుత్వాలు, కంపెనీల నుండి పెట్టుబడులు అవసరం.

## అభివృద్ధిని అందుకునే సిద్ధాంతం:

అమెరికా అధ్యక్షుడు హారీ ట్రూమన్ 1949లో వెనబడిన దేశాలను అభివృద్ధి చేసేందుకు విస్తృతమైన పథకాన్ని ప్రతిపాదించాడు. వెనకబడిన దేశాల్లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టడం ద్వారా, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించటం ద్వారా ఆ దేశాలు అభివృద్ధి పథాన్ని అందుకునేందుకు సంపద శిఖరాలు చేరుకునేందుకు అవకాశం కల్పించవచ్చన్నది ట్రూమన్ ప్రతిపాదన సారాంశం.

## సామాజిక అభివృద్ధి సిద్ధాంతం

సామాజిక అభివృద్ధి అంటే సమాజంలోని అందరు వ్యక్తులు తమతమ శక్తి సామర్ధ్యాలకు అనుగుణంగా ఉన్నత దశకు చేరుకునేందుకు వీలుగా అన్ని అవకాశాలు కల్పించటమే. సమాజంలోని ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉంటేనే ఆ సమాజం విజయవంతంగా పని చేస్తుంది. సామాజిక అభివృద్ధి అన్నది సమగ్ర విధానం. అంటే రాజకీయ ఆర్థిక సాంస్కృతిక రంగాల్లో సంస్థాగత మార్పులు సాధించాలి. ఇటువంటి విధానం లక్ష్యం ప్రస్తుత సమాజం స్థానంలో సరికొత్త సమాజాన్ని ఉనికిలోకి తేవడం. ఆ సరికొత్త సమాజంలో ప్రజల జీవన స్థితిగతులు మరింత మెరుగ్గా ఉంటాయి. దాంతో ప్రజలు ఆకలికి అలమటించి పోయే పరిస్థితి ఉండదు. మౌలిక వసతుల నిరాకరణకు గురికారు.

## మన్నికైన అభివృద్ధి సిద్ధాంతం

మన్నికైన అభివృద్ధి అంటే పైన ప్రస్తావించిన అన్ని లక్షణాలతో పాటు మానవాభివృద్ధికి సంబంధించిన అన్ని రకాల నిర్ణయాల్లోనూ పర్యావరణ, సామాజిక, ఆర్థిక సమస్యలను పరిగణలోకి తీసుకుని వ్యవహరి

ంచటమే. మన్నికైన అభివృద్ధి నమూనా అన్ని కోణాలనూ తనలో ఇముద్చుకుంటుంది. (జెసి డెర్న్‌బాక్ 2003, స్టొడ్డార్ట్ 2011). అభివృద్ధి నమూనాలో లోతుగా ఇమిడిపోయిన ఈ నూతనత్వమే మిగిలిన అభివృద్ధి నమూనాలకంటే మన్నికైన అభివృద్ధి సిద్ధాంతాన్ని విలక్షణమైనదిగా చూపిస్తుంది.

# అభివృద్ధి నమూనాలు

నేటి సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు నిన్నటి పరిష్కారాలు చూపించలేము. మనం ఎంచుకున్న ప్రజానీకపు సమీకృత సమగ్ర అభివృద్ధి కోసం పని చేయాలన్న లక్ష్యంతో ఉన్నాము కాబట్టి ఆధునిక సమాజం విసురుతున్న సవాళ్లను అధిగమించటానికి కావల్సిన ప్రత్యామ్నాయాలు, పరిష్కారాలు వెతుక్కోవాలి. దీనికి గాను వేర్వేరు అభివృద్ధి నమూనాల చరిత్రను మనం అర్థం చేసుకోవాలి. వేర్వేరు అభివృద్ధి నమూనాలు వేర్వేరు చారిత్ర పరిస్థితుల్లో సమంజసమైన పాత్ర పోషించినవే అయినా నేడు మనం ఎంచుకున్న కార్యక్షేత్రం, దాని భౌతిక భౌగోళిక పరిస్థితుల నేపథ్యంలో ఏ అభివృద్ధి సమూనా అర్థవంతంగా ఉంటుందో శాస్త్రీయ విశ్లేషణ ద్వారానే మనం గుర్తించాలి. ఎంచుకోవాలి.

## దాతృత్వ దృక్పధం

వరదలు, భూకంపాలు, కరువుకాటకాలు, అంటువ్యాధుల వ్యాప్తి వంటి పరిణామాల నేపథ్యంలో ప్రజలు బతికుండటం కోసం పోరాటం చేస్తున్న తరుణంలో అందించే సహాయం, సేవా కార్యక్రమాలకు ఈ దృక్పధం బాగా వర్తిస్తుంది. సమయోచితంగా ఉంటుంది. ఈ ప్రక్రియలో స్థానికుల భాగస్వామ్యం పరిమితంగానే ఉంటుంది. స్థానికులు తమకు తాము సహాయం చేసుకోలేని స్థితిలో ఉన్నప్పుడు బయటి వ్యక్తులు, శక్తులు, వ్యవస్థలు సహాయం చేసి స్థానికులు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యల నుండి బయటపడేయాలన్న అవగాహన ఈ దృక్పధానికి మూలం. జనజీవితం సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నప్పుడు వారికి చేయూతనందించి ఆ సుడిగుండం నుండి బయటికి తీసుకురావటానికి ఇతరులు మనసా వాచా కర్మణా తమ దాతృత్వ లక్షణాలను ప్రదర్శించాలని, అమలు చేయాలన్నది ఈ దృక్పధం సారాంశం.

అదే సమయంలో ప్రజల సంక్షేమం పట్ల నిజమైన అంకితభావం కలిగిన వారు అటువంటి ప్రకృతి వైపరీత్యాల బారినపడిన వారిని కాపాడటానికి కావల్సిన వ్యవస్థలను వనరులను ముందస్తుగానే సిద్ధం చేసుకుని ఉండాలి. తద్వారా ఆయా ప్రాంతాల్లోని స్థానిక సమాజం ప్రకృతివైపరీత్యాల వలన జరిగే నష్టాన్ని సాధ్యమైనంత పరిమితం చేసుకోగలుగుతారు. తద్వారా వారి బాధలు కూడా ఆ మేరకు పరిమితమవుతాయి. అటువంటి సేవలందించేందుకు కావల్సిన వెసులుబాటు లేనివారు ప్రకృతి వైపరీత్యాల ద్వారా జరిగే నష్టాన్ని నియంత్రించటానికి స్థానికులను సమీకరించే సంస్థలతో కలిసి పని చేయవచ్చు. తద్వారా ప్రకృతివైపరీత్యాల బారిన పడినవారిని ఆదుకునే ప్రయత్నం వ్యక్తిగత ప్రయత్నంగా మిగిలిపోకుండా సమిష్టి ప్రయత్నంగా మారుతుంది. నష్టపోయిన వారిని ఆదుకోవటంతో పాటు వారి భవిష్యత్తు పునర్నిర్మాణానికి కావల్సిన చర్యలు తీసుకునే విధంగా వారిని సాధికారవంతులను చేయవచ్చు.

## అభివృద్ధి దృక్పధం

పేదలకు తమ జీవితాలను మార్చుకోవటానికి కావల్సిన వనరులు, నైపుణ్యాలు ఉండవనీ, దీనికి గాను తమతమ సమూహాల వెలుపల ఉండే నిపుణులు, వనరుల సహాయ సహకారాలతో మాత్రమే పేదలు తమ జీవితాలు మార్చుకోవటం సాధ్యమవుతుందని ఈ దృక్పధం నమ్ముతుంది. సమూహానికి బయట ఉన్న

వ్యక్తులు, సంస్థలు సమూహం కంటే మెరుగైన పరిజ్ఞానం, నైపుణ్యం,వనరులు కలిగినవన్న అభిప్రాయం నుండి ఈ అవగాహన రూపొందుతుంది. అందువల్ల స్వచ్ఛంద సంస్థలుగానీ, క్షేత్రస్థాయిలో పని చేసే సంస్థలుగానీ, అభివృద్ధి రంగాల్లో పనిచేసే సంస్థలుగానీ ఆయా స్థానిక సమూహాల ప్రస్తుత జీవన పరిస్థితులను మార్చే లక్ష్యంతో వారికి కావల్సిన వనరులు నైపుణ్యాలు అందించేందుకు తద్వారా ఆయా తరగతుల ప్రజలు తమ కాళ్ల మీద తామే నిలబడేలా చూసేందుకు కావల్సిన విధి విధానాలను రూపొం దించటం ఈ దృక్పథంలో అంతర్భాగంగా ఉంటుంది. అయితే ఈ దృక్పథం స్థానిక సమూహాల ప్రజలు ఎదుర్కొనే సమస్యల మూలాల్లోకి వెళ్లి పరిశీలించదు. దాంతో అటువంటి మద్దతుయంత్రాంగం వైదొలగిన తర్వాత తిరిగి ప్రజలు యథాతథ స్థితికి జారిపోయే ప్రమాదం ఉంటుంది. ఈ దృక్పథంలో ప్రజలను నేడున్న పరిస్థితుల నుండి మరో అడుగు ముందుకేయించటానికి మాత్రమే పని చేస్తుంది. సహజంగా అటువంటి అవగాహనతో పని చేసే సంస్థలు ఎంపిక చేసుకునే లబ్ధిదారులు, లక్షిత సమూహం పరిమితంగా ఉంటు ంది. దాంతో కొన్ని సందర్భాల్లో ఈ జోక్యం ఆయా సమూహాల్లో చీలికలు తెచ్చి మొత్తం సమాజాభివృద్ధికి అవరోధంగా మారే అవకాశం లేకపోలేదు.

## సామాజిక కార్యాచరణ ఆధారిత దృక్పథం

అణగారిన ప్రజల జీవితాలను మార్చటానికి ఉపకరించే సమస్యలు, కోణాల్లో జరిగే పోరాటాల్లో ప్రత్యక్షంగా భాగస్వాములు కావటం ద్వారా అందరికీ సమాన అవకాశాలు అందించే న్యాయమైన సమాజాన్ని నిర్మించే దిశలో జోక్యం చేసుకోవాలన్న అవగాహన ఈ దృక్పథానికి పునాది. ఈ దృక్పథాన్ని పాటించే వారు ఉద్యమ నిర్మాణానికి కావల్సిన క్రియాశీల యంత్రాంగాన్ని, కార్యకర్తలను సిద్ధం చేసుకోవాలి. ఈ దృక్పథంతో జరిగే జోక్యం రాజకీయ దృక్కోణాన్ని కలిగి ఉంటుంది. ఉద్యమాలను నిర్మిస్తుంది. నిర్వాహక సంస్థలో ప్రజాస్వామిక ప్రమాణాలు పాటించేదిగా ఉంటుంది. బయటి శక్తులతో పరస్పర సంబంధాలు కలిగి ఉంటుంది.

అధికారంలో భాగస్వామ్యం కోసం సాగే పోరాటంతో ముడిపడిన రాజకీయ కార్యాచరణ ఆధారంగా ఈ దృక్పథం పని చేస్తుంది. ఆధిపత్య అమానవీయ సంస్కృతులను ధిక్కరించి అందరికీ సమాన హెూదాను అందించే సాంస్కృతికోద్యమం ఇది. అణగారిన, గట్టుకవతలికి నెట్టేయబడిన ప్రజలకు జాతీయ వనరుల్లో సమాన వాటా కోసం పని చేసే ఆర్థిక ఉద్యమంగా కూడా ఉంటుంది. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు సాగే ఆధ్యాత్మిక ఉద్యమ రూపంగా కూడా ఉంటుంది. న్యాయం, గౌరవప్రదమైన జీవితం లక్ష్యాలతో సాగే ఇటువంటి ప్రతి ఉద్యమానికి బాధాకరమైన చరిత్ర ఉంటుంది.

## మానవ హక్కుల దృక్పథం

ప్రతి వ్యక్తికీ కొన్ని హక్కులుంటాయన్న అవగాహన ఈ దృక్పథానికి పునాది. ఈ అవగాహన సామాజిక కార్యాచరణ అవగాహనతోనే సాగుతుంది. కాకపోతే సామాజిక కార్యాచరణ దృక్పథం సామాజిక ఆర్థిక సాంస్కృతిక వనరులు, అధికారంలో వాటా లక్ష్యంగా సాగితే ఈ దృక్పథం అదే తరహా కార్యాచరణతో మానవ హక్కుల సాధన లక్ష్యంగా ముందుకు సాగుతుంది. స్థానిక స్థాయిలోనే కాక ప్రాంతీయ జాతీయ అంతర్జాతీయ స్థాయిల్లో సైతం మానవహక్కుల గురించిన చర్చ శక్తివంతమైన అంశంగా ముందుకొచ్చింది. ప్రజలెదుర్కునే అన్ని అన్యాయాలు మానవ హక్కుల ఉల్లంఘన కిందకే వస్తాయి. కొన్ని తరగతుల ప్రజలపై జరిగే దౌర్జన్యాలు ఆయా ప్రజల ఆర్థిక సామాజిక సాంస్కృతిక పౌర రాజకీయ హక్కులను ధ్వంసం చేసే ప్రయత్నాలే. ప్రజా సమస్యలకు అంతర్జాతీయ దృక్కోణాన్ని తెచ్చిపెట్టాలంటే ఈ దృక్పథంతో పని చేయటం మరింత అర్థవంతంగా ఉంటుంది.



ఇక్కడ సమాజంలోని ఉన్నత వర్గాలకు చెందిన వారి మనసు మార్చి అణగారిన ప్రజల కష్టనష్టాలను గమనించేలా చేయటం పెద్ద సవాలుగా ఉంటుంది. ఇటువంటి ప్రయత్నంలో ప్రజలు ఘర్షణాత్మక వాతావరణంతో పనిలేకుండా చర్చలు, సంప్రదింపులు, వ్యవస్థల జోక్యం ద్వారానే తమ హక్కుల సాధనకు కృషి చేస్తారు. శాంతి, చర్చలు, న్యాయ సాధన ఈ దృక్పధంలో అనివార్యమైన అంతర్భాగాలుగా ఉంటాయి.

## స్థానిక సమూహాల నేతృత్వంలో సాగే అభివృద్ధి క్రమం

క్షేత్ర స్థాయిలో కృషి ద్వారా సామాజిక సాంస్కృతిక సంస్థాగత మార్పులు సాధించటంతో పాటు అమర్త్యసేన్ ప్రతిపాదించిన సామర్ధ్య నిర్మాణ దృక్పధం సమూహాల అభివృద్ధి లక్ష్యంతో పని చేయటానికి అనేక నూతన మార్గాలను మనముందుకు తెచ్చాయి. అనేక సందర్భాల్లో పేదలుగా ఉన్న వ్యక్తులు లేదా సమూహాలు ఆయా సమాజాల్లో అమలు జరిగే సామాజిక వివక్ష, ఆర్ధిక దోపిడీ, సాంస్కృతిక అణచివేత, రాజకీయంగా నిస్సత్తువకు లోనయ్యేలా చేసే వ్యవస్థలు నిర్మాణామాల కారణంగా మరింత పేదలుగా మిగిలిపోతారు. వారికి దక్కాల్సిన అవకాశాలు, వనరులు లాగేసుకోవటంతో పాటు వారు న్యాయబద్ధంగా పొందాల్సిన ప్రాధమిక మానవ మరియు పౌరహక్కులకు దూరమవుతారు. సమాజం కులం, మతం, ప్రాంతం, జాతీయత, భాష, వృత్తులు, వాటి పుట్టుక ఆధారంగా వివిధ సమూహాల మధ్య రాజకీయ ఆధిపత్యం కోసం పలు రూపాల్లో ప్రయత్నం చేస్తుంటాయి. ఇటువంటి పరిస్థితుల్లో సమాజపు సమిష్టి జ్ఞానాన్ని పెంపొందించటం ఆయా సమాజాలను మన్నికైన అభివృద్ధి దిశగా నడిపించటానికి దారితీస్తుంది. అయితే ఈ ప్రయత్నం అంత సత్వర వేగంతో జరిగేది కాదు.

సమాజాభివృద్ధిని అంచనా వేయటానికి కేవలం బయటికి కనిపించే విజయాలు, ఫలితాలను మాత్రమే లెక్కిస్తే సరిపోదు. ఆయా సమూహాల కార్యాచరణ, దాని ప్రభావాలు కుల మత ప్రాంత విభజనలను అధిగమించటానికి ఏ మేరకు దోహదం చేస్తున్నాయి, ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకోవటంలో వారి భాగస్వామ్యం ఏ మేరకు పెరిగింది, తమతమ కార్యకలాపాలు తామే నిర్వహించుకోవటంలో లక్షిత సవజానికి చెందిన వ్యక్తులు ఏ మేరకు చొరవ చూపించగలుగుతున్నారు, విధి నిర్వహణలో ఉన్న వారితో మేరకు స్వతంత్రంగా చర్చలు జరపగులుగుతన్నారు, నేర్చుకున్న పాఠాలు ఏమిటి, తాము సాధించిన విజయాలను ఏ విధంగా పదిమందితో పంచుకోగలుగుతున్నారు, ఈ క్రమంలో భాగస్వాములయ్యాక వారు పాటించే విలువలు ఏ మేరకు పరిణతి చెందాయి అన్న విషయాలను కూడా పరిగణనలోకి తీసుకుని సాఫల్య వైఫల్యాలను మదింపు చేయాలి. ఈ దృక్పథంతో పని చేయటం అంటే ఫలితాల ప్రాతిపదికన పనిచేసే వ్యూహం నుండి సంఘ నాయకత్వంలో ఫలితాల కోసం పనిచేసే వ్యూహానికి మారవచ్చు. ఇటువంటి వ్యూహంతో రూపొందించే అభివృద్ధి ప్రణాళిక నాణ్యమైన ఫలితాలతో పాటు లెక్కించటానికి వీలైన ఫలితాలను కూడా సాధించగలుగుతుంది. ఆచరణ–సమీక్ష– జ్ఞాన సముపార్జన వంటి ముప్పేట లక్ష్యాలపై దృష్టి పెట్టడం సాధ్యమవుతుంది. కొంతమందికి ఇది అంతగా ఆశాజనకంగా, ఆచరణ సాధ్యమైనదిగా కనిపించకపోవచ్చు కానీ సంఘ అభివృద్ధి గురించి కారిటాస్ భాగస్వాములకున్న అవగాహన, దృక్పథం ఇదే.

ఈ మధ్యకాలంలో ఐదు సంస్థలు సంఘ సమీకరణ క్రమంలో అనుసరించే వ్యూహాలు, పద్ధతులు, జోక్యం, సాధించిన విజయాలు, నేర్చుకున్న పాఠాలు వంటి అంశాల గురించి అధ్యయనం చేశాయి. ఇందులో సేవా కేంద్ర, కొల్కతా, చేతనాల, డిల్లీ, సెయింట్ జేవియర్ సంఘ సేవా సంస్థ, అహ్మదాబాద్‌లు తమ అధ్యయనాన్ని ప్రధానంగా పట్టణప్రాంతాల్లో సాగిస్తే ఉజ్జైని కేంద్రంగా పని చేసే కృప సోషల్ వెల్ఫేర్ సొసైటీ, గోరఖ్‌పూర్ కేంద్రంగా పని చేసే పూర్వాంచల్ గ్రామీణ సేవా సమితి గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న ప్రయోగాలను అధ్యయనం చేశాయి.

క్షేత్రస్థాయిలో సాగిన ఈ అధ్యయనాలు సమూహాలు, సంస్థలు ద్వారా నేర్చుకున్న విషయాల ఆధారంగా రూపొందించిన హాండ్ బుక్ (మార్గదర్శక గ్రంథం) ఈ రంగంలో పనిచేసే సంస్థలు, వాటి సిబ్బంది సంఘ సమీకరణ వ్యూహాలు మరింత మెరుగ్గా అధ్యయనం చేయటానికి, అవగాహన చేసుకోవటానికి, ఆచరించటానికి దోహదం చేస్తుంది. వివిధ స్థాయిల్లో నిర్వహించిన చర్చలు, పరిశీలనల ప్రాతిపదికన ఫలవంతమైన సంఘ సమీకరణ కోసం 12 సూత్రాలను ప్రతిపాదిస్తున్నాము. అయితే ఈ 12 సూత్రాలు అంతిమంగా అమలు చేయాల్సిన సూత్రాలు అని చెప్పటం లేదు. సంఘ సమీకరణ క్రమంలో అనుసరించాల్సిన పద్ధతుల గురించిన ఓ ప్రత్యామ్నాయ అవగాహనను మాత్రమే మీ ముందుంచుతున్నాము:

1. నమ్మకం, విశ్వాసం ఏర్పాటు చేయటం
2. ఎంపిక చేసుకున్న లక్ష్యం, విలువలు, సంఘ సమీకరణ క్రమం గురించి భాగస్వాముల మధ్య ఉమ్మడి అవగాహన
3. సంఘ నిర్మాణం లక్ష్యంగా పనిచేసే వైవిధ్యమైన పరస్పర సమన్వయంతో కూడిన బృందాలను ఏర్పాటు చేయటం
4. విశేషమైన చైతన్యాన్ని పెంపొందించటం : వ్యక్తిగతమైన, సంఘం, సమాజాలతో పాటు వ్యక్తిత్వ, నాయకత్వ అభివృద్ధి, జ్ఞానార్జన కేంద్రాలను ఏర్పాటు చేయటం
5. సామాజిక సమస్యలను గుర్తించటం, అందులో ప్రాధాన్యతలను నిర్ధారించటం,
6. కార్యక్షేత్రంగా ఉన్నవారితో సమన్వయం, జీవనోపాధి అవకాశాలు విస్తరించటం
7. పరస్పర, విస్తృత అనుభవాలు నేర్చుకోవటం

8. ఆచరణ, విశ్లేషణ క్రమం, ఆచరణాత్మక వ్యూహం
9. సమైక్య కృషి, సంబంధాలు నెలకొల్పుకోవటం, ప్రచారం
10. స్వచ్ఛంధంగా ఇచ్చిపుచ్చుకోవటం
11. వ్యక్తీకరించగలిగిన, గుర్తించగలిగిన విజయాలను ప్రజల ముందుంచటం
12. మారుతున్న ప్రోత్సాహక సంస్థల పాత్ర


ఈ పద్ధతులను సోదాహరణంగా వివరించాలి. సరికొత్త రంగాల్లో సంఘ సమీరణ వ్యూహాలను రూపొంది ంచే క్రమంలో అనుసరించాల్సిన దశలవారీ క్రమాన్ని దృష్టిలో పెట్టుకుని రూపొందించిన వ్యూహం ఇది. నిర్దిష్ట ప్రాంతంలో ఓ సంస్థ నిర్దిష్ట లక్ష్యంతో పని చేస్తున్నప్పుడు వచ్చిన అనుభవాలను క్రోడీకరించి ఉప యోగించవచ్చు. ఇక్కడ ప్రస్తావించిన క్రమం అంతా ఓ వరుసక్రమంలో జరగాల్సిన క్రమం అన్న అభిప్రా యం కలగటానికి అవకాశం ఉంది. అయితే సంఘ సమీకరణ క్రమం ఓ వరుసక్రమంలో జరిగేది కాదు. వృత్తాకారంలో జరిగే క్రమం. ముందు ఓ పని చేశాక రెండో పని మొదలు పెట్టాలన్న షరతేమీ లేదు. వలయాకార కార్యాచరణ కనుక ఒకదాన్ననుసరించి మరోటి ముందువెనకులుగా లేదా సమాంతరంగా కొనసాగుతుంటాయి. ఈ చర్యలన్నింటినీ సమన్వయంతో మేళవించాలి.

ఆయా నిర్దిష్ట పరిస్థితులలో ఉన్న సంక్లిష్టతలకు అనుగుణంగా ఈ చర్యల్లో ప్రాధాన్యత క్రమాన్ని ఎంచుకో వచ్చు. చేపట్టబోయే ప్రతి చర్య గురించిన సమగ్ర అవగాహన ఆయా సంస్థల్లోని సిబ్బందికి ఉండాలి. అటువంటి సమగ్ర అవగాహన కల్గి ఉండటం ద్వారా సత్వర ఫలితాలు సాధించాలన్న ఆతృత నుండి బయటపడతాము. సంఘ సమీకరణలో నిక్కచ్చిగా ఇది స్తరైన పద్ధతి, ఇది తప్పుడు పద్ధతి అని చెప్పటానికేమీ లేదు. ఏయే ప్రత్యేక పరిస్థితుల్లో ఏయే వ్యూహాలు అక్కరకొస్తాయో తెలీదు. ప్రయోగాత్మకంగా కొన్ని చర్యలు అమలు చేయటం, వాస్తవిక ఫలితాలను దృష్టిలో పెట్టుకుని పాఠాలు నేర్చుకోవటానికి మనం సిద్ధంగా ఉండాలి. ఆ విధంగా మాత్రమే మనం అర్ధవంతమైన వ్యూహాలను రూపొందించగలము. సంఘ సమీకరణలో భాగస్వాములైన సంస్థలు, సిబ్బంది ప్రతి దశలోనూ వచ్చే అనుభవాలను నిరంతరం సమీక్షించుకుంటూ ఉండటం మెరుగైన వ్యూహాలను రూపొందించటానికి పునాది.

## కాలపరిమితితో కూడిన కార్యాచరణ – కావల్సిన మద్దతు

గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో అమలు జరిగిన సంఘ సమీకరణ వ్యూహాలను అధ్యయనం చేసిన తర్వాత ఓ సంఘ అభివృద్ధి వ్యూహం అమలు చేయటానికి కనీసం 8–9 సంవత్సరాల కాలపరిమితి అవసరమని ప్రతిపాదిస్తున్నాము. ఆయా నిర్దిష్ట పరిస్థితుల, సంక్లిష్టతలకనుగుణంగా ఈ కాల వ్యవధిని నిర్ణయించుకో వాలి. సాధారణ పరిస్థితుల్లో ఈ కాలవ్యవధిలో ఫలితాలు సాధించవచ్చు. కులం, మతం, భాష వంటి అనేక దొంతరల నడుమ ఘనీభవించిపోయిన సమాజంలో పని చేయటానికి సిద్ధపడుతున్న సంస్థలు తమ లక్షిత సమూహాన్ని ఎంపిక చేసుకోవటంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. సామాజికాభివృద్ధి కోసం పని చేసే ఏ సంస్థ తనను తాను మరణ శయ్యపై పెట్టుకోవాలనుకోదు. ఏ ఏడాదో రెండేళ్లో పని చేసిన తర్వాత కూడా ఆయా సంస్థలు పనిచేసే సంస్థలు ప్రతిపాదించే లక్ష్యాలు తమ లక్ష్యాలేనని ఆయా స్థానిక సమాజాలు భావించనప్పుడు, సంఘీభావం, ఉమ్మడి కార్యాచరణ కు సిద్ధం కానప్పుడు ఆ క్షేత్రంలో పనిచేసే సంస్థలు తమ కార్యాచరణను విరమించుకోవటం ఉత్తమమం. ప్రోత్సాహక సంస్థలు ఉమ్మడి కార్యాచరణ లక్ష్యంతో ప్రేరితులై భావోద్వేగాలతో ఇతరుల సమస్యలను గాఢంగా వినటానికి సిద్ధపడి ఉమ్మడి అవగాహనలు ఏర్పర్చుకోవటం అనివార్యం.

## సంఘ సమీకరణ క్రమం – నమూనా కాల వ్యవది



## సంఘ సమీకరణ క్రమం – నమూనా కాల వ్యవధి

| మొదటి, రెండవ దశలు | మూడు, నాల్గో దశలు | ఐదు, ఆరు దశలు, | 7, 9,12 దశలు |
|---|---|---|---|
| మొదటి దశ<br>1 సంవత్సరం | రెండో దశ<br>రెండున్నరేళ్లు | మూడో దశ<br>రెండున్నరేళ్లు | నాల్గో దశ<br>రెండేళ్లు |

| | | |
|---|---|---|
| సిబ్బంది సహకారం, కార్యక్రమాల పాత్ర | పరిమిత సిబ్బంది పాత్ర | సిబ్బందిని తగ్గించుకోవటం, కార్యక్రమాల పాత్ర పరిమితం, బయటి అనుభవాలతో పరిచయం సంబంధాల వ్యాప్తి, మద్దతు గుర్తింపు, 12వ దశ ప్రారంభం |

**వలయాకార దశలు**

ఎనిమిదో దశ: పద్ధతులు, పథకం అమలు జరిగినంత కాలం అమల్లో ఉంటాయి.

10వ దశ: ప్రోత్సహం, చిన్న చిన్న కార్యాచరణలు, ప్రయోగాలు, పర్యవేక్షణలు, నాయకత్వం, పరిశీలన

11వ దశ: గుర్తింపు, ప్రచారం, ప్రశంసలు – మూడో దశలో మొదలవుతాయి.

అధ్యాయం 2

# నమ్మకం విశ్వాసం ఏర్పర్చటం



# నమ్మకం విశ్వాసం ఏర్పర్చటం


## ఉద్దేశ్యం:

సంఘం నాయకత్వంలో అమలు జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు సంఘ సభ్యుల మధ్య పరస్పర విశ్వాసం కలిగించటం. సంఘ అభివృద్ధి కోసం పని చేస్తున్న సంస్థ, సదరు సంస్థ సిబ్బంది పట్ల విశ్వసనీయత పెంపొందించటం, సదరు సంస్థ ఏ స్థానిక సమూహపు అభివృద్ధి కోసం పని చేస్తుందో వారితో స్నేహపూర్వక సంబంధాలు నెలకొల్పుకోవటం దీని ఉద్దేశ్యం. దీనికి గాను సంఘ అభివృద్ధి కోసం పని చేసే సంస్థ, లక్షిత సమూహం పరస్పరం స్వాగతించుకోవటం, యథాతథంగా స్వీకరించగలగటం ముఖ్యం. లక్షిత సమూహ సభ్యులు సంఘ అభివృద్ధి కోసం పని చేస్తున్న సంస్థ సిబ్బంది తమ బాధలు కష్ట సుఖాలు వినటానికి సిద్ధంగా ఉన్నారన్న అభిప్రాయానికి రావాలి. వాటి పరిష్కారానికి అవసరమైన ఓ అడుగు అదనంగా ముందుకేయటానికి సిద్ధంగా ఉన్నారన్న విశ్వాసం కలగాలి. తద్వారా ఇరుపక్షాల మధ్య సుహృద్భావ సంబంధాలు, మెరుగైన అవగాహన, పరస్పర విశ్వాసం, పరస్పర అంగీకారం పెంపొందాలి.

## కాల వ్యవధి

సాధారణంగా సంఘ అభివృద్ధి కోసం పనిచేసే సంస్థ, వారి సిబ్బందికీ, లక్షిత సమూహపు ప్రజలకు మధ్య పరస్పర విశ్వాసం, నమ్మకం, అవగాహన పెంపొందటానికి కనీసం ఆరు నుండి ఎనిమిది నెలల వ్యవధి అవసరమవుతుంది.

### పరస్పర నమ్మకం, పరస్పర ఆమోదం పొందే క్రమం



## ముందుకు నడిచే మార్గం

1. లక్షిత సమూహపు నివాస ప్రాంతాల్లో – సందులు, గొందులు, పాఠశాలలు, క్రీడాస్థలాలు, ప్రార్థనా స్థలాలు వంటి ఉమ్మడి ప్రదేశాల్లో పర్యటించటం ద్వారా స్త్రీలు, పురుషులు, వృద్ధులు, యవకులు, వయోజనులు వంటి అన్ని రకాల ప్రజలతో పరిచయం పెట్టుకోవటం,
2. మనమెవ్వరమో బహిరంగా చెప్పుకోవటం, అందరి పట్ల గౌరవంగా మర్యాదగా ప్రవర్తించటం,
3. స్త్రీలు, పిల్లలు అందరికీ పరిచయస్తులుగా మారటం, వారి పేర్లు తెలుసుకుని గుర్తు పెట్టుకోవటం, వాళ్లు మిమ్ములను మీ పేరుతో పిలిచేంత చనువు ఇవ్వటం,
4. సాధ్యమైనంత ఎక్కువమందితో సత్సంబంధాలు పెట్టుకోవటం ద్వారా మీరు అందరికీ అందుబాటు లో ఉన్నారన్న అభిప్రాయాన్ని కలిగించటం
5. లక్షిత సమూహపు నివాస ప్రాంతాల్లో పర్యటించే సమయాల్లో సాధ్యమైనంత వెసులుబాటు ప్రదర్శిం చటం, ఈ సమూహం పని ప్రదేశాల నుండి తిరిగి వచ్చాక ఇళ్ల వద్ద ఎదుర్కొంటున్న సమస్యలను అ ర్థం చేసుకోవటానికి రాత్రుళ్లు కూడా పర్యటించటం,
6. వాస్తవాలను గ్రహించటానికి పంచేంద్రియాలను క్రియాశీలకంగా ఉపయోగించటం, లక్షిత సమూ హపు సభ్యుల్లో ఉన్న సంబంధ బాంధవ్యాలను సరిగ్గా ఆకళింపు చేసుకోవటం
7. లక్షిత సమూహపు అజలైన జీవితంలో ఉన్న సంక్లిష్టతలను గుర్తించి ఆయా సన్నివేశాల్లో సందర్భాల ల్లో భాగస్వాములు కావటానికి ఉన్న అన్ని అవకాశాలు ఉపయోగించుకోవటం, ఆ సంక్లిష్టతలను ప్రశ్నించేవారిగా కాక వాటి నుండ నేర్చుకునేవారిగా మనలను మనం మార్చుకోవటం
8. లక్షిత సమూహపు అభిప్రాయాలు అంచనాలు గురించి వ్యాఖ్యానం, తీర్పునివ్వటం మానేసి వాటిని వినటానికి సిద్ధపడటం,
9. చర్చల్లో కానీ ఎవరన్నా ప్రశ్నించినప్పుడు కానీ సానుకూలంగా స్పందించటం
10. సాంప్రదాయ, సాంప్రదాయేతర, ధార్మిక నేతలతో సంబంధాలు పెట్టుకోవటం
11. లక్షిత సమూహపు ప్రజలను వారి ఇళ్లల్లో కలుస్తున్నపుడు సాధ్యమైనంత అప్రమత్తంగా ఉండటం, మ హిళలు, యువతులు ఉన్న ఇళ్లల్లో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవటం, వారి గోప్యతకు అడ్డురాకు ండా వ్యవహరించటం
12. (మీరు పరిశీలిస్తున్న ప్రత్యేక పరిస్థితుల్లో ఎదురయ్యే అనుభవాల ఆధారంగా మీరు జోడించటానికి వీలైన అంశాలు ఉంటే జోడించండి)

## ఉపయోగకరమైన సూచనలు

1. సాధ్యమైనంతగా లక్షిత సమూహపు సభ్యులనే సంఘ అభివృద్ధికోసం పని చేసే సిబ్బందిగా తీసుకో వటం, సిబ్బంది నియామకంలో లైంగిక సమానత్వం పాటించటం ప్రయోజనకరం
2. లక్షిత సమూహం పట్ల సానుకూల వైఖరితో వ్యవహరించేలా సిబ్బందికి తర్ఫీదునివ్వటం, వారి నైపు ణ్యాలు పెంపొందించటం, సదరు లక్షిత సమూహం తమను తాము మార్చుకోగల సామర్థ్యం కలిగి ఉందన్న వాస్తవాన్ని గ్రహించేలా సిబ్బందికి శిక్షణ ఇవ్వటం

3. మహిళలు, పిల్లలను త్వరగా చేరుకోగలం కాబట్టి ప్రథమ ప్రాధాన్యత వారిపై కేంద్రీకరించటం
4. లక్షిత సమూహంలో సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక ధార్మిక భాష కులపరమైన కోణాలు ఏయే సందర్భాల్లో ఏయే రూపాల్లో వ్యక్తమవుతాయో అధ్యయనం చేయటం, అవగాహన చేసుకోవటం
5. లక్షిత సమూహపు ఉమ్మడి సామాజిక ఉత్సవాలు, క్రతువుల్లో భాగస్వాములు కావటం వికలాంగులు, వయోవృద్ధులు, రోగగ్రస్తులతో ఎక్కువ సమయం గడపడం ద్వారా మీ గురించి మీ సంస్థ లక్ష్యాల గురించి సానుకూల సందేశం పంపటానికి ఉపయోగపడుతుంది.
6. అనధికారికంగా లక్షిత సమూహంలో సభ్యుల సామాజిక ఆర్థిక దొంతరలను గుర్తించటం, తదనుగుణంగా ఆయా ఉపసమూహాల ప్రజలు నివశించే ప్రాంతాలను గుర్తించి ఒక మాప్ తయారు చేయటం,
7. (మీరు పరిశీలిస్తున్న ప్రత్యేక పరిస్థితుల్లో ఎదురయ్యే అనుభవాల ఆధారంగా మీరు జోడించటానికి వీలైన అంశాలు ఉంటే జోడించండి)

## సూచికలు

1. మీతో ఎంత మంది పిల్లలు, యువకులు, మహిళలు, వృద్ధులు ఉన్నారో, ఎంతమంది మిమ్ములను ఆదరిస్తున్నారో లెక్కించటం
2. ఎంత మంది మహిళలు, వికలాంగులు, వృద్ధులకు మీ పట్ల నమ్మకం విశ్వాసం భరోసా ఉన్నాయో అంచనా వేయటం
3. ఎన్ని కుటుంబాలు మీకు తాగటానికి నీళ్లు లేదా టీ ఇచ్చారో గుర్తించటం
4. మీతో ఎంత మంది యువతీ యువకులు తమ వ్యక్తిగత సమస్యలు లేదా కుటుంబ సమస్యలు లేదా సామాజిక సమస్యలు గురించి చర్చించారో, తమ అభిప్రాయాలు పంచుకున్నారో గుర్తించటం,
5. ఎంత మంది పిల్లలు తమ ఇళ్లకు మిమ్ములను తీసుకెళ్లారో గుర్తించటం
6. ఎంతమంది స్థానిక, ధార్మిక నేతలు మిమ్ములను సంప్రదించారో, మీతో చర్చించారో లెక్కించటం
7. ఎంతమంది ఏదో ఒక సహాయం కోసం మిమ్ములను సంప్రదించారో, మీ దగ్గరికి వచ్చారో లెక్కించటం
8. ఎంతమంది మీరు వాళ్లతో సమయం వెచ్చించినందుకు వారి సాధకబాధకాలు విన్నందుకు మిమ్ములను అభినందించారో లెక్కించటం
9. ఏయే సందర్భాల్లో ఎవరెవరు లక్షిత సమూహ ప్రయోజనాలకు భిన్నంగా గానీ అనుకూలంగా గానీ వ్యవహరించారో గుర్తించటం
10. దైనందిన విషయాల్లోనూ లక్షిత సమూహపు సభ్యులు తమతమ జీవితాల్లో మీతోగానీ మీరు ప్రాతినిధ్యం వహించే సంస్థతో గానీ తమను తాము సమన్వయం చేసుకుంటున్నారో గుర్తించటం
11. (మీరు పరిశీలిస్తున్న ప్రత్యేక పరిస్థితుల్లో ఎదురయ్యే అనుభవాల ఆధారంగా మీరు జోడించటానికి వీలైన అంశాలు ఉంటే జోడించండి)

# మిమ్ములను మీరు మదింపు చేసుకోండి

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి:

| వ.సం. | మదింపు చేయాల్సిన అంశం | బలంగా అంగీకరించటం | అంగీకరించుట | తటస్థం | తిరస్కరించుట | బలంగా తిరస్కరించటం |
|---|---|---|---|---|---|---|
| 1. | సంఘ సభ్యులు నివశించే ప్రాంతంలో పర్యటించటం సావకాశంగానే ఉంది | | | | | |
| 2. | నేను పలకరించినప్పుడు సంఘ సభ్యులు ప్రతిపలకరింపు చేస్తున్నారు | | | | | |
| 3. | 40 శాతం కుటుంబాలు నన్ను వాళ్ల ఇళ్లకు ఆహ్వానించారు | | | | | |
| 4. | నన్ను రెచ్చగొట్టినా సౌమ్యంగానే ఉన్నాను | | | | | |
| 5. | కొంతమంది మహిళలు తమ జీవిత సమస్యలు చెప్పుకోవటానికి సిద్ధపడ్డారు | | | | | |
| 6. | కొంతమంది తమ విషయాలు పంచుకుంటున్నపుడు ఇబ్బంది పడ్డాను | | | | | |
| 7. | వాస్తవికతను చూసి నిరాశ చెందాను | | | | | |
| 8. | పిల్లలు నన్ను తాకినప్పుడు ఇబ్బంది పడ్డాను | | | | | |
| 9. | మాదకద్రవ్యాలకు అలవాటు పడ్డ యువకులను చూసినప్పుడు కోపం వచ్చింది. | | | | | |
| 10. | కొంతమంది నన్ను అనుమానంగా చూశారు | | | | | |

మీ స్పందనలను బట్టి మార్కులు వేసే విధానం

- 1–5 ప్రశ్నలకు బలంగా అంగీకరిస్తున్నారన్న సమాధానానికి 2 మార్కులు, అంగీకరిస్తున్నారన్న సమాధానం వస్తే 1 మార్కు, తటస్థత అని సమాధానం వస్తే 0 మార్కులు, తిరస్కరించారన్న సమాధానానికి –1, గట్టిగా తిరస్కరిస్తున్నారన్న సమాధానానికి –2 మార్కులు
- 6–10 ప్రశ్నలకు పైన చెప్పిన క్రమంలోనే విలోమానుపాతంలో మార్కులు వేసుకోవాలి. అంటే బలంగా అంగీకరించినప్పుడు –2 మార్కులు, అంగీకరించినప్పుడు –1 మార్కు, తటస్థంగా ఉన్నపుడు 0 మార్కులు, తిరస్కరించినప్పుడు 1 మార్కు, బలంగా తిరస్కరించినప్పుడు 2 మార్కులు వేసుకోవాలి.
- ఈ విధంగా వచ్చిన మార్కులను లెక్కించిన తర్వాత మీకు 15కంటే ఎక్కువ మార్కులు వస్తే మీరు సరైన దిశలోనే ఉన్నట్లు. అంతకన్నా తక్కువ మార్కులు వస్తే ఇంకా నేర్చుకోవాల్సింది ఉన్నట్లు గుర్తించాలి.
- ఈ ప్రయోగంలో మీకు వచ్చిన మార్కులు మీ తోటి సిబ్బందితో పంచుకుని చర్చిస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చు.

## సమీక్ష, అనుభవాలు పంచుకోవటానికి సంబంధించిన ప్రశ్నలు

1. లక్షిత సమూహ సభ్యులతో మీరు వ్యవహరిస్తున్నప్పుడు మీరు గుర్తించిన చూసిన విన్న విషయాలేవ మిటి?
2. మీకు బాగా పరిచయం అయిన లక్షిత సమూహ సభ్యులు, ఉమ్మడి ప్రదేశాలు, ధార్మిక నేతలు, సాంప్రదాయకంగా నాయకులుగా ఉన్న వ్యక్తుల జాబితా తయారు చేయాలి.
3. మిమ్ములను లక్షిత సమూహం స్వాగతించిందా, అంగీకరించిందా? అయితే ఎలా? కొన్ని ఉదాహర ణలతో వివరించండి
4. మిమ్ములను లేదా ప్రోత్సాహక సంస్థను లక్షిత సమూహ సభ్యులు విశ్వసించారని చెప్పటానికి కొన్ని ఉదాహరణలు వివరించండి.
5. మీ గురించి మీ సంస్థ గురించి మీరు లక్షిత సమూహ సభ్యుల నుండి ఏమి విన్నారు?
6. వ్యక్తిగతంగా ఏమైనా సవాళ్లు ఎదుర్కొన్నారా? ఏమిటవి?
7. లక్షిత సమూహ సభ్యులను కలిసిన తర్వాత వారి నివాస ప్రాంతాల్లో పర్యటించిన తర్వాత మీలో ఏమన్నా మార్పులు గమనించారా? ఏమిటవి?
8. (మీరు పరిశీలిస్తున్న ప్రత్యేక పరిస్థితుల్లో ఎదురయ్యే అనుభవాల ఆధారంగా మీరు జోడించటానికి వీలైన అంశాలు ఉంటే జోడించండి)

## సంఘ సమీకరణకు కృషి ద్వారా మీలో వచ్చిన మార్పు

"మొదటిసారి ప్రోత్సాహక సంస్థ సిబ్బంది మా వాడల్లో పర్యటించినప్పుడు వారిపట్ల అనుమానంతోనే వ్యవహరించాము. వీళ్లంతా క్రైస్తవ సంస్థకు చెందిన వారు కావటంతో వారి ఉద్దేశ్యంపై పదేపదే సందేహాలు లేవెత్తాను. ఒకసారి ఏకంగా మమ్ములను మతం మార్చటానికి వచ్చారా అని నిలదీశాను. కాలక్రమంలో పని చేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది మొత్తం మా సమూహానికి సమాజానికి చెందినవాళ్లేనని గుర్తించాను. అందులో కొంతమంది మాత్రమే క్రైస్తవులుగా ఉన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ఎవ్వరూ క్రైస్తవం గురించి వ రాట్లాడలేదు. పైగా మా సాంస్కృతిక సామాజిక ఉత్సవాల్లో పాల్గొన్నారు. గంటలకొద్దీ మా కుటుంబాలతో గడిపి మా సాధకబాధకాలు విన్నారు. మా సంతోషాలు, ఘర్షణలు కూడా వారితో పంచుకున్నాము. వారి దృక్పథం, అవగాహన, ప్రవర్తన భిన్నంగా ఉన్నాయని గుర్తించాను. ఈ సిబ్బంది సాదాసీదాగా భరోసా కల్పించే పద్ధతిలో ఉన్నారని గమనించాను. దాంతో నా ప్రవర్తన, వారి పట్ల నా అభిప్రాయాన్ని మార్చుకున్నాను. వాళ్లతో మరింతగా సహకరించటం మొదలుపెట్టాను." అన్నాడు ఉజ్జైనికి చెందిన రాం. వివిధ ప్రాజెక్టుల విషయంలో కూడా లక్షిత సమూహాల నుండి ఇటువంటి అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఆయా ప్రోత్సాహక సంస్థల నిర్వాహకులు ఈ అభిప్రాయాలతో ఏకీభవించారు. విశ్వాసం కల్పించటమే ప్రధాన అంశమని దానికే ఎక్కువ సమయం పడుతుందని వారు అభిప్రాయపడ్డారు.

అధ్యాయం 3

# ప్రాజెక్టు లక్ష్యాలు, విలువలు, సంఘ సమీకరణ ఉద్దేశ్యాలు ఉమ్మడి అవగాహనను పెంపొందించటం



# ప్రాజెక్టు లక్ష్యాలు, విలువలు, సంఘ సమీకరణ ఉద్దేశ్యాలు ఉమ్మడి అవగాహనను పెంపొందించటం


## ఉద్దేశ్యం

లక్షిత సమూహం సదరు ఎంపిక చేసిన ప్రాజెక్టుల్లో కార్యాచరణ మొదలు పెట్టాలంటే అధిగమించాల్సిన రెండో కీలకమైన మైలురాయి ఇది. లక్షిత సమూహం జీవితాలను మెరుగుపర్చే ఉమ్మడి లక్ష్యంతో ప్రోత్సాహక సంస్థ సభ్యులు, సిబ్బంది మార్గదర్శకత్వంలో లక్షిత సమూహంతో చర్చలు సంప్రదింపులు జరిపటంతో ఈ పని మొదలువుతుంది. అదేసమయంలో లక్షిత సమూహపు అంతర్గత విలువలు, సంఘీభావం, ఉమ్మడి శ్రేయస్సు, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయ భావన, ప్రకృతి పట్ల, ఆపన్నుల పట్ల ఆర్ద్రత వంటి విలువలను కూడా పున:ప్రస్ఫుటించే సందర్భంగా ఉంటుంది. ఈ రకమైన అవగాహనతో క్షేత్ర సిబ్బంది వ్యవహరించటం మొదలు పెట్టినప్పుడు లక్షిత సమూహ సభ్యులు తామేమిటి, వారి బలాబలాలేమిటి, వనరులేమిటి తెలుసుకోవటంతో  పాటు వారి ఆకాంక్షలు ఏమిటో ఎలా వ్యక్తీకరించాలో కూడా నేర్చుకుంటారు. లక్షిత సమూహ సభ్యులు తమ ఉమ్మడి ప్రయోజనాలు, ఆకాంక్షలును గుర్తించటం కుల మత ప్రాంత లింగ వివక్షతలను అధిగమించి గాఢంగా వారి సామర్ధ్యాలను గుర్తించటం, వారి దైనందిన జీవితాల్లో పాటించే విలువలను ముందుకు తేవటం, ఇవన్నీ ఆయా సమూహాల లేదా ఉపసమూహాల ఉమ్మడి అవగాహన, బంధం పెంపొందించటానికి, వారి జీవితాలను ఉమ్మడిగా అభివృద్ధి చేయటానికి కావల్సిన విధివిధానాలు, వ్యూహాలు రూపొందించటమే ఈ దశలో ప్రోత్సాహక సంస్థ, వారి సిబ్బంది అనుసరించే వ్యూహం ద్వారా ఆశించే ప్రయోజనం.

## కాల వ్యవధి

ఇటువంటి ఉమ్మడి అవగాహనకు చేరుకోవటానికి సహజంగా నాలుగు నుండి ఐదు నెలలు పడుతుంది.

## ఉమ్మడి లక్ష్యం, ఉమ్మడి విలువలు




# ముందుకెళ్లే మార్గం

1. ఉమ్మడి ప్రయోజనాలను గుర్తించి వాటి గురించి చర్చించేందుకు సిద్ధమయ్యే వ్యక్తులు, కుటుంబాలను గుర్తించటం,
2. లక్షిత సమూహ ప్రజలను వయస్సు, లింగం, వృత్తి , ఆసక్తి ఆధారంగా చిన్నచిన్న బృందాలుగా విడగొట్టడం, తక్షణ తాత్కాలిక బృంద సమావేశాలు నిర్వహించటం, దానికి గాను చిన్న చిన్న ప్రశ్నలు రూపొందించటం
3. లక్షిత సమూహంలో గుర్తింపు గౌరవం కలిగిన సభ్యులు ఎవరు వారి జీవన శైలి ఏమిటన్నది గుర్తించటం,
4. మొత్తం లక్షిత సమూహాన్ని ఏకం చేయటానికి కావల్సిన సందర్భాలు, పండగలు గుర్తించి ఏర్పాట్లు చేయటం, అటువంటి సంద ర్భాల్లో సదరు సమూహం ఎలా వ్యవహరిస్తుందో పరిశీలించటం
5. లక్షిత సమూహం సభ్యులు ఒకరికొరు సహకరించుకున్న సందర్భాలు, సహాయం స్వీకరించిన సందర్భాలను గుర్తు చేయటం,
6. సౌభ్రాతృత్వం, సంఘీభావం, ఆర్ద్రత, పేదల పక్షపాతం వంటి విలువలను ప్రదర్శించిన సభ్యులను ఆయా సందర్భాలు, వారి అనుభవాలు గురించి ప్రశ్నించ తెలుసుకోవటం,
7. లక్షిత సమూహం శక్తి సామర్ధ్యాలు గుర్తించట, తదనుగుణమైన అభివృద్ధి వ్యూహాలను ప్రతిపాదించటం
8. లక్షిత సమూహంలోనే ఉమ్మడి అభివృద్ధి లక్ష్యం కోసం వెచ్చించటానిక వీలైన నైపుణ్యం, సామర్ధ్యం, జ్ఞానం, మౌలిక వసతులు, ఆర్థిక వనరులు వంటివాటిని గుర్తించటం
9. లక్షిత సమూహ సభ్యుల్లో ఉన్న భిన్న సామర్ధ్యాలు, నైపుణ్యాలు వెలుగులోకి తేవటానికి కావల్సిన అవకాశాలు కల్పించటం, తమ అనుభవాలను, జ్ఞానాన్ని ఆయా సభ్యులు మిగిలిన వారితో ఎలా పంచుకోవాలో తెలియచెప్పటం
10. (మీరు పరిశీలిస్తున్న ప్రత్యేక పరిస్థితుల్లో ఎదురయ్యే అనుభవాల ఆధారంగా మీరు జోడించటానికి వీలైన అంశాలు ఉంటే జోడించండి)

## ఉపయోగకరమైన సలహాలు

1. లక్షిత సమూహంలో ఎక్కువ మందికి వీలైన సమయంలో ఉమ్మడి కార్యక్రమాలు రూపొందించట,
2. చిన్న చిన్న తెలిసిన బృందాలతో చర్చలు మొదలు పెట్టి మొత్తం సభ్యులు భాగస్వాములయ్యేలా చూడటం,
3. లక్షిత సమూహంలో పనిచేస్తున్న అనధికార బృందాలను గుర్తించటం, అర్థం చేసుకోవటం
4. సమూహాల నాయకులు, వారు గౌరవించే ధార్మిక నాయకులకు ప్రోత్సాహక సంస్థ కార్యకలాపాల గురించి సమాచారం ఇస్తూండటం
5. సమూహపు చరిత్ర, అనుభవాల గురించి చెప్పగలిగిన వయోవృద్ధులపై కేంద్రీకరించటం
6. చిన్నచిన్న బృందాల నుండి అభిప్రాయాలు చర్చకు వచ్చేలా చూడటం, అవసరమైతే పరస్పర భిన్నాభిప్రాయాలను కూడా చర్చకు పెట్టడం
7. వైవిధ్యం, విలక్షణత కలిగిన అభిప్రాయాలు సమూహం దృష్టికి వచ్చేలా చర్చకు మార్గదర్శకత్వం వహించటం
8. (మీరు పరిశీలిస్తున్న ప్రత్యేక పరిస్థితుల్లో ఎదురయ్యే అనుభవాల ఆధారంగా మీరు జోడించటానికి వీలైన అంశాలు ఉంటే జోడించండి)

## తీసుకోవాల్సిన జాగ్రత్తలు

1. లక్షిత సమూహం, దాని సామర్థ్యాలను తక్కువ అంచనా వేయరాదు.
2. కొంతమంది చేసే నిరాశాపూరిత వ్యాఖ్యలకు, పేదరికం, అపరిశుభ్రత వంటి భౌతికంగా కనిపించే వాతావరణం, స్పందనలు చూఇస  నీరసం తెచ్చుకోకూడదు.
3. నైతికతల గురించి ప్రతికూల చర్చలకు అవకాశం ఇవ్వకూడదు.
4. లక్షిత సమూహానికీ, ప్రోత్సాహక సంస్థ సిబ్బందికి మధ్య లేదా లక్షిత సమూహంలోపలా వైరుధ్యాలకు దారితీసే వివాదాస్పద అంశాల జోలికి వెళ్లకూడదు.
5. మీరు చెప్పినవన్నీ అంగీకరించేలా సభ్యులను ఒత్తిడి చేయకూడదు. వారి స్వతంత్ర భావాలు వ్యక్తీకరించే అవకాశం కల్పించాలి.
6. లక్షిత సమూహానికి సంబంధించిన సాంస్కృతిక చరిత్ర అనుభవాల విషయంలో సాధారణ సూత్రీకరణలు తీసే ప్రయత్నాలను ఆతృతను నియంత్రించుకోవాలి.
7. (మీరు పరిశీలిస్తున్న ప్రత్యేక పరిస్థితుల్లో ఎదురయ్యే అనుభవాల ఆధారంగా మీరు జోడించటానికి వీలైన అంశాలు ఉంటే జోడించండి)

## కొలమానాలు:

1. ఎంతమంది మహిళలు, పురుషులు, యువతీ యువకులు, పిల్లలతో ఎన్ని అనధికారిక సమావేశాలు నిర్వహించారు,

2. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు లేదా ఇతర మత విశ్వాసాలు పాటించే వారితో ఎన్ని అనధికారిక సమావేశాలు నిర్వహించారు,
3. దళితులు, ఇతర కులాలకు చెందిన వారితో ఎన్ని అనధికారిక సమావేశాలు నిర్వహించారు,
4. ఎంతమంది విలక్షణ నైపుణ్యాలు కలిగిన మహిళలు, యువతీ యువకులను గుర్తించారు, అందులో ఎంతమంది తమ నైపుణ్యాలు సామర్థ్యాలు తమతమ సమూహాల్లో అవసరం ఉన్నవారితో పంచుకోవటానికి సిద్ధపడుతున్నారు,
5. నాయకత్వ సామర్థ్యం ఉన్న మహిళలు, యువతీ యువకులను ఎంతమందిని గుర్తించారు,
6. సాంప్రదాయక, ధార్మిక ప్రతినిధులు ఎంత మంది మీ కార్యక్రమాలకు సహకరించటానికి సంసిద్ధత వ్యక్తం చేశారు,
7. (మీరు పరిశీలిస్తున్న ప్రత్యేక పరిస్థితుల్లో ఎదురయ్యే అనుభవాల ఆధారంగా మీరు జోడించటానికి వీలైన అంశాలు ఉంటే జోడించండి)

### లక్షిత సమూహం సభ్యుల మధ్య ఉమ్మడి ప్రయోజనాలు, విలువలు, ఆకాంక్షలు గుర్తించటం

| | లక్షిత సమూహం సభ్యుల మధ్య ఉమ్మడి ప్రయోజనాలు, విలువలు, ఆకాంక్షలు గుర్తించటం | | | | | విలువలు | ఆకాంక్షలు |
|---|---|---|---|---|---|---|---|
| నెల | మహిళలు | పురుషులు | యువతులు | యువకులు | పిల్లలు | | |
| మొదటి నెల | | | | | | | |
| రెండో నెల | | | | | | | |
| మూడో నెల | | | | | | | |
| నాల్గో నెల | | | | | | | |
| ఐదో నెల | | | | | | | |

గమనిక : ఇక్కడ ఉమ్మడి ప్రయోజనాలు అంటే చదవటం, నేర్చుకోవటం వంటి వాటితో పాటు సమూహ సభ్యులందరినీ ఏకం చేసే చర్యలు అని భావించాలి.

## సమీక్ష, అనుభవాలు పంచుకోవటానికి సంబంధించిన ప్రశ్నలు

1. అనధికారికంగా నిర్వహించే సమావేశాల్లో లక్షిత సమూహంలోని అన్ని ఉపసమూహాలకు తగిన ప్రాతినిధ్యం ఉన్నదా? లేకుండా ఎందుకు లేదు?
2. ఏ ఉపసమూహాన్నైనా విస్మరించామా? పక్కన పెట్టామా లేక చేరుకోలేకపోయామా?
3. ఉమ్మడి లక్ష్యాలు, విలువలు, ఆకాంక్షలు, శక్తి సామర్థ్యాలు, గుర్తించటం లక్షిత సమూహ సభ్యులకు ఎంత కష్టం?

4. ఇటువంటి కసరత్తు ద్వారా సదరు సమూహం తమతను తాము ఉమ్మడి అస్తిత్వంగా గుర్తించటానికి దారితీసే అంశాలు, సందర్భాలు, అవకాశాలు ఏమైనా దొరికాయా?
5. ఇటువంటి కసరత్తు ద్వారా లక్షిత సమూహ సభ్యులకు ఏమైనా సానుకూల అవకాశాలు కనిపించాయా?

## పంచుకోవటం నాకు సంతోషం, సంతృప్తినిస్తుంది

పద్దెనిమిదేళ్ల మిష న్యూ సీమాపురి లో ఈ – 44వ బ్లాకులో నివశిస్తోంది. ఆమె తండ్రి ఓ గాజుల కర్మాగారంలో అక్కౌంటెంట్‌గా పని చేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఈ కుటుంబం తమ స్వంత ఇల్లు అమ్ముకుని న్యూ సీమాపురిలో ఉన్న ఈ –44వ బ్లాకులోకి మారింది. ఆమీషాకు ఆ ప్రాంతమన్నా ఆ ప్రాంతంలో నివశించే వ్యక్తులన్నా ఇష్టం కలగలేదు. ఈ ప్రాంతంలో నివశించే అత్యధికులు చెత్తకాగితాలు ఏరుకుంటూ జీవనోపాధి పొందే వారు కాబట్టి ఓ మురికివాడలా ఉండేది. దాంతో అక్కడ ఉండలేక ఆమె తల్లితండ్రులతో గొడవ పడేది.

చేతనాలయ సంస్థ గురించి తెలుసుకుని వారి ఆధ్వర్యంలో నడిచే హెూసలా (భరోసా) అన్న బృందంలో సభ్యురాలిగా చేరింది. ఆ తర్వాత ఆమె తన అనుభవాలను ఇలా నమోదు చేసింది. “ఈ బృందంలో ఉన్న యువత చాలా సంతోషంగా ఉండటం నాకు ఆశ్చర్యం కలిగించింది. వీళ్లంతా ఒకే గది ఉన్న ఇంట్లో నివశిస్తున్నా వాళ్లే. కాలనీ కేంద్రంలో ఏదన్నా ఉత్సవం లేదా సమావేశం జరపాలంటే వాళ్ల ఇళ్ల నుండి అంతో ఇంతో వండి తేవటాన్ని గమనించాను. ఈ బృందంలోని నా సహచరిని “మీకే పేదరికంలో ఉన్నారు. మరి ఇక్కడ పంచటానికి ఎలా తేగలుగుతున్నావు” అని ప్రశ్నించాను. దానికి ఆమె “మా ఖర్చులు కొన్ని తగ్గించుకుని పొదుపు చేసిన దాన్ని ఇక్కడ ఉమ్మడి అవసరాల కోసం ఖర్చు పెడుతున్నాము. మేము తయారు చేసిన ఆహారాన్నే కొంత ఇతరులకు పంచుతాము. అలా పంచుకోవటం మాకు సంతోషాన్ని, సంతృప్తినీ ఇస్తుంది.” అని చెప్పింది. ఈ విషయాన్ని నేను స్వీకరించలేకపోయాను. ఈ చర్చ నా అంతరంగాన్ని తట్టి లేపింది. నా గురించి నాకే అనేక ప్రశ్నలు తలెత్తాయి. ఆ తర్వాత నా జీవితమే మారిపోయింది. నా విలువలు, ప్రాపంచిక దృక్పథం కూడా మారిపోయింది. నేను ప్రతి విషయాన్నీ సానుకూలంగా ఆలోచించగలుగుతున్నాను. ఇతరుల అవసరాల పట్ల సున్నితంగా వ్యవహరించగలుగుతున్నాను.”

అధ్యాయం 4

# వైవిధ్య భరితమైన మరియు సమన్వయంతో కూడిన సిబిఓల ఏర్పాటు - పనివిధానం



# వైవిధ్య భరితమైన మరియు సమన్వయంతో కూడిన సిబిఓల ఏర్పాటు - పనివిధానం

## లక్ష్యం

తదుపరి ముఖ్యమైన దశ సమన్వయంతో కూడిన సంఘం ఆధారిత సంస్థలను ఏర్పాటు చేయటం. వ్యక్తులు ఓ బృందంగా ఏర్పడినప్పుడు అందరికీ ఓ ఉమ్మడి అస్తిత్వం, భద్రతా భావం, ఆత్మగౌరవం, పరస్పరం సంబంధంలతో పాటు కొత్త భావాలు, ఆలోచనలకు, సమాచారం ఇచ్చిపుచ్చుకోవటానికి కేంద్రమవుతుంది. అల్పసంఖ్యాకులకు సమాజంలోని బలహీనులకు ఇటువంటి ఉమ్మడి అస్తిత్వం ఓ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చిపెడుతుంది. పరస్పరం ఆధారపడటం, క్రమం తప్పకుండా సమాచారం ఇచ్చిపుచ్చుకోవటం ద్వారా కలిసి పని చేయటానికి ఉమ్మడి లక్ష్యాలు సాధించటానికి ప్రోత్సాహం పొందుతారు. ఈ విధంగా బృందాల్లో పని చేయటం ద్వారా వ్యక్తులు నాయకత్వ సామర్థ్యాలను పెంపొందించుకుంటారు.


సంఘ సభ్యులను వయసు, లింగం, వృత్తి, ఉమ్మడి ప్రయోజనాల ఆధారంగా చిన్న చిన్న బృందాలుగా ఏర్పాటు చేస్తారు. ఈ బృందాలు పరస్పరం వ్యత్యాసం కలిగినవిగా ఉండొచ్చు. ఉదాహరణకు రుణగ్రహీతల బృందాలు, స్వయం సహాయ బృందాలు, యువజన బృందాలు, మహిళా బృందాలు, బాల బృందాలు, రైతు బృందాలు వంటి వేర్వేరు బృందాలుగా ఉండొచ్చు. ఒక్కో బృందానికి ప్రత్యేక ప్రయోజనాలుంటాయి. ఆయా ప్రయోజనాల సాధన దిశగా ఆయా బృందాల్లోని సభ్యులు ఉమ్మడి కార్యాచరణలో పాల్గొంటారు. సాధారణంగా ఈ బృందాల పరిధి నిర్దిష్ట ప్రాంతాలకు పరిమితమై ఉంటుంది. అందువల్ల ఈ నిర్దిష్ట ప్రాంతానికి పరిధికి లోబడిన బృందాలను విస్తృతపర్చటమే సిబిఓ ఏర్పాటు లక్ష్యం. సంఘ నిర్మాణ సంస్థ (సిబిఓ) అంటే స్పష్టమైన నిర్వచనం ఏమీ లేదు. ఇటువంటి సంస్థలో సభ్యత్వం, కార్యకలాపాల స్వభావం, పరిధి ఓబృం

దం పరిధికంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో సాధ్యమైనన్ని ఎక్కువ గ్రూపులు ఏర్పాటు, నిర్వహణ, నియంత్రిత బృంద సభ్యుల ద్వారా నిర్వహించబడే కార్యకలాపాలు నాణ్యతతో ఉంటాయి. ఎందుకంటే ఈ బృందాల్లోని సభ్యులు, నాయకత్వ స్థానాల్లో ఉండేవాళ్లు స్థానిక సమాజ ప్రత్యేకతల గురించి పూర్తి అవగాహన కలిగినవారై ఉంటారు.

## కాల వ్యవధి:

సాధారణంగా ఇటువంటి బృందాలు ఏర్పాటు చేసి పని చేయటం మొదలయ్యాక కనీస ఫలితాలు సాధించటానికి కనీసం ఏడాది పడుతుంది.

### సమ్మిళిత బృందాలు, సంఘ నిర్మాణ సంస్థలు




## ముందుకెళ్లటం ఎలా?

- బృందం ఏర్పాటు, మేధోమధనం, నిబంధనల ఏర్పాటు, పని, వాయిదాల ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చు.
- ఏర్పాటు : సంఘ సభ్యులతో సన్నిహితంగా మెలగటం, ప్రశ్నించటం, బృందానికి ఓ గుర్తింపు తేవటం, పరిమితంగానే అయినా అంగీకారానికి రావటం – నిర్దిష్ట సమన్వయం, మార్గదర్శకత్వం
- మేధోమధనం : ప్రతిఘటన, భాగస్వామ్యం లేకపోవటం, అధికారం కోసం పోరాటం, పోటీలు, ఘర్షణలు, బృంద నిబంధనల గురించి చర్చలు, భిన్నాభిప్రాయాలను గుర్తించటం – భిన్నాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవటంలో నాయకత్వానికి శిక్షణనివ్వాలి.
- నిబంధనలు రూపొందించటం : ఉద్విగ్నతలు తగ్గించటం, పున:సంప్రదింపులు, ఒప్పందం, ఏకాభిప్రాయం సాధన, స్పష్టమైన బాధ్యతలు, సమగ్రతను అభివృద్ధి చేయటం, బృంద ప్రయత్నాల ప్రాధాన్యతను గుర్తించటం, నేర్చుకునేందుకు అవకాశం కల్పించటం, దిగువ స్థాయి నుండి ప్రజాభిప్రాయం తెలుసుకునే మార్గాలు ఏర్పాటు చేసుకోవటం, చిన్న చిన్న చొరవలకు అవకాశం ఇవ్వటం, బృంద సభ్యుల ఉమ్మడి శక్తి సామర్థ్యాలను వినియోగించటం –అవకాశం కల్పించటం, మార్గదర్శకత్వం వహించటం కావాలి.
- ప్రదర్శన : బృంద సభ్యుల మధ్య సత్సంబంధాలు, లక్ష్యం గురించిన స్పష్టత, ఫలితాల దిశగా ప్రయాణం, బృందంగా పని చేయటంలో సాఫల్యత – బాధ్యతలు కేటాయించటం, పెద్దగా జోక్యం చేసుకోకుండానే పని జరిగేలా చూడటం, పర్యవేక్షణ చేయాలి.

- వాయిదా : (తాత్కాలికంగా విరామం తీసుకోవటం, రెట్టించిన ఉత్సాహంతో ముందడుగు వేయట) నిర్దిష్టత, లక్ష్యాలు చేరుకోవటం, పంచుకోవటం, నేర్చుకోవటం, కథనాలు రూపొందించటం, గుర్తింపు పొందే అవకాశాలు పరిశీలించటం – విరామం తీసుకోవాలి, బాధ్యతలు పంచుకోవాలి, పునరుత్సాహంతో పని చేయాలి.
- పిల్లలు, మహిళలు, యువత, పురుషులను సమీకరించి వారి కథనాలను, స్ఫూర్తిదాయకమైన వ్యక్తిత్వాలు, ఆయా సమూహాల్లో మంచి సందర్భాలను గుర్తు చేసుకోవటం, వారి వారి అనుభవాలు పంచుకోవటం, సంఘ సభ్యుల మధ్య ఐక్యత గురించిన ప్రాధాన్యతను తెలియచెప్పే సందర్భాలను చర్చకు పెట్టడం.
- సారూప్య ప్రయోజనాలు కలిగిన వ్యక్తులతో బృందాలు ఏర్పాటయ్యేలా ప్రోత్సహించటం. సహజంగా అటువంటి వాళ్లు వాళ్ల సమకాలీకులు, తోటి వయసు వాళ్లు, సొంత ప్రాంతం వారితో కలవటానికి సిద్ధపడతారు.
- పిల్లలు, మహిళలతో అటువంటి బృందాలు ఏర్పాటు చేయటం తేలికగా ఉంటుంది. తగినంత సమయం కేటాయించటానికి వీళ్లు సిద్ధపడతారు. అయితే యువతను పూర్తిగా విస్మరించాల్సిన పనిలేదు.
- కులం, మతం, స్థానికత వంటి విషయాల్లో మిశ్రమ స్వభావం కలిగిన బృందాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.
- బృందంలో ఎవరెవరు ఉండాలి, బృందం లక్ష్యాలు ఏమిటి, నాయకులు ఎవరు అన్నది నిర్ణయించుకునే అవకాశం ఆయా సంఘ సభ్యులకే వదిలిపెట్టాలి.
- భద్రతా సంబంధమైన అవగాహన కలిగించేందుకు, సామాజిక సంబంధాలు పెంపొందించేందుకు వీలుగా బృంద సభ్యుల మధ్య ఆటలు, పోటీలు నిర్వహించటం
- అటువంటి క్రీడలు, పోటీలు సభ్యుల మధ్య అవగాహన పెంచేందుకు వీలుగా అర్థవంతంగా ఉన్నాయని, ఉపయోగపకరంగా ఉన్నాయని భావించే విధంగా ఉండాలి.
- అందరూ భాస్వామ్యం వహించేలా ప్రోత్సహించటం, భిన్నాభిప్రాయాలు వచ్చినప్పుడు సామరస్యంగా వ్యవహరించేలా నాయకత్వానికి శిక్షణనివ్వటం,
- భిన్నాభిప్రాయాలను అంగీకరించి స్వాగతించేలా సభ్యులకు తర్ఫీదునివ్వడం
- సమగ్రతను పెంపొందించేలా బాధ్యతలు, పాత్రలు కేటాయించటం
- ఆయా బృంద సభ్యుల ఆసక్తికనుగుణంగా చిన్న చిన్న బృందాలు ఏర్పాటు చేసి ఆచరణ సాధ్యమైన కార్యకలాపాలు రూపొందించటం. స్వయం సహాయక బృందాలు, పిల్లల పార్లమెంట్, యువ శాంతి రాయబారులు, పర్యావరణ సంబంధిత బృందాలు ఏర్పాటు
- కేటాయించిన పనులు పూర్తి చేసేలా చూడటం, పూర్తి చేసిన వారికి అభినందనలు తెలపడం, విజయాలను గుర్తించి ప్రశంసించటం
- ఇబ్బందులకు గురైనప్పటికీ ఇచ్చిన కర్తవ్యాలు నెరవేర్చేందుకు అవకాశమివ్వటం
- వివిధ బృందాల నాయకులుతో గానీ, గ్రామ పెద్దలతోగానీ, లేదా మొత్తం గ్రామం కలిసి గ్రామసభలాగా విశాలమైన సంఘ నిర్మాణ సంస్థలను ఏర్పాటు చేయాలి.
- ఈ సంఘ నిర్మాణ సంస్థలు సభ్యులతో క్షేత్రస్థాయిలో కలిసిపోయేవిగా ఉండాలి



- తాగు నీరు, పారిశుద్ధ్యం, రహదార్లు, ప్రజాపంపిణీ వ్యవస్థను మెరుగుపర్చటం, ఆరోగ్యం, ప్రజాపనులు వంటి ఉమ్మడి ప్రయోజనాల కల్పన, మెరుగుపర్చటం దిశగా కృషి చేసే సంఘ నిర్మాణ సంస్థలను అభినందించటం
- -------------------------------------------- ( అదనంగా మీ దృష్టికి వచ్చినవేమైనా ఉంటే వాటిని జోడించండి)

## ఉపయోగపడే చిట్కాలు:

- ప్రతి బృందానికి ఓ పేరు ఉండాలి. ఎందుకంటే ఆ పేర్లే బృందాలకు స్ఫూర్తిదాయకంగా ఉంటాయి.
- నాయకత్వస్థానాల్లో ఉన్న వాళ్లను తరచూ మార్చడం ద్వారా చాలామందికి అవకాశం కల్పించేందుకు ప్రోత్సహించాలి. కేవలం చదువుకున్న వాళ్లు మాత్రమే నాయకులుగా ఉండాల్సిన పనిలేదు. నిబద్ధత, ఆసక్తి కలిగిన వాళ్లెవరైనా నాయకులుగా ఉండొచ్చు.
- సున్నితమైన నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకునే నైపుణ్యాలు అభివృద్ధి చేసుకునే అవకాశం సభ్యులకు కలిగించాలి.

- సభ్యులు ఉమ్మడిగా చర్చించి కార్యకలాపాలు రూపొందించుకునేందుకు అవకాశం ఇవ్వాలి. చిన్న చిన్న కార్యక్రమాలు రూపొందించి జయప్రదంగా నిర్వహించేలా ప్రోత్సహించాలి.
- అభినందనలు, మార్గదర్శక సూత్రాలు రూపొందించటం, శిక్షణ, మధ్యవర్తిత్వం నెరపటం వంటి వ్యూహాలు రూపొందించాలి.
- ఆటల పోటీలు నిర్వహించటంలో సృజనాత్మకంగా, క్రియాశీలకంగానూ ఉండాలి. ఉత్ప్రేరక సమావేశాలు నిర్వహించాలి. ఏ వయసుకు తగ్గ ఆటల పోటీలు ఆ వయసు వాళ్లకు నిర్వహించాలి.
- ప్రతి దశ నుండి మరో దశకు ముందుకెళ్లటానికి తీసుకోవాల్సిన చర్యల గురించి మిగిలిన బృంద సభ్యులు తమ తమ అభిప్రాయాలు స్వేచ్ఛగా వ్యక్తం చేసేలా ప్రోత్సహించాలి.
- భిన్నాభిప్రాయాలు, వైరుధ్యాలు వచ్చినప్పుడు సంయమనంతో జాగ్రత్తగా వ్యవహరించాలి.
- ఆచరణాత్మక అనుభవాలు, స్థానిక ప్రజల పరిజ్ఞానాన్ని క్రోడీకరించడంపై కేంద్రీకరించాలి.
- -------------- (ఇంకా మీ దృష్టికి వచ్చిన విషయాలు ఏమన్నా ఉంటే జోడించాలి)

## తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- బృందాన్ని ప్రోత్సహించేవారు తమ శక్తి సామర్థ్యాలు నైపుణ్యాలు పెంపొందించుకునే వేదికగా మార్చకూడదు.
- మిగిలిన బృంద సభ్యులంతా అమాయకులు, ఏమీ తెలియని వాళ్లు అన్న విధంగా వ్యవహరించకూడదు.
- సభ్యుల నుండి పొరపాట్లు జరిగితే ఈసడించుకోకూడదు. గేలి చేయకూడదు.
- ప్రతిపాదనలు, ప్రణాళికలు రూపొందించే క్రమంలో భిన్నాభిప్రాయాలపై చర్చకు అవకాశం ఇవ్వాలి. కానీ అంతిమంగా ఉమ్మడి నిర్ణయం ఉండాలి.
- సభ్యులకు అవగాహన లేకపోవటానికి వాళ్ల సామాజిక నేపథ్యమో, మత విశ్వాసాలో కారణమని నిర్ధారించకూడదు.
- కులం, మతం, ప్రాంతం ఆధారంగా సమీకరించటం తేలిక. అటువంటి తొందరపాటు చర్యలకు పాల్పడకూడదు.
- ఏ బృందాన్నైనా బలవంతంగా కలుపుకోవటానికి ప్రయత్నం చేయకూడదు. మనం చేసే పనిని బట్టే మిగిలిన వాళ్లు ప్రభావితమవుతారు.
- --------------(ఇంకా మీ దృష్టికి వచ్చిన విషయాలు ఏమన్నా ఉంటే జోడించాలి

## సూచికలు:

1. ఎన్ని యువజన బృందాలు, ఎన్ని మహిళా బృందాలు, ఎన్ని బాల బృందాలు క్రమం తప్పకుండా సమావేశమవుతున్నాయి? ఎన్ని సార్లు సమావేశమవుతున్నాయి?
2. వృత్తి ఆధారిత బృందాలు ఎన్ని ఏర్పాటు చేశాము?

3. నాయకత్వ లక్షణాలు కలిగిన వాళ్లను ఎంతమందిని గుర్తించాము?
4. ఎన్ని బృందాల్లో వివిధ కులాలు, మతాలకు చెందిన వాళ్లు నాయకులుగా ఉన్నారు.
5. కులమతాలకతీతంగా ఎన్ని బృందాలు ఐక్యంగా పని చేస్తున్నాయి?
6. ఎంతశాతం మంది నాయకులు నిబద్ధతతో, పట్టుదలతో పని చేస్తున్నారు?
7. ఇలా ఐక్యంగావటం వలన ప్రయోజనం ఉందని ఎంతమంది భావిస్తున్నారు?
8. ఎన్ని బృందాలు సమిష్టి కార్యక్రమాలకు చొరవ చూపాయి?
9. ఎన్ని బృందాల్లో నాయకత్వం క్రమం తప్పకుండా మారుతూ ఉంది?
10. ఎన్ని సంఘ నిర్మాణ సంస్థలు ఏర్పాటయ్యాయి?
11. --------------(ఇంకా మీ దృష్టికి వచ్చిన విషయాలు ఏమన్నా ఉంటే జోడించాలి)

| మహిళా సంఘాలు ఏర్పాటు, పనితీరు గురించి తెలుసుకొనుట | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | ఏర్పాటైన గ్రూపులు | సభ్యులు | హాజరు శాతం | చర్చించిన సమస్యలు | నిర్ణయించిన కార్యక్రమాలు | పూర్తి చేసిన కార్యక్రమాలు | భిన్నాభిప్రాయాలు | దళిత, ఆదివాసీ తరగతుల నుండి వచ్చిన నాయకుల సంఖ్య | రిమార్కులు |
| మొదటి నెల | | | | | | | | | |
| రెండో నెల | | | | | | | | | |
| మూడో నెల | | | | | | | | | |
| నాల్గో నెల | | | | | | | | | |
| ఐదో నెల | | | | | | | | | |

## పునర్విచారణ, అనుభవాలు పంచుకోవటానికి ఉపకరించే ప్రశ్నలు

1. మహిళలు, యువత, పిల్లల్లో ఎవరు బృందాల ఏర్పాటుకు ఎక్కువ ఆసక్తి చూపించారు? ఎవరు విముఖత చూపించారు? ఎందువలన?
2. బృందం ఏర్పాటులో ఎక్కువమందికి నచ్చిన అంశం ఏమిటి? ఐక్యం కావటానికి గల కారణాలేమిటన్నది చెప్పారా?
3. వేర్వేరు, కులాలు, మతాలు, భాషలకు చెందిన వారిని ఏకం చేయటంలో ఉన్న సాధ్యా సాధ్యాలు ఏమిటి? వీరందరి మధ్య పరస్పర ఆమోదం ఉందా? వైరుధ్యాలున్నాయా? అవరోధాలు ఉంటే వాటిని అధిగమించటానికి సభ్యులు ఎలా ప్రయత్నం చేశారు?

4. సమావేశాలు ఆసక్తిగానూ, ఉపయోగకరంగానూ ఉన్నాయని సభ్యులు భావిస్తున్నారా?
5. బృంద సభ్యులు వ్యక్తం చేసిన ఇబ్బందులు, సమస్యలు ఏమిటి?
6. ఉమ్మడి కార్యక్రమాలు రూపొందించటంలోనూ, వాటిని నిర్వహించటంలోనూ సభ్యుల పాత్ర?
7. నాయకత్వం మార్చటాన్ని సభ్యులు హర్షిస్తున్నారా? లాభనష్టాలు ఏమిటి?
8. --------------(ఇంకా మీ దృష్టికి వచ్చిన విషయాలు ఏమన్నా ఉంటే జోడించాలి

## వికలాంగులతో స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేయటం – దాని ప్రభావం


ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ జిల్లాలో ఓ గ్రామంలో నివసించే వ్యక్తి జితేంద్ర. డిగ్రీ చదవాలన్నది అతని కోరిక. ఓ రోజు వికాలంగులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందంలో అతను తన కోరికను చర్చకు పెట్టాడు. బెంగుళూరు చెందిన కమ్యూనిటీ ఆధారిత పునరావాస కేంద్రం సహాయంతో ఆర్థిక సహాయం పొందిన జితేంద్ర 2016లో కంప్యూటర్ అప్లికేషన్స్‌లో డిప్లొమా పూర్తి చేశాడు. తాను సభ్యునిగా ఉన్న స్వయం సహాయక బృందం నుండి రుణం తీసుకుని 2017 లో బిఎడ్ పూర్తి చేశాడు.

ఇప్పటి వరకు మరుదొడ్లు నిర్మించుకోవటానికి 75 మంది వికలాంగులు ప్రభుత్వ సహాయం పొందటానికి, 10 మందికి వికాలంగుల పించను పొందటానికి, 40 మంది వికలాంగుల ధృవీకరణ పత్రాలు పొందటానికి సహకరించాడు. మరో 15మందికి గాను రాయితీతో కూడిన రైల్వే ప్రయాణానికి దరఖాస్తులు సమర్పించాడు. 2017 అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం రోజున ఉడాన్ కార్యక్రమంలో మంచి వ్యాఖ్యాతగా అతనికి అవార్డు వచ్చింది.

అదేవిధంగా కొలకత్తాకు చెందిన తంగ్ర అనే వ్యక్తి "ఇప్పుడు సిబ్బంది వచ్చినా లేకున్నా నేను సమర్ధవంతంగా సమావేశం నిర్వహించగలుగుతున్నాను. నేనేమిటో నాకు తెలుసు. సమావేశంలో నా అభిప్రాయాలు స్పష్టంగా వ్యక్తం చేయగలుగుతున్నాను. నన్ను ఇతరులు గౌరవంగా చూస్తున్నారు. నేనెక్కడికి వెళ్తున్నానో, నాకు ఏమి కావాలో నాకు తెలుసు." అన్నారు.

అధ్యాయం 5

# నాయకత్వం, విజ్ఞానాభివృద్ధి, విమర్శనాత్మక చైతన్యం అభివృద్ధి చేయటం



# నాయకత్వం, విజ్ఞానాభివృద్ధి, విమర్శనాత్మక చైతన్యం అభివృద్ధి చేయటం

## లక్ష్యం

కుటుంబం, వ్యక్తులు, సంఘం, సమాజం పరిధుల్లో ఆత్మ పరిశీలన చేసుకోవటం ద్వారా బృందాలకు మార్గదర్శకత్వం వహించేందుకు కావల్సిన విధి విధానాలు రూపొందించటం ఈ అధ్యాయం లక్ష్యం. బృందాలకు సంబంధించినంతవరకు ఓ నిముషం ఆగి ఆయా బృందాల సంక్లిష్ట నేపథ్యాల గురించి వాస్తవికత ఆధారంగా అంచనా వేయాలి. ఈ పద్ధతి ద్వారా బృందాలు ఉపయుక్తమైన విషయాలను స్వాగతిస్తాయి. ఇప్పటివరకూ జీవితంలో అనివార్యమైన శాశ్వతమైన విషయిరూలుగా భావిస్తూ వచ్చిన విషయాలను ప్రశ్నిస్తారు. ఏమిటి, ఎందుకు, ఎలా అని ప్రశ్నించే సామర్థ్యం పెరగటమే ఈ దశలో కీలకమైన ముందడుగు. ఓ మనిషి మనిషిగా ఉండాలంటే ఏమి చేయాలి, సంఘ ఐక్యతను పెంచటానికి ఎటువంటి నాయకత్వం కావాలి అన్న విషయాలకు సంబంధించి అవగాహన పెంచుకోగలిగిన నాయకత్వాన్ని ఎంపిక చేసుకోగలిగేలా బృంద సభ్యులకు వెసులుబాటు కల్పించబడుతుంది. రోజూ సమావేశానికి హాజరయ్యేవారు ఏమి జరుగుతుందో ప్రశ్నించుకోవటం కాదు. అలా ఎందుకు జరుగుతుందో ప్రశ్నించటం నేర్చుకోవాలి. సామాజికీకరణ క్రమం గురించి మౌలిక అవగాహన కల్పించాలి. వాస్తవిక పరిస్థితుల పట్ల అవగాహన కల్పించాలి. మారుతున్న కుటుంబాల పాత్ర, సంఘం పాత్ర, సమాజం పాత్ర గురించిన అవగాహన కల్పించాలి.

ఈ దశలో కార్యకలాపాల పరిధి, నేర్చుకునే విషయాలు, వ్యక్తిగత సామర్థ్యాలు, సంఘ చైతన్యం పెంపొం దించుకోవటం వంటి అనేక ఫలితాలు సాధిస్తాము. ఈ క్రమంలో ప్రజలు పౌర హక్కులు, విమర్శనాత్మక సామర్థ్యాల గురించిన అవగాహన పెంచుకుంటారు.

## కాల వ్యవధి

ఈ దశ చాలా సంక్లిష్టమైనది. పెద్దఎత్తున స్వయం చైతన్యం, స్వయం విశ్లేషణ అవసరం. సమగ్రమైన సంఘ బృందాలు ఏర్పాటు, పని చేయించటం అనే మూడో దశలో జరిగే పనులన్నీ ఈ దశతో కలిసి ఉంటాయి. ఇటువంటి బృందాలు ఏర్పాటుకు సంఘ సభ్యులే ముందుకు రావాలి తప్ప బయటి వ్యక్తులు జోక్య, ప్రమేయం ఉండకూడదు. మూడో దశ, నాల్గో దశ కార్యకలాపాలు కలిసి షుమారు రెండున్నర ఏళ్ల కాల వ్యవధి అవసరమవుతుంది.



## పురోగమన మార్గాలు

- ముందుగా వ్యక్తులు తమ గురించి తాము తెలుసుకునేందుకు ఆత్మ పరిశీలన చేసుకోవాలి.
- సభ్యులు తమ గురించి తాము ఎలా పరిచయం చేసుకుంటారు, వారి బలా బలాలేమిటి, వారికున్న భయాలేమిటి, అభద్రతేమిటి, వారి ఆశలు, కలలు ఏమిటి, వాటిని ఎలా కాపాడుకోవాలి అన్న అంశాల గురించి చర్చించాలి.
- ప్రతికూల పరిస్థితులను అధిగమించి సమాజంలో గుర్తింపు గౌరవం పొందిన వ్యక్తుల జీవితాల గురించి కథనాలు, వీడియోలు ప్రదర్శించాలి. విజయం సాధించటానికి ఎదరయ్యే ఆటంకాల గురించి అవగాహన కల్పించాలి.
- వ్యక్తిగత అభివృద్ధికి గల అవకాశాలన్నింటినీ బృంద సభ్యులకు పరిచయం చేయాలి. ప్రతికూల పరిస్థితుల్లో సైతం ముందడుగు వేయటానికి ఉన్న అవకాశాలను ఎలా గుర్తించాలో పరిచయం చేయాలి.
- కుటుంబం, స్త్రీ పురుషుల పాత్రల గురించి లోతైన చర్చ జరపాలి.
- మారుతున్న కుటుంబ వ్యవస్థ లాభ నష్టాలు గురించి చర్చించాలి.
- కుటుంబ సభ్యుల మధ్య (స్త్రీ పురుషులు, సంపాదించే వారు, సంపాదించని వారు, బాల బాలికలు, వికలాంగులు, బుద్ధి మాంద్యం కలిగిన వారు, వృద్ధులు) సహజంగా అమలు జరిగే వివక్ష గురించి, వివక్ష మూలాల గురించి అవగాహన కల్పించాలి.
- స్త్రీ పురుషుల పాత్ర గురించి సాంప్రదాయక అవగాహన మీద భిన్నాభిప్రాయాలు, అవగాహనలు చర్చకు పెట్టాలి. ఇటువంటి వివక్ష అర్థవంతమైనదేనని సభ్యులు భావిస్తున్నారా లేదా అని చర్చించాలి. ఇటువంటి వివక్షను మార్చటానికి అవకాశాలు చర్చకు పెట్టాలి.
- తదుపరి దశలో సంఘం, సమాజం గురించి చర్చించాలి.
- బలహీనతలు, నిరాకరణ, వివక్ష, వెలి వంటి అనుభవాల గురించి చర్చించాలి. కొందరు మాత్రమే బలహీనులుగా ఎందుకు ఉంటారో, ఘర్షణ వాతావరణానికి దూరంగా ఎందుకు ఉంటారో చర్చించాలి.
- ఎంపిక చేసిన సంఘంలో బలహీనులుగా ఉన్న వాళ్ల గురించి చర్చించాలి. వారి పరిస్థితిని మెరుగు పర్చే అవకాశాలు గురించి చర్చకు పెట్టాలి.
- విద్య, వృత్తి పరమైన సమస్యలు, వైద్యం, నీటి సరఫరా, పారిశుద్ధ్యం, ఎన్నికైన ప్రజా ప్రతినిధుల పాత్ర, ఉపాధి అవకాశాలు వంటి విషయాల్లో అవసరానికి తగ్గట్లుగా ఉన్నవి, లేనివి చర్చకు పెట్టాలి.
- వ్యక్తిగత నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాల అభివృద్ధికి ప్రత్యేక సలహాలు, సూచనలు ఇచ్చే సమావేశాలు, వర్క్‌షాపులు నిర్వహించాలి. బృందం ఏర్పాటు, లక్ష్యం, కుటుంబ జీవనం, సామాజిక సంబంధాలు, సామాజిక సాంస్కృతిక విశ్లేషణల, స్త్రీపురుష వ్యత్యాసాల గురించిన విశ్లేషణ, సామాజిక రాజకీయ పరిపాలన పరమైన వ్యవస్థల గురించిన చర్చల ద్వారా అభివృద్ధి గురించిన అవగాహనలు పెంపొందించాలి.

- రాజ్యాంగ సంబంధ విషయాలు, చట్టపరమైన మౌలిక విషయాలు, మానవహక్కులు, పౌర, రాజకీయ, సామాజిక ఆర్థిక హక్కులు, వ్యక్తిగౌరవాలు గురించి చర్చ పెట్టాలి. తమ హక్కులు భద్రంగా ఉన్నాయా లేదా అన్న విషయం కూడా చర్చకు పెట్టాలి.
- .......... (మీ దృష్టికి వచ్చిన ఇతర అంశాలు జోడించాలి)

## ఉపయోగపడే సూచనలు

- సభ్యుల గురించి జరిపే చర్చలు వారి ఆత్మస్థైర్యం పెంపొందేలా ఉండాలి. కొత్త వాళ్లను కలవటానికి సభ్యుల్లో ఉండే బెరుకు తొలగించాలి.
- సృజనాత్మక మెళుకువలు ఉపయోగించాలి. కేవలం బృందం నాయకులకు మాత్రమే వర్తించే విషయాలు కావు. మనసు పెట్టాలి. భావోద్వేగాలు, మనోభావాలు వెల్లడించాలి. చిన్న చిన్న నాటికలు ప్రదర్శించేలా, ఆచరణను ప్రేరేపించేలా వీడియోలు ప్రదర్శించాలి.
- సమాజంలో నిపుణులను తమ అనుభవాలు వివరించేందుకు ఆహ్వానించాలి. వేర్వేరు అంశాలపై వేర్వేరు అనుభవజ్ఞుల అనుభవాలు సభ్యులతో పంచుకోవాలి.
- సమాజంలోని వివిధ సభ్యుల మధ్య ఉన్న సామాజిక అంతరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి.
- సభ్యుల జీవితానుభవాలు చర్చకు తేవాలి. ఆయా అనుభవాలు చర్చకు వచ్చినప్పుడు సభ్యులు భావోద్వేగాలు గమనించాలి.
- ఈ విషయం మీరే చెప్పారా అని అడుగుతూ మెరుగైన బృంద నాయకత్వాన్ని గుర్తించాలి.
- పరధ్యానంగా ఉండేవాళ్లను, చర్చను పక్కదారిపట్టించేవాళ్లను, లక్ష్యానికి భిన్నంగా వ్యవహరించేవాళ్లను గుర్తించాలి. వాళ్లతో బహిరంగంగా ఘర్షణ పడకూడదు. వ్యక్తిగతంగా తప్పొప్పులు విడమర్చి చెప్పాలి.
- సమాజంలో పరిస్థితులు అలా ఎందుకున్నాయో అర్థమయ్యేలా చెప్పటంపై కేంద్రీకరించాలి.
- ......................................................(మీ దృష్టికి వచ్చిన ఇతర అంశాలను జోడించాలి)

## ఉపయుక్త హెచ్చరికలు

- ఎవరి పక్షమూ వహించరాదు. తీర్పులు ఇచ్చేందుకు పూనుకోరాదు. సమస్యలపై లోతైన అవగాహన కలిగించేందుకు ప్రయత్నం చేయాలి.
- భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణను అణచివేయకూడదు.
- చర్చలు తీవ్రమైన వ్యతిరేకత పెంచే స్థాయికి వెళ్లనివ్వకూడదు. అటువంటి పరిస్థితి వచ్చినప్పుడు సభ్యులు చర్చను కొంతకాలం వాయిదా వేయాలి.
- చర్చకు పెట్టిన ప్రతి అంశాన్నీ సభ్యులు అంగీకరించాల్సిన అవరం లేదు. విబేధించవచ్చు.
- సంఘ నిర్మాణం, పనిని నియంత్రించే పాత్ర పోషించాలి. మనదగ్గర విషయపరిజ్ఞానం ఉందికదా అని మిగిలిన వాళ్లపై రుద్దకూడదు.

- కొంతమంది సీనియర్ నాయకులు చర్చను స్వంతం చేసుకోకుండా జాగ్రత్త వహించాలి.
- అనేక ఆలోచనలు ముందుకు తెచ్చి సభ్యులపై ఒత్తిడి పెంచరాదు.
- చేయాల్సిన పనులు, లేదా ఫిర్యాదులు పోగుచేస్తూ వెళ్లకూడదు.
- ...................................(ఇతర అంశాలు మీ దృష్టిలో ఉంటే వాటిని కూడా జోడించాలి)

## సూచికలు:

1. ఎంతమంది సభ్యులు గతం కంటే మెరుగైన ఆత్మ విశ్వాసంతో ఉన్నారు?
2. తమ గురించి, సంఘం గురించి ఎంతమంది లోతైన అవగాహన పెంచుకున్నారు?
3. ఎంత శాతం మంది సభ్యులు తమ అభిప్రాయాలను బిడియపడకుండా వ్యక్తం చేయగలుగుతున్నారు?
4. కుటుంబ సభ్యుల పాత్ర, స్థానం గురించి ఎంత మంది సభ్యులు తమ అభిప్రాయాలు మార్చుకున్నారు?
5. సంఘంలో ఎంతమంది బలహీనులైన సభ్యులున్నారు?
6. సంఘంలో నిర్లక్ష్యానికి గురైన సమస్యలను ఎన్ని బృందాలు గుర్తించాయి?
7. తమ జీవితాల నాణ్యత పెంచుకోవటానికి ఏదోఒకటి చేయాలన్న కాంక్ష ఎంతమందికి కలిగింది?
8. సంఘ నిర్మాణ సంస్థలు, సమాజంలో వాటి నాయకత్వ పాత్ర గురించి ప్రాధాన్యత గురించి ఎంతమంది అవగాహన మెరుగుపర్చుకున్నారు?
9. భిన్న కులాలు, మతాలకు చెందిన సభ్యులతో ఉమ్మడిగా బృందాలు ఏర్పాటు చేయటం మెరుగైనదని ఎంతమంది అభిప్రాయపడుతున్నారు?
10. ...........................................( ఇతర అంశాలు జోడించండి)

## ఆత్మపరిశీలన, విశ్లేషణ

| వ.సం. | సభ్యుల మధ్య వివక్ష/బలహీనత/అసమానతలు | | | | సభ్యులు ఏమనుకుంటున్నారు |
|---|---|---|---|---|---|
| | కులం | మతం | లింగం | వైకల్యం | |
| మహిళలు | | | | | |
| యువతులు | | | | | |
| యువకులు | | | | | |
| పిల్లలు | | | | | |
| పురుషులు | | | | | |
| సంఘనిర్మాణ సంస్థలు | | | | | |



## విషయాల వ్యక్తీకరణ

| వ.సం. | విషయాల వ్యక్తీకరణ | | |
|---|---|---|---|
| | వ్యక్తిగత సమస్యలు | ఉమ్మడి సమస్యలు | సభ్యులు వ్యక్తీకరించటానికి ఇబ్బంది పడే సమస్యలు |
| మహిళలు | | | |
| యువతులు | | | |
| యువకులు | | | |
| పిల్లలు | | | |
| పురుషులు | | | |
| సంఘనిర్మాణ సంస్థలు | | | |

## ప్రశ్నలు, మదింపు:

1. బిడియపడుతున్న సభ్యులు, వారి సామాజిక స్థాయిల మధ్య ఏమైనా సంబంధం ఉందని భావిస్తున్నారా?
2. సభ్యులందరూ పాల్గొనేలా చేయటానికి మీరు అనుసరించే వ్యూహం ఏమిటి?

3. సభ్యులు వారి చుట్టూ ఉన్న విషయాలను విమర్శనాత్మకంగా చూడటంలో సభ్యులకు ఏమైనా అవాంతరాలు ఎదురవుతున్నాయని భావిస్తున్నారా?
4. బృందం, సభ్యుల నాయకత్వ స్థాయిని పెంచటానికి ఉపకరించే అంశాలు ఏమిటి? సదరు అంశాలుఈ దిశగా ఎలా పని చేస్తాయి?
5. వివిధ అంశాల మీద సభ్యులకు సమాచారం ఎలా అందిస్తున్నారు? నిస్సహాయతను, కోపాన్ని వ్యక్తం చేస్తున్నారా లేక పరిస్థితులను మార్చాలని కోరుకుంటున్నారా?
6. క్రమం తప్పకుండా సమావేశాలు జరగటం మొదలయ్యాక బృందం సభ్యులు ఏమంటున్నారు?
7. మార్పుగురించిన వ్యాఖ్యానాల్లో గుర్తించదగినవి ఏమిటి?
8. ..........................................(మీ అనుభవంలోకి వచ్చిన కొత్త అంశాలు జోడించండి)

## అమ్మాయిలను అక్రమంగా తరలించే ముఠా నుండి మా చెల్లిని రక్షించుకున్నాను

బాల బృందంలో సభ్యురాలైన 13 ఏళ్ల నఫీసా ఖాటూన్ తన అనుభవాలను ఇలా వెల్లడించారు.

మా నాన్న రఫిక్ అనే వ్యక్తితో ఘర్షణ పడ్డాడు. ఈ గొడవతో రైల్వే పట్టాలకవతల నీళ్లు తేవటానికి వెళ్లిన మా 16 ఏళ్ల అక్కను రఫిక్ అపహరించాడు. ఆమెకు స్పృహ తప్పేలా చేశారు. బుర్ఖా కప్పి ఉత్తరప్రదేశ్ తీసుకెళ్లి మూడు లక్షలకు అమ్మేశారు. ఓ బార్ యజమానులు చిన్న చిన్న బట్టలు వేసి పదిమంది ముందూ నాట్యమాడేలా మా అక్కను హింసించారు. సిగరెట్లతో కాల్చారు. మరోవైపు మా అక్క ఎవరితోనే లేచిపోయిందని సంఘ సభ్యులను నమ్మించటానికి రఫిక్ ప్రయత్నం చేశాడు. స్థానిక పోలీసులు ఫిర్యాదు తీసుకోవటానికి సిద్ధం కాలేదు. పిల్లల సహాయ సేవా కేంద్రం (1098)కి ఫోన్ చేసి సహాయం అడగొచ్చని మా అమ్మతో చెప్పాను. బాల బృందం సమావేశంలో ఈ విషయం తెలుసుకున్నాను. మా అమ్మ ధైర్యంగా ఆ నంబరుకు ఫోన్ చేసి మాట్లాడింది. వెంటనే కొందరు వ్యక్తులు వచ్చిన పోలీసు ఫిర్యాదు రిజిష్టర్ చేయించారు. ఈలోగా మా అక్క ఎలాగోలా ఓ ఫోన్ చిక్కించుకుని ఆమెను ఎవరు అపహరించారో పోలీసులకు చెప్పింది. బాలల సహాయ సేవా కేంద్రం, స్థానిక పోలీసులు మా అక్క ఉన్న చోటు ఆచూకి కనుకున్నారు. మా ఊరుకు షుమారు 800 కిలోమీటర్ల దూరంలో ఉంది. స్థానిక పోలీసులు ఉత్తరప్రదేశ్ పోలీసులకు ఫోన్ చేశారు. అందరూ కలిసి మా అక్క ఉన్న చోటు కనిపెట్టారు. భద్రంగా ఇంటికి చేర్చారు. మా అక్క వాంగ్మూలం ఇచ్చిన తర్వాత అపహరణకర్తను జైల్లో పెట్టారు.

అధ్యాయం 6

# సామాజిక సమస్యలు గుర్తించటం ప్రాధాన్యతలు ఎంచుకోవటం



# సామాజిక సమస్యలు గుర్తించటం ప్రాధాన్యతలు ఎంచుకోవటం

## లక్ష్యం

సామాజిక సమస్యలు అంచనా వేయటమే భవిష్యత్ సంఘ నిర్మాణానికి పునాది. సామాజిక సమస్యల అంచనా అంటే ఏ పరిస్థితులున్నాయి, వేటిని మార్చాలి, సంఘ అభివృద్ధికి అక్కరకొచ్చే వనరులు ఎలా వినియోగించాలి వంటివాటిని అంచనా వేయటం. ఓ బృందం గానీ, వ్యక్తి గానీ, మొత్తం సమాజం గానీ సమస్యగా భావించవచ్చు. ఆహారం, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి నిర్దిష్ట సమస్యలు కావచ్చు లేదా కులాలు, మతాలు మధ్య సామరస్యవాతావరణానికి సంబంధించిన సార్వత్రిక సమస్యలు కావచ్చు. వీటిని పరిష్కరించటానికి కావల్సిన వనరులు మనుషులు కావచ్చు. సంస్థలు కావచ్చు. భవనాలు కావచ్చు. ఉమ్మడి వనరులు కావచ్చు. పరిశ్రమ నిర్వాహకులు కావచ్చు. దాతృత్వం ప్రదర్శించే పెద్దమనుషులు కావచ్చు. అందరి ప్రయత్నం సంఘం యొక్క సమగ్ర వాస్తవిక చిత్రాన్ని రూపొందించటమే. అవసరానికి, ఉన్నదానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించటమే సామాజిక సమస్యలను గుర్తించటంలో కీలకమైన పని. ఏ సమాజంలోనైనా సమస్యల గురించి స్పష్టమైన అవగాహన కల్పించుకోవాలంటే విస్తృతమైన సమాచారం, గణాంకాలు, వాస్తవిక సమాచారం, చరిత్రలు, అనుభవాలు వంటివి సమీకరించి విశ్లేషించాలి. కావల్సిన సమాచారాన్ని సభ్యులకు అందచేయటం ద్వారా నిర్వాహకులు కీలక పాత్ర పోషించాలి.

ఒకేసారి అన్ని సమస్యలూ పరిష్కరించాలనుకోవటం సాధ్యమూ కాదు. వీలుపడదు. ఓసారి సమస్యలను గుర్తించిన తర్వాత వాటిల్లో ప్రాధాన్యత కలిగిన సమస్య ఏమిటన్నది నిర్ణయించుకునే వెసలుబాటు సభ్యులకు ఇవ్వాలి. సమాజానికి, సభ్యులందరికీ ఎక్కువ ఉపయోగం, తక్షణ అవసరం అన్న విషయాలను వాళ్లే నిర్ణయించుకుని అమలుజరిపేలా అవకాశం కల్పించాలి. సామాజిక సమస్యలను ప్రాధాన్యత ప్రాతిపదికన నిర్ణయించుకునేటప్పుడు ఆయా సమస్యల సమగ్రతను, తీవ్రతను దృష్టిలో పెట్టుకుని తగిన ప్రణాళికలు

రూపొందించటానికి, తదనుగుణంగా సభ్యులకు బాధ్యతలు కేటాయించేటప్పుడు వారి నైపుణ్యాలు, అనుభవాన్ని గమనంలో పెట్టుకోవాలి. ఈ దశలో నిర్దిష్టంగా గుర్తించబడిన సామాజిక సమస్యలను ప్రాధాన్యతల ప్రాతిపదికన ఎంపిక చేసుకోవటం, వనరులు సమీకరించుకునే ప్రణాళిక రూపొందించుకోవటం, సభ్యులతో ఉమ్మడి బాధ్యతలు నిర్ధారించుకోవటం జరుగుతుంది.

## కాల వ్యవధి

సామాజిక సమస్యలను గుర్తించటం ఒకసారితో పూర్తయ్యే పని కాదు. వాస్తవికత గురించి సంఘ సభ్యులు సంపూర్ణ అవగాహన పెంపొందించుకునేకొద్దీ ప్రాధాన్యతలు మారుతూ ఉంటాయి. అందవల్ల చేయాల్సిన పనులు క్రమేణా పురోగతి సాధిస్తూ ఉండాలి. తొలి దశలో సమస్యలను గుర్తించటానికి, ఏకాభిప్రాయం సాధించటానికి, ప్రాధన్యత ప్రాతిపదికన పరిష్కరించే ప్రయత్నం చేయటానికి కనీసం మూడు నాలుగు సార్లు సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.

### అవును, కాదు అని చెప్పటం ఎలా?

మధ్యవర్తులు, బహుమానాలు, టివిలు, గ్రైండర్లు, మిక్సీలు – తిరస్కరించాలి.

పిల్లకు చదువులు, పారిశుధ్యం, ఆరోగ్యం, నీటి సదుపాయం, విద్యుత్, రోడ్లు, భద్రత – స్వాగతించాలి

## ముందుకెళ్లే మార్గం

- సామాజిక సమస్యలు ఏమిటి, వేటిని సమస్యలుగా భావిస్తున్నారో సభ్యులు నిస్సంకోచంగా తమ అభిప్రాయాలు వెల్లడించేందుకు అవకాశం కల్పించాలి. ఆయా సమస్యల గురించి అందుబాటులో ఉన్న సమాచారం, గణాంకాలు, చరిత్ర, అనుభవాలు సమీకరించి చర్చ పెట్టాలి. తద్వారా సభ్యులందరూ సమస్య వాస్తవికతల పట్ల సరైన అవగాహనతో పాటు ఏకాభిప్రాయం కూడా సాధించాలి.
- సమస్యలను విశ్లేషించాలి. చర్చకు ఉపకరించే సమాచారం సభ్యులతో పంచుకోవాలి. మన స్వంత అభిప్రాయాలు జొప్పించరాదు. ఆచరణాత్మక పరిశోధన పద్ధతులు పాటించాలి. ఆచరణ నుండి సిద్ధాంతాన్ని రూపొందించటమే ఈ పద్ధతి సారాంశం. విద్యావంతుల మేధో చర్చల ఆధారంగా అంచనాలకు రావటం సరికాదు. పరిశోధనాత్మక పద్ధతులు, క్షేత్రస్థాయి పరిశోధనలు, ఆచరణాత్మక అనుభవాలతో కూడిన మిశ్రమ పద్ధతులను పాటించాలి. ఫలితాలను మదింపు వేయటానికి సమచారం క్రోడీకరణ, ప్రభావం, ఆధారాల ప్రాతిపదికన క్షేత్రస్థాయి ఆచరణ నిత్యకృత్యంగా ఉండాలి. (ఓస్బోర్న్ 2002, హీనరిక్ 2002).
- భాగస్వామ్యంతో కూడిన ఆచరణ జ్ఞానార్జన మరియు భాగస్వామ్యంతో కూడిన గ్రామీణ మదింపు నైపుణ్యాలు, ఎంపిక చేసిన బృందాలతో చర్చలు, పర్యటనలు అస్థిత్వ ప్రాధాన్యత గల సమస్యలను, స్థూల చిత్రాన్ని అర్థం చేసుకోవటంలో కీలక సాధనాలుగా ఉంటాయి. ఈ రెండు పద్ధతులు మేళవి

ంచి అక్కడికక్కడే ఇంటర్వ్యూలు చేయటం ద్వారా భాగస్వామ్యాన్ని పెంపొందించవచ్చు. సమస్యలు గుర్తించటానికి, ప్రణాళిక రూపొందించటానికి, ప్రాజెక్టులు, పథకాలు మదింపు చేయటానికి ఈ పద్ధతి బాగా ఉపయోగపడుతుంది. సంప్రదింపులతో పాటు ఈ రెండు పద్ధతులు ద్వారా ప్రజల క్రియాశీల భాగస్వామ్యాన్ని పెంపొందించవచ్చు.

- అందుబాటులో ఉన్న వనరులను గుర్తించటం, సమీకరించటానికి ప్రణాళిక రూపొందించాలి.
- ప్రాధాన్యతలను నిర్ణయించుకోవటానికి సభ్యుల అభిప్రాయాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలి. ఉదాహరణకు బృందంలో లేదా సంఘంలో అత్యధిక సభ్యులు ఇబ్బందిపడే సమస్యను లేదా సంఘంలోని బలహీన సభ్యులకు ఉపయోగపడే అంశాన్ని లేదా సంఘ సభ్యులవద్ద ఉన్న వనరులతో పరిష్కరించుకోగల సమస్యలను లేదా ఎక్కువమంది సభ్యులను పనిలోకి తీసుకురాగలిగిన విషయాన్ని లేదా పరిష్కరించుకోవటానికి మరీ అంత తీవ్రమైన పోరాటం చేయాల్సిన అవసరం లేని సమస్యలకు ప్రాధాన్యతనివ్వాలి.
- అందుబాటులో ఉన్న వనరుల ఆధారంగా ఈ సమస్యలను ఎలా పరిష్కరించుకోవచ్చో చర్చకు పెట్టాలి. పరిస్థితులు మార్చటానికి ఉపయోగపడే చర్యలు చర్చించాలి. దీనికి గాను సమస్యలపై సాగే విశ్లేషణ వాస్తవికతమైనదిగా ఉండాలి. సానుకూల చర్చకు ప్రోత్సాహమివ్వాలి.
- నిర్దిష్టమైన, గణించదగిన, సాధించగలిగిన, అవసరమైన నిర్దిష్ట కాలపరిమితికి లోబడిన లక్ష్యాలు సాధించటానికి తగిన ప్రణాళిక రూపొందించాలి. లక్ష్య సాధనలో ప్రతి దశకు ఓ నిర్దిష్ట బాధ్యుడిని నియమించాలి. పర్యవేక్షణకు ప్రత్యేక బాధ్యుడు ఉండాలి.
- నిర్దిష్ట కాలపరిమితితో కూడిన కార్యక్రమాల ప్రణాళికను రూపొందించుకోవటంలో సభ్యులకు సహాయపడాలి. తద్వారా ప్రతి పనిలోనూ ఉన్న అన్ని రకాల పనుల గురించి సభ్యులందరికీ అవగాహన కలుగుతుంది. ప్రతిసభ్యుని పాత్ర ప్రాధాన్యత కలిగినదన్న అవగాహన కలిగిస్తుంది. దీంతో ప్రజలు ఆ పని తమ స్వంత పనిగా భావించగలుగుతారు.
- బాధ్యతుల కేటాయించటంలో సభ్యుల శక్తి సామర్థ్యాలు నైపుణ్యాలకు అనుగుణంగా కేటాయింపులు ఉండేలా చూడాలి.
- కార్యక్రమాలు రూపొందించే బృందాలకు కావల్సిన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉంచాలి.
- వైఫల్యాలను అంగీకరించేలా బృందాలను ప్రోత్సహించాలి. ఇచ్చిన పనిని పూర్తి చేయలేకపోతే నిరాశ చెందాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పాలి. అనవసరమైన ఒత్తిళ్లకు లోనుకావటం కంటే కొత్త విషయాలు నేర్చుకోవటానికి ఈ కృషిని సాధనంగా ఉపయోగించునేలా అలవాటు చేయాలి.
- .......................................................(అదనపు విషయాలు జోడించండి)

## ఉపయోగపడే సలహాలు

- సమాజంలో ప్రతి తరగతి తమదైన చరిత్ర, సంస్కృతి, అవసరాలు, వనరులు, సామాజిక వ్యవస్థలు, బలాబలాలు, వైరుధ్యాలతో కూడిన సంక్లిష్ట సంబంధాలు ఉంటాయన్న వాస్తవాన్ని మనం గుర్తించాలి. అస్తిత్వాలు పట్ల, వివిధ సంక్లిష్టతల పట్ల సున్నితంగా వ్యవహరించాలి.




- వాస్తవికత, అవకాశాల గురించి వివరించగల మెరుగైన సమాచారం కలిగిన వ్యక్తులను బృందంలోకి తేవాలి. ఉదాహరణకు ప్రభుత్వాధికారులు, అనుభవం కలిగినవారు, స్థానిక నాయకులును చర్చలో పాల్గొనేలా చేయాలి.
- సంఘం గురించి, సమాజం ఎదుర్కొంటున్న సమస్యల గురించి సభ్యులకు విస్తృతమైన అవగాహన కలిగేలా చేయటం ద్వారా అనేక వైరుధ్యాలను పరిష్కరించుకోగలుగుతాము.
- ప్రాధాన్యతలు నిర్ణయించుకోవటం అంటే కీలకమైన సమస్యలను గుర్తించటం మాత్రమే కాదు. సంఘ సభ్యుల నైపుణ్యాలు, సామర్థ్యాలు, ఆసక్తులు, వాటిని నెరవేర్చుకోవటానికి కావల్సిన సమయం గురించిన ప్రాధాన్యతలు నిర్ణయించుకోవటం కూడా అవసరం.
- బృందంలోని ప్రతి ఒక్కరూ తమ అభిప్రాయాలు వ్యక్తం చేయగలిగేలా అవకాశం కల్పించాలి.
- కొంతమంది సభ్యులు అంతర్గత వనరులతో పాటు అందుబాటులో ఉన్న బాహ్యవనరులు కూడా సేకరించగలిగిన వారుంటారు. అటువంటి అవకాశాలన్నీ సభ్యుల ముందు చర్చకు పెట్టాలి.
- ఎదుగుతున్న నాయకత్వాన్ని గుర్తించి వారి సామర్థ్యాలకు తగిన విధంగా పనిచేసే అవకాశాలు కల్పించాలి.
- ప్రణాళిక బద్ధమైన కృషిలో సభ్యులందరూ తమ అభిప్రాయాలు వ్యక్తం చేసే అవకాశం ఉంటుంది. ప్రణాళికలు అమలుకు ఉమ్మడిగా కృషి చేసే వీలుంటుంది.
- ....................................................(మీ దృష్టిలో ఉన్న అదనపు అంశాలు జోడించండి)

## ఉపయుక్త హెచ్చరికలు

- ఏకకాలంలో అనేక సమస్యలు పరిష్కరించే ప్రయత్నాలకు అవకాశం లేకుండా చూడాలి.
- సభ్యుల వేగానికి తగ్గట్టుగానే కార్యాచరణ ఉండాలి తప్ప దూకుడుతనం పనికిరాదు. కొన్ని బృందాలు క్రియాశీలకంగా మారటానికి మిగిలిన బృందాలకంటే ఎక్కువ సమయం తీసుకోవచ్చు.
- నీ దృష్టిలో ప్రాధాన్యత కలిగిన అంశం సంఘం దృష్టిలో అంత ప్రాధాన్యత కలిగినది కాకపోవచ్చు. అందువల్ల ఉమ్మడి నిర్ణయాలకు ప్రాధాన్యతనివ్వాలి.
- ప్రోత్సహకార బాధ్యతలు నెరవేర్చే బాధ్యుడు సభ్యులకు మార్గదర్శకత్వం వహిస్తూ అవసరమైన సాంకేతిక సహాయ సహాయకారాలు, సమాచారం అందుబాటులో ఉంచాలి. బయటి వ్యక్తుల ప్రభావాలను నియంత్రించాలి.
- పడికట్టు పదాలు ఉపయోగించవచ్చు. సభ్యుల్లో అనాసక్తికి దారితీస్తుంది.
- ..................................................(మీ దృష్టిలో ఉన్న ఇతర అంశాలు జోడించండి)

## పురోగతి కొలిచే సూచికలు

1. సంఘ స్థూల చిత్రణ, వాస్తవికతను ఎంత శాతంమంది అంగీకరించారు?
2. ఎంత శాతం బృందాలు తమ సమస్యలను గుర్తించాయి, ఎంత శాతం ప్రాధాన్యతలు నిర్ణయించుకున్నాయి?
3. సంఘ సమస్యల పరిష్కారానికి ఉపయోగపడే వనరుల ప్రణాళిక రూపొందించినప్పుడు సమస్యల పరిష్కారానికి మెరుగైన అవకాశాలు కనిపించాయని ఎంతమంది భావించారు?
4. ప్రాధాన్యతలు నిర్ణయించుకోవటం వనరులు సమకూర్చుకోవటం ద్వారా ఉమ్మడి నిబద్ధత పెరిగిందని ఎంత శాతం మంది భావించారు?
5. ఎన్ని శాతం బృందాల్లో సభ్యులు భాగస్వామ్యం పూర్తి స్థాయిలో ఉంది?
6. ఎన్ని శాతం బృందాల్లో ప్రాధాన్యతలు నిర్ణయించుకునేటప్పుడు భిన్నాభిప్రాయాలు తలెత్తాయి? ఎన్ని శాతం మంది ఈ వైరుధ్యాలను భిన్నాభిప్రాయాలను తమలో తాము పరిష్కరించుకోగలిగారు?
7. ఎంత శాతం బృందాలు తమ కార్యాచరణ ప్రణాళికలు ఖరారు చేసుకున్నాయి?
8. ............................................(ఇతర అంశాలు జోడించండి)

## సామాజిక సమస్యలు గుర్తించటం, ప్రాధాన్యతలు నిర్ణయించుకోవట

| వ.సం | సమస్యలు గుర్తించటం | | ప్రాధాన్యతలు | |
|---|---|---|---|---|
| | వ్యక్తిగత సమస్యలు | గుర్తించిన మూడు ప్రధాన సమస్యలు | సమూహ కమ్యూనిటి సమస్యలు | గుర్తించిన మూడు ప్రధాన సమస్యలు |
| స్త్రీలు | | | | |
| పురుషులు | | | | |
| యువతులు | | | | |
| యువకులు | | | | |
| పిల్లలు | | | | |
| సంఘ నిర్వాహకులు | | | | |

## కార్యాచరణ ప్రణాళిక

| కార్యాచరణ ప్రణాళిక | | | | | | |
|---|---|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | కార్యక్రమం | అందుబాటులో ఉన్నంత కావలసిన వనరులు | వనరులు బాధ్యులు | కాలపరిమితి | పర్యవేక్షణ | సమీక్ష |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |

## కార్యక్రమాల కాల పట్టిక

| కార్యక్రమాల కాల పట్టిక | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| వ. సం | కార్యక్రమం వివరాలు (స్మార్ట్) | జనవరి | ఫిబ్రవరి | మార్చి | ఏప్రిల | మే | జూన్ |
| 1 | xxx | xxx | | | | | |
| 2 | xxx | xxx | xxx | | | | |
| 3 | xxx | | xxx | | | | |
| 4 | xxx | | xxx | xxx | xxx | | |
| 5 | xxx | | | | | xxx | xxx |

## మదింపు ప్రశ్నలు, అనుభవాలు పంచుకోవటం

1. సమస్యలు గుర్తించే ప్రయత్నంలో సభ్యులు నేర్చుకున్న విషయాలేమిటి? సోదాహరణంగా వివరించండి.
2. భిన్నాభిప్రాయాలున్నాయా? కొద్దిమంది ఆధిపత్యం చేస్తున్నారా? అలా అయితే ఏమి చేస్తున్నారు?
3. ప్రాధాన్యతగల సమస్యలను గుర్తించటానికి సభ్యులు అనుసరించిన ప్రమాణాలు ఏమిటి?
4. సభ్యులు సాధారణ సమయం కంటే అదనపు సమయం తీసుకుంటున్నపుడు ఏమి చేస్తారు?
5. ప్రాధాన్యత గలిగిన సమస్యలను గుర్తించినప్పుడు సభ్యుల స్పందన ఏమిటి?
6. ..............................(మీ అనుభవంలోకి వచ్చిన ఇతర అంశాలు జోడించండి)

## సూక్ష్మస్థాయి ప్రణాళికే చరిత్ర మారుస్తుంది

ఉజ్జైని ప్రాంతంలో సూక్ష్మ స్థాయి ప్రణాళిక రూపొందించటం, ఈ ప్రణాళికను స్థానికులు స్వంతం చేసుకోవటమే కొత్త పంథాకు దారితీసింది. ప్రతి గ్రామమూ తమకవసరమైన ప్రణాళిక రూపొందించుకునేందుకు నిర్వాహకులు సహకరించారు. సమస్యలను క్రోడీకరించిన తర్వాత గ్రామస్తులు తక్షణ అవసరమైన సమస్య ఏమిటన్నది గుర్తించారు. సాధారణంగా దళితవాడకు రహదారి, స్మశానం, తాగునీరు వంటివే గ్రామాల్లో ప్రాధాన్యత కలిగిన సమస్యలుగా ఉంటాయి. గ్రామస్తులందరూ ఈ ప్రాధాన్యతలను అంగీకరించటంతో పలు గ్రామాల్లో రాజ్‌పుత్‌లు దళిత మహిళలతో చేతులు కలిపారు. దళితవాడలకు రహదారి కోసం అందరూ కలిసి డిమాండ్ చేశారు. “కొంత కాలం క్రితం వరకూ దళిత మహిళలకు అగ్రకుల మహిళలు అండగా నిలవటం అన్నది ఊహకు కూడా అందని విషయం. కానీ ఇప్పుడు సాధ్యమైంది.” అని క్రిప గ్రామ సిబ్బంది సంతోష్ చెప్పాడు. ఓ గ్రామంలో మొత్తం 16 ప్రణాళికలు రూపొందిస్తే అందులో ఆరు ప్రణాళికలు జయప్రదంగా పూర్తయ్యాయి. మతాలకతీతంగా పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రజలు ఒకరినొకరు సమర్థించుకున్నప్పుడు ఇటువుంటి అభిప్రాయాలు, సంతృప్తులే వ్యక్తమయ్యాయి. ఉమ్మడిగా రూపొందించిన ప్రణాళికల కారణంగా ఆ ప్రాంతంలో గ్రామాల పరిస్థితి మారింది.

అధ్యాయం 7

# బాధ్యతలు నెరవేర్చేవారు- విస్తృతమవుతున్న ఉపాధి అవకాశాలు



# బాధ్యతలు నెరవేర్చేవారు - విస్తృతమవుతున్న ఉపాధి అవకాశాలు

## లక్ష్యం:

అభివృద్ధి ఆధారిత నమూనా నుండి హక్కుల ఆధారిత నమూనాకు విధాన నిర్ణయాన్ని మార్చటమే ఈ దశలో మనం సాధించాల్సిన లక్ష్యం. మానవ హక్కుల ఆధారిత దృక్పథం ప్రజలను సాధికారవంతులను చేయటమే కాక వాళ్ల హక్కుల కోసం నిలబడేలా చేస్తుంది. అనాదిగా కొనసాగుతున్న నిశ్శబ్దాన్ని, ఆధారపడే తత్వాన్ని బద్దలు కొడుతుంది. ప్రజలు ప్రజలుగా తమ గుర్తింపును అస్తిత్వాన్ని పునరుద్ధరించుకునేందుకు అవకాశం కల్గిస్తుంది. తమ హక్కులు గుర్తిస్తారు. అడుగుతారు. పాలకుల నుండి జవాబు కోరతారు.హక్కులు ప్రాతిపదికన అమలు జరిగే చర్యలు ఐదు అంశాలపై ఆధారపడి ఉంటాయి. భాగస్వామ్యం, జవాబుదారీతనం, వివక్షరాహిత్యం, సమానత్వం, సాధికారత, చట్టబద్ధత. జాతీయ అంతర్జాతీయ హక్కులపత్రాలే ఈ ప్రతిపాదనకు ప్రాతిపదిక. ఆచరణలో మానవహక్కుల దృక్పథం అంటే ఏమిటో ఈ ప్రాతిపదికలు వివరిస్తాయి. హక్కులు ప్రభుత్వాలు ఇచ్చినవి కాదు. హక్కులను ప్రజలు తమంతట తామే గుంజుకున్నవే తప్ప ప్రభుత్వాలు ఇచ్చినవి కాదని నిరూపించేందుకు చరిత్రలో అనేక ఉదంతాలున్నాయి. హక్కుల ఆధారిత నమూనా గురించి సంఘ సభ్యులకు అవగాహన కల్పించాలి. ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధులు, పాలనా యంత్రాంగంతో వ్యవహరించేటప్పుడు రాజ్యం మితిమీరి వ్యవహరించటం కారణంగా సంఘానికి, రాజ్యానికి మధ్య సంబం


ధాలు ఇబ్బందిపడే అవకాశం ఉంటుంది. అటువంటి పరిస్థితుల్లో సంఘ సభ్యులు తగినంతమంది కార్యకర్తలు, నైపుణ్యాలు, చట్టపరమైన పరిజ్ఞానం, సామర్థ్యాలు, పద్ధతులు, వాటితో సంప్రదింపులు జరప గల సామర్థ్యం కలిగి ఉండాలి. అహింసాయుత పద్ధతుల్లో తమతమ హక్కులు స్వంతం చేసుకోగలిగినవారై ఉండాలి.

కొత్తకొత్త జీవనోపాధి మార్గాలు, బ్యాంకు రుణాల పొందే అవకాశాలు, సామర్థ్యాలు మెరుగుపర్చుకునే అవాకశాలు గుర్తించేందుకు కూడా ఈ దశ మరో అవకాశాన్ని ముందుకు తెస్తుంది. ఈ దశలో ప్రజలు తమ జీవన ప్రమాణాలు పెంపొందించుకునేందుకు కావల్సిన హక్కులను స్వంతం చేసుకోవటం, అధికారాలు, బాధ్యతల్లో ఉన్న వాళ్లతో సంబంధ బాంధవ్యాలు నెరపటం వంటివి నేర్చుకోవటానికి అవకాశం ఉంటుంది.

## కాల వ్యవధి

ఏర్పడిన బృందాలు, సంఘాలు ఈ దశలో తమతమ డిమాండ్లను వ్యక్తీకరించటం ప్రారంభిస్తాయి. తమహక్కులు, అధికారాలు గుర్తించి వాటిని స్వంతం చేసుకోవటానికి పాలనా యంత్రాంగంతో రాయబారా లునడుపుతాయి. తమ అస్తిత్వాన్ని, పౌరసత్వాన్ని ధృవీకరించుకునేందుకున్న అవకాశాలు పరిశీలిస్తాయి. దేశంలోని పాలనా యంత్రాంగం, అధికారస్వామ్యపు తీరుతెన్నులు గమనంలోకి తీసుకున్నప్పుడు ప్రభుత్వ ప్రయోజనాలు పొందేందుకు గానీ, అభివృద్ధి పథకాల ద్వారా లబ్ది పొందేందుకు గానీ, జీవనోపాధి అవకాశాలు పెంపొందించుకునేందుకు గానీ నిరంతరాయంగా ప్రయత్నం చేస్తూనే ఉండాలి. కనీసం రెండు మూడేళ్ల పాటు ఈ ప్రయత్నాలు కొనసాగాలి.

### జ్ఞానం, నైపుణ్యం మధ్య అనుబంధం




## పురోగమించే మార్గం

- హక్కులు, అవకాశాల గురించి సభ్యుల పరిజ్ఞానం పెంపొందించటం
- సమాచార హక్కు, విద్యా హక్కు, ఉపాధి హామీ చట్టం, ఆహార భద్రతా చట్టం వంటి వివిధ సామాజిక చట్టాలు, వాటి చరిత్ర, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ తీసుకోవటం, ఉచిత న్యాయ సహా



యం పొందటం, బాలింతలకు ప్రభుత్వం నుండి అందే సహాయం, వృద్ధాప్య పింఛన్లు, వికలాంగులకు అందించే ప్రత్యేక సదుపాయాలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీ కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఇచ్చే ఉపకారవేతనాలు, రేషన్ కార్డులు, ఓటరు గుర్తింపు కార్డులు, ఆధార్ కార్డులు, ఉపాధి హామీ పని కార్డులు వంటి పలు ధృవపత్రాలు సంపాదించుకోవటం వంటి విషయాల్లో శిక్షణఇవ్వాలి.

- పలు రకాల ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, చర్యల ద్వారా సభ్యులు తమ సామర్థ్యాలు, నైపుణ్యాలు పెంపొందించుకుని మెరుగైన జీవనోపాధి సంపాదించుకునేందుకున్న అవకాశాలను సభ్యులకు పరిచయం చేయాలి.
- సభ్యులకు పలు అంశాలపై దరఖాస్తులు రాయటం అధికారులకు సమర్పించటం, ముఖా ముఖీ చర్చించటం వంటి విషయాల్లో తర్ఫీదునివ్వాలి.
- స్వచ్ఛంద సేవకుల ద్వారా నమూనా కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలు, ప్రయోజనాలు, సంఘ అభివృద్ధి చర్యల ద్వారా లబ్ది పొందటంలో దళారులతో పని లేకుండా వ్యవహరించటం ఎలాగో నేర్పాలి.

- సాధికారిత మార్గాన్ని అనుసరించి సభ్యులు నిశ్శబ్దాన్ని, ఇతరులపై ఆధారపడే తత్వాన్ని వదులుకునేలా, వారి సామర్థ్యాలు పెంపొందేలా చర్యలు తీసుకోవాలి.
- అధికారులు, బాధ్యత కలిగిన వారితో సంప్రదించేటప్పుడు హక్కులు, పద్ధతులు గురించి కేంద్రీకరణ ఉండాలి.
- సంస్థ నిర్దేశించుకున్న ప్రమాణాలు సభ్యులందరూ అనుసరించేలా చర్యలు తీసుకోవాలి.
- బహిరంగ సమావేశాల ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ, పోస్టర్ల ద్వారా ప్రచారం, సామాజిక మాధ్య మాల వినియోగం, విలేకరుల సమావేశాలు, ఇంటర్వ్యూలు, బహిరంగ విచారణలు వంటి మార్గాల్లో అవగాహన కల్పించాలి.
- కొన్ని కొన్ని సందర్భాల్లో ధర్నాలు, నిరసన దీక్షలు, ప్రదర్శనలు, వంటి శాంతియుత మార్గాల్లో నిర సనలు వ్యక్తం చేయటం ద్వారా ప్రభుత్వ అధికారులు సంఘ సభ్యుల తక్షణ అవసరాలకు స్పందిం చేలా చర్యలు తీసుకోవచ్చు. ఈ ఆందోళన రూపాలు సభ్యులందరికీ చేరేలా, వారి భాగస్వామ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలి.
- సభ్యులతో పాటు అవసరమైతే కోర్టులు, ప్రభుత్వ కార్యాలయాలు, పోలీసు స్టేషన్లకు వెళ్లటం సభ్యుల స్థైర్యాన్ని పెంపొందిస్తుంది.
- ............................( మీ దృష్టికి వచ్చిన అదనపు అంశాలను జోడించండి)

## ఉపయోగపడే చిట్కాలు:

- అభివృద్ధి దృక్పథం నుండి హక్కుల ఆధారిత దృక్పధానికి మళ్లటానికి సమయం పడుతుంది. కొన్ని బృందాలను చేయి పట్టుకుని మనం ఈ మార్గంలోకి నడిపించాల్సి ఉంటుంది. ఎందుకంటే వాళ్ల ప్రభుత్వ యంత్రాంగం గురించీ వాళ్లతో వ్యవహరించే విధి విధానాల గురించి అవగాహన ఉండదు. కొన్ని కొన్ని సందర్భాల్లో సంఘ సభ్యులే సహాయకులను తోడుగా రమ్మని అడగొచ్చు. అలా వెళ్లటం కూడా సభ్యులకు శిక్షణ ఇవ్వటంలో ఓ భాగమే.
- అధికారులతో వ్యవహరించేటప్పుడు సంఘం పేరు ప్రతిష్టలు ఎంతగానో అక్కరకొస్తాయి. అయితే సంస్థలు నిరంతరం ప్రజానుకూల వైఖరితో వ్యవహరించేలా జాగ్రత్తలు తీసుకోవాలి.
- సంఘ సభ్యులకు అవసరమైన మద్దతు నైతిక మద్దతు కావచ్చు, రాతపూర్వకమైన మద్దతు కావచ్చు లేదా సాంకేతికపరమైన మద్దతు కావచ్చు. అవకాశం ఉన్నంత వరకూ ఇటువంటి నైపుణ్యాలు పెం పొందేలా సంఘ సభ్యులకు లేదా వారి కుటుంబాల్లోని చదువుకున్న పిల్లలకు శిక్షణ ఇవ్వటం ఉప యోగం. యువజనులు రాతపూర్వకమైన, సాంకేతికపరమైన విషయాల్లో శిక్షణను త్వరగా అందిపు చ్చుకోగలరు. వారి సామర్థ్యాలను పూర్తిగా ఉపయోగించుకోవాలి.
- ప్రభుత్వ పథకాలు, సామాజిక భద్రతా చర్యలు వివిధ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్యక్రమాలు వంట వి వాటి గురించిన సమాచారాన్ని క్రోడీకిరంచి సభ్యులకు అందుబాటులో ఉంచాలి.

- చదవటం, అభిప్రాయాలు పంచుకోవటానికి వేదికలుగా ఉండేలా కమ్యూనిటీ గ్రంధాలయాలు ఏర్పాటు చేసుకోవాలి. చదవటానికి ఆసక్తికరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలి.
- సభ్యులు ఉమ్మడిగా ఓ లక్ష్యం కోసం నిబద్ధతను వ్యక్తం చేశాక తమతమ సమాజానికి సంబంధించి న ప్రాధాన్యత సమస్యలు, అభివృద్ధి పథకాల్లో ఏది తక్షణ అవసరమో గుర్తించిన తర్వాత సంబంధిత అధికారులను కలవటం మొదలు పెడతారు. సభ్యుల వేగానికి అనుగుణంగా సమన్వయకర్తలు కూడా ఉండాలి.
- క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహించటం ద్వారా సభ్యులు నేర్చుకున్న విషయాలు చర్చకు పెట్టాలి.
- ఎవరి పోరాటానికి వాళ్లే ముందుండాలన్న నినాదం ఇవ్వటం మర్చిపోవద్దు.
- సాధారణంగా భావోద్వేగాలు ముందుకొచ్చినప్పుడు హేతుబద్ధ ఆలోచన చేయలేము. అందువల్ల ఉమ్మడి కార్యాచరణ ప్రతిపాదించేటప్పుడు సమగ్రమైన ప్రణాళిక, బాధ్యతలు కేటాయింపు, జన నియంత్రణ, అధికారులతో చర్చలు జరిపే బృందాన్ని సమాయత్తం చేసుకోవటం, జనం ముందు డిమాండ్లు ప్రవేశపెట్టడం వంటి చర్యలు ఓ క్రమానుగతంగా జరగాలి.
- పోలీసు అనుమతి పొందటం వంటి చట్టబద్ధమైన నిబంధనలు పాటించేలా సభ్యులకు శిక్షణ ఇవ్వాలి.
- ................................ ( మీ అనుభవంలో నేర్చుకున్న అదనపు విషయాలు జోడించండి)

## జాగ్రత్తలు

- అధికారులతో పౌరులు ఘర్షణపడేలా ప్రోత్సహించరాదు.
- తప్పనిసరిగా నిరసనలు, ధర్నాలు చేయాలని సభ్యులను ఒత్తిడి చేయకూడదు. నిరసన కార్యక్రమం అవసరమా లేదా అన్నది సభ్యులే నిర్ణయించుకోవాలి.
- ధర్నాలు, నిరసనలు వంటి కార్యక్రమాలు వాటి పర్యవసానాల గురించి ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలి. అటువంటి సందర్భాల్లో కొన్ని సార్లు ప్రభుత్వం అణచివేతకు పాల్పడవచ్చు.
- ఎటువంటి హింసకు తావివ్వరాదు. ప్రజా ఆస్తులకు నష్టం వాటిల్లచేయకూడదు. చట్టవిరుద్ధంగా వ్యవహరించకూడదు. తదనుగుణంగా సభ్యులకు శిక్షణ ఇవ్వాలి.
- అధికారులను కలవటం కేవలం నాయకులు, సమన్వయకర్తల పని మాత్రమే కాదు. కలిసి తమ సమస్య చెప్పుకునే అందరికీ శిక్షణ ఇవ్వాలి.
- ..................................(అదనపు జోడింపులు చేయండి)

## కొలమానాలు

1. ఎంత మంది స్త్రీలు, పురుషులు, యువకులు అర్జీలు రాయటం నేర్చుకున్నారు?
2. రేషన్ కార్డులు, ఓటరు గుర్తింపు కార్డులు, ఆధార్ కార్డులు, వితంతు పించన్లు పొందటానికి ఎంతమంది వ్యక్తిగత దరఖాస్తులు దాఖలు చేసుకున్నారు?
3. ఎంత మందికి గుర్తింపు పత్రాలు వచ్చాయి? ఎంతమంది విద్యార్థులకు ఉపకారవేతనాలు వచ్చాయి? ఎన్ని కుటుంబాలకు ఉపాధి హామీ కార్డులు వచ్చాయి? ఎన్ని కుటుంబాలు ఇతర పత్రాలు పొందాయి?
4. సంఘ ఉమ్మడి సమస్యలపై ఎన్ని బృందాలు అధికారులకు అర్జీలు సమర్పించారు?
5. నాయకత్వంలో ఎంత శాతం మంది చర్చలు, రాయబారాలు, పర్యవేక్ష నైపుణ్యాలు పెంచుకున్నారు?
6. సమాజంలో ఎంత శాతం మంది సభ్యులు ప్రభుత్వ కార్యాలయాల గురించి తెలుసుకున్నారు? ఎంతశాతం మంది తమంతట తాము ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లగలుగుతున్నారు?
7. ఎంతశాతం మంది సంఘ సభ్యులు ప్రభుత్వ ప్రైవేటు అభివృద్ధి పథకాలను స్వతంత్రంగా అందుకోగలు గుతున్నారు?
8. సంఘ సభ్యులకు దరఖాస్తులు రాసి పెట్టడానికి ఎంతశాతం మంది యవకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు?
9. అధికారులు పౌరుల పట్ల జవాబుదారీగా ఉండాలన్న విషయాన్ని ఎంతమంది పౌరులు గుర్తించారు?
10. సభ్యులు తమ వ్యక్తిగత లేదా సామూహిక సమస్యల గురించి అధికారులతో ముఖాముఖీ సమావేశాలు జరిగాయి?
11. ఎంత శాతం మంది సభ్యులు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు రాసి పౌర సమాచార అధికారులకు స్వతంత్రంగా అందించగలుగుతున్నారు?
12. ..................................(మీరు గమనించిన అదనపు విషయాలు జోడించండి)

# స్వయం మదింపు సాధనాలు

**ఈ క్రింది ప్రశ్నలకు 1 నుండి ఐదు మార్కులు వేయాల్సి వస్తే మీకు మీరు ఎన్ని మార్కులు వేసుకుంటారు పరిశీలించండి:**

| | | |
|---|---|---|
| 1. | దరఖాస్తులు, అర్జీలు రాయటం నేర్చుకున్నాను | |
| 2. | స్థానిక సంస్థల కార్యాలయం ఎక్కడుందో నాకు తెలుసు | |
| 3. | నేను ఒక్కడినే వెళ్లి ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు అందించగలను | |
| 4. | అధికారులతో రాయబారం నడపటం తెలుసుకున్నాను | |
| 5. | నా హక్కులు సాధించుకోవటానికి నిరంతరం ప్రయత్నం చేస్తాను | |
| 6. | అర్జీలు రాయటం, అధికారులను కలవటంలో ఇతరులకు సహాయం చేయగలను | |
| 7. | సమన్వయ సంస్థ ఇచ్చిన శిక్షణ కారణంగా పథకాలు, హక్కులు, వాటిని పొందే విధి విధానాలు వంటి అంశాలకు సంబంధించి నా అవగాహన పెంచుకున్నాను. | |
| 8. | పౌరసత్వ భావన గురించి మరింత లోతైన అవగాహన కల్పించుకున్నాను. | |
| 9. | అధికారులు మా ప్రాంతానికి వచ్చినప్పుడు మా అవసరాలు, కోరికల గురించి వాళ్లతో మాట్లాడగలుగుతున్నాను. | |
| 10. | వివిధ సమస్యల గురించి స్థానిక సంఘ సభ్యులు ఉమ్మడిగా అధికారులను కలవటానికి వెళ్తున్నాము. | |
| 11. | అధికారులను కలవటంలో సంఘ సభ్యులు స్పష్టతను, ధైర్యాన్ని, విశ్వాసాన్ని ప్రదర్శించగలుగుతున్నాము. | |
| 12. | బృంద సభ్యులు తమ శక్తి సామర్ధ్యాలకు అనుగుణంగా బాధ్యతలు తీసుకోవటానికి సిద్ధమవుతున్నారు. | |
| 13. | సమన్వయ సంస్థ, తమ ప్రాంతంలో పని చేస్తున్న ఇతర స్వచ్ఛంద సంస్థల నుండి జవాబుదారీతనం కోరటంలో బృందం సభ్యులు వెనకాడటం లేదు. | |
| 14. | ఓ బృందంగా మేము ఉమ్మడి ప్రణాళికలు రూపొందించి వాటిని అమలు చేయటానికి వీలుగా వ్యూహాలు రూపొందిస్తాము. | |
| 15. | బృంద నాయకులు క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రణాళికలు రూపొందిస్తున్నారు. | |
| 16. | ..........................(అదనపు విషయాలు జోడించండి) | |

గమనిక : బృంద నాయకులందరూ ఈ ప్రశ్నలకు సమాధానాలు రాసుకుని ఎవరికి వారు ఎన్ని పాయింట్లు పొందారో తెలుసుకోవాలి. మొదటి ఐదు అంశాలు వ్యక్తిగత అభివృద్ధి ప్రమాణాలు. బలాబలాలను, సవాళ్లను గుర్తించాలి. అదేవిధంగా బృంద నాయకుల పరిణతి గురించి కూడా ఇదే తరహాలో మదింపు చేయాలి.



## ప్రశ్నలు – అవగాహన – అనుభవాలు పంచుకోవటం

1. హక్కుల ఆధారిత దృక్పధంతో జోక్యం చేసుకోవటంలో సభ్యులు ఎదుర్కొంటున్న సవాళ్లు, సమస్యలు, నిర్వహించిన పోరాటాలు, పొందిన అనుభవాలు ఏమిటి?
2. పలు రకాల శిక్షణలు సభ్యులకు ఉపయోగకరంగా ఉన్నాయని భావిస్తున్నారా? అయితే సభ్యుల దృష్టిలో ఏది ఎక్కువ ఉపయోగకరమైన శిక్షణగా భావిస్తున్నారు? బోధనాంశం గురించి కానీ బోధనా పద్ధతి గురించి కానీ సభ్యుల స్పందన ఏమిటి?
3. బృందం సభ్యులు తమంతట తాము అధికారులను కలవటానికి చొరవ చూపిస్తున్నారా? అయితే ఈ ప్రయత్నంలో వాళ్లు నేర్చుకున్నది ఏమిటి? ఎదుర్కొన్న సవాళ్లు ఏమిటి?
4. పౌరులు, అధికారులను కలపే కర్తవ్యంలో మీరు ఏ మేరకు సంతృప్తి చెందారు? ఉదాహరణలతో చెప్పండి.
5. ఏయే సమస్యలపై సంఘ సభ్యులు ప్రచారం, నిరసన, ఆందోళన, ధర్నాలకు సిద్ధమవుతున్నారు?
6. ...................... '( మీ దృష్టికి వచ్చిన విషయాలు జోడించండి)

## హక్కులు పొందటం కోసం చెల్లించే మూల్యం ఏమిటి?

పిజిఎస్ఎస్‌కు చెందిన శ్రీమతి మానియా దేవి తన అనుభవాలు ఇలా వివరించారు :

"గర్భవతిని ఆసుపత్రికి తీసుకెళ్తున్నపుడు దారిలోనే ప్రాణాలు వదిలింది. రోడ్డు దారుణంగా ఉండటంతో సకాలంలో ఆసుపత్రికి చేరకోలేకపోయారు. ఆగ్రహించిన గ్రామస్తులు ఉన్నఫళంగా రోడ్డు బంద్ చేశారు. పోలీసులు లాఠీ ఛార్జి చేశారు. అయినా మహిళలు కదల్లేదు. తర్వాత బ్లాక్ అభివృద్ధి అధికారి వచ్చి రోడ్డు సత్వరమే బాగుచేస్తామని హామీ ఇచ్చారు. ఆ ఘటన తర్వాత మహిళలందరూ సమీక్షించుకునే సమయంలో తమకు అంత ధైర్య సాహసాలు ఎలా వచ్చాయో ఆశ్చర్యపోయినట్టు తెలిపారు. రోడ్డు బంద్ చేసేంత ధైర్యం ఎలా వచ్చిందని ఆశ్చర్యపడ్డారు. లాఠీ ఛార్జి తట్టుకుని నిలబడతామని కూడా వాళ్లు అనుకోలేదు. మేమంతా ఉమమ్మడిగా నిలబడటం వల్లనే ఇది సాధ్యమైంది".

ముస్లిం నివాస ప్రాంతంగా ఉన్న తాంగ్రలో గత 45 ఏళ్లుగా నివశిస్తున్నారు శ్రీమతి సైఫన్. ఆమె కుటుంబం అనేక కష్టనష్టాలకు గురైనప్పటికీ కుటుంబ సభ్యులు చనిపోయినప్పటికీ ఆ ప్రాంతంలో క్రియాశీలకమైన నాయకురాలుగా ఉన్నారు. ఆ ప్రాంతంలో అనేక సమస్యలున్నాయి. మురుగు కాల్వలు పొంగి పొర్లుతున్నాయి. వీధి దీపాలు లేవనే చెప్పాలి. స్థానిక మహిళలను సమీకరించిన నగర పాలక సంస్థ అధికారులను కలిసి స్థానిక సమస్యల్లో ఎక్కువ సమస్యలను పరిష్కరించగలిగింది. ఈ క్రమంలో అనేకమంది అధికారులను కలిసి మంచి పరిచయం పెట్టుకుని వారి మద్దతు, సహకారం సమీకరించగలిగింది. ప్రస్తుతం ఆమె స్వతంత్రించి  నగర పాలక సంస్థ కార్యాలయానికి వచ్చి వెళ్తున్నారు. పౌర సమస్యలు పరిష్కరిస్తున్నారు.

అధ్యాయం 8

# విస్తృతానుభవం



# విస్తృతానుభవం

## ఉద్దేశ్యం:

ఈ దశలో సభ్యులు, నాయకులు ఇతర సంఘ నిర్మాణ నైపుణ్యాలు, సంఘ సమీకరణ పద్ధతులు గురించి తెలుసుకుంటారు. దీనికోసం చుట్టుపక్కల ఉన్న సంఘ సమీరణ సంస్థల కార్యాలయాలు సందర్శించాలి. ఇటువంటి ప్రయత్నం లక్ష్యం తమ అనుభవాలను పరస్పరం పంచుకోవటం. కొత్త విషయాలు తెలుసుకోవటం. ఇటువంటి పర్యటనల ద్వారా పరిశీలన, మదింపు, కార్యాచరణలకు ప్రేరణ పొందవచ్చు. కార్యాచరణ ద్వారా నేర్చుకోవటమే సంఘ సమీకరణ క్రమంలో కీలకమైన చర్య. చూడటం ద్వారా నేర్చుకోవటం, సభ్యులతో సంప్రదించటం ద్వారా నేర్చుకోవటం అనే ప్రక్రియలను నిర్లక్ష్యం చేయలేము. మనం ఇతర సమూహాలను కలవటం ద్వారా లేదా ఇతర సమూహాల అభివృద్ధికి పని చేస్తున్న సంస్థ సిబ్బంది మనలను కలవటం ద్వారా కూడా మనం బయటి ప్రపంచంతో మమేకం కావచ్చు. రెండు మార్గాల్లోనూ మనం ఎంతో కొంత నేర్చుకోవచ్చు.

ఇక్కడ బయటి ప్రపంచంతో పరిచయం అంటే ఇదే తరహాలో వ్యవహరించటం ద్వారా మనం చాలా తెలుసుకోవచ్చు. ఓ ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వెళ్లి పరిశీలించటం కూడా ఈ తరహా అధ్యయనంలో భాగమే. సమస్యలు పరిష్కరించటంలో ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించటానికి వాటి సాఫల్యతను అంచనా వేయటానికి ఇటువంటి పర్యటనలు ఉపయోగపడతాయి. ఇటువంటి ప్రయత్నాల ద్వారా సంఘ సభ్యులు ఇతరులు సాధించిన విజయాలను ప్రత్యక్షంగా పరిశీలించి వాటి నుండి నేర్చుకోవటం ద్వారా ఉత్సాహం

పొందటానికి అవకాశం ఉంది. తద్వారా ఆశించిన ఫలితాలు సాధించటానికి సాంప్రదాయేతర కోణాల్లో ఆలోచించటం, సృజనాత్మక పద్ధతులను అవలంబించటం, జోక్యం చేసుకోవటం, భాగస్వాములందరూ నేర్చుకోవటానికి వీలుగా ఇచ్చిపుచ్చుకోవటానికి వీలుగా ఉండేలా చేయాలి.

## కాల వ్యవధి

సిద్ధాంతపరంగా చూసుకుంటే ఇటువంటి అధ్యయనాలు, పరిశీలనలు సంఘ సమీకరణలో ఏ దశలోనైనా చేపట్టవచ్చు. అయితే ఇటువంటి ప్రయత్నాలు సఫలం కావాలంటే మొదటి ఆరుదశల తర్వాతనే ఇటువం టి కృషి చేపట్టాలి. ఎదుకంటే అప్పటికి సభ్యులు పరిణతి, ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాల్సిన పరిజ్ఞానం, నేర్చుకున్న కొత్త విషయాలు, పద్ధతులు తమ స్థానిక పరిస్థితులకు వర్తింపుచేసుకునే సామర్థ్యాన్ని పెంపొం దించుకోగలుగుతారు. ఇటువంటి పర్యటనలు ఎన్నిరోజులు ఉండాలి అన్నది ఆయా సందర్భాలు, పరిస్థితులు, అవసరాలను బట్టి నిర్ణయించుకోవాలి.

## ముందుకు సాగే అవకాశాలు

- బృందాలతో చర్చించి ఇటువంటి అధ్యయన పర్యటనల్లో తెలుసుకోవాల్సిన విషయాలు, కోణాలు, సమస్యలను ముందుగానే నమోదు చేసుకోవాలి.
- పర్యటనకు ముందు లక్ష్యాలు, పద్ధతులు, పర్యటన సమయం, బృందంలోని వివిధ సభ్యుల పాత్ర నిర్దేశించుకోవటానికి కావల్సిన ప్రణాళిక రూపొందించుకోవటానికి మీ బృందంతో సమావేశం జర పాలి. బృందం సభ్యులందరూ ఒకే  అవగాహన కలిగి ఉండటం అవసరం. ఇటువంటి పర్యటన ప్రయోజనం గురించి సభ్యులందరికీ స్పష్టత ఉండాలి.
- ఈ పర్యటనకు అయ్యే ఖర్చులు సమీకరించుకోవటానికి ఎంపిక చేసిన వాళ్లను ప్రేరేపించాలి.
- పర్యటనలో రెండు బృందాల మధ్య సహృద్భావ వాతావరణం ఏర్పడేందుకు వీలుగా ఆటలు, పాట లతో మొదలు పెట్టాలి.
- ప్రోత్సాహిత సంఘాల తరపున వచ్చిన స్వచ్ఛంధ కార్యకర్తలు, నియంత్రకులు ప్రోత్సాహక పాత్ర మాత్రమే పోషించాలి. అసలైన పని రెండు సంస్థలకు చెందిన సభ్యులే చేసేలా ప్రోత్సహించాలి.
- ఇటువంటి పర్యటనలు కేవలం సదరు ఎన్‌జిఓ ఆఫీసులకు పరిమితం కానవసరం లేదు. ఆ సంస్థ లు పని చేసే ప్రజలు నివసించే ప్రాంతాలకు కూడా వెళ్లాలి. సభ్యులతో ప్రత్యక్ష సంభాషణలు నడపాలి.
- ఉభయ బృందాల సభ్యులు తమతమ సందేహాలు నివృత్తి చేసుకోనేందుకు ఈ పర్యటనలు ఉపయో గపడాలి. నిస్సంకోచంగా ప్రశ్నలు వేసి సమాచారం రాబట్టుకోవాలి.
- ఉభయ బృందాలు సంఘ సమీకరణలో అనుసరిస్తున్న సృజనాత్మక పద్ధతుల గురించి చర్చించాలి.
- సందర్శించే బృందం పర్యటన ముగింపులో తాము నేర్చుకున్న అనుభవాలు, కొత్త విషయాలు మొహమాటం లేకుండా పంచుకోవాలి.




- ఇతర బృందాలను కూడా కలిసి సభ్యుల నుండి నేర్చుకోవటాన్ని ప్రోత్సహించాలి.
- పర్యటనలో నేర్చుకున్న విషయాలు ఎంతమేరకు అమల్లోకి తీసుకురావచ్చు అన్నది బృందం విడిగా మాట్లాడుకుని ప్రణాళిక రూపొందించాలి.
- ................................(అదనపు విషయాలు జోడించాలి)

## ఉపయుక్త సూచనలు

- ఏ పర్యటనకు వెళ్తున్నామో అక్కడ ఉన్న సభ్యుల వివరాలు తెలుసుకోవాలి. ఆయా సమూహ సభ్యుల కార్యక్రమాలు, వాటి స్వభావం, పని తీరు వంటి విషయాలు గురించి ముందుగానే తెలుసుకోవాలి.
- విడివిడిగానూ, స్వతంత్రంగానూ, బృందాలుగానూ కలిసి వెళ్లటాన్ని ప్రోత్సహించాలి. ఆయా సభ్యుల వయసు, లింగం, వృత్తి ఆధారంగా వారితో సంభాషించటానికి వీలైన సభ్యులను పర్యటించే బృందం ఎంపిక చేయాలి.
- ఉభయ బృందాలకూ సౌకర్యం గా ఉన్న సమయంలో పర్యటన ఏర్పాటు చేసుకోవాలి.
- పర్యటన సందర్భంగా ఏమి తెలుసుకోవాలో పర్యటించే బృంద సభ్యుల మధ్య ఉమ్మడి అవగాహన ఉండాలి.

- పర్యటన ద్వారా ఏమి నేర్చుకోవాలి, ఏమి ప్రచారంలో పెట్టాలి అన్న విషయంలో కూడా సభ్యులకు స్పష్టమైన ప్రణాళిక ఉండాలి.
- అటువంటి పర్యటనలు ఏర్పాటు చేయటంలో చొరవ ప్రదర్శించేలా సంఘ సభ్యులను ప్రోత్స హించాలి.
- ............................(అదనపు అంశాలు జోడించండి)

## పాటించాల్సిన జాగ్రత్తలు

- సమన్వయం చేసే బృందం నాయకులు మొత్తం క్రమాన్ని తమ చెప్పు చేతల్లో పెట్టుకోకూడదు.
- హడావుడిగా జరిపే పర్యటనల్లో మనం నేర్చుకునేది ఏమీ ఉండదు. అందువల్ల అటువంటి పర్యటనలు ఏర్పాటు చేయరాదు.
- సాధ్యమైనంత వరకూ పర్యటించే బృందంలో వైవిధ్యం ఉండేలా చూసుకోవాలి. సమాజంలోని వివిధ సమూహాలకు ప్రాతినిధ్యం వహించేలా ప్రతినిధుల ఎంపిక జరగాలి. నేర్చుకోవటానికి సిద్ధంగా ఉన్నవారిని బృందంలోకి ఎంపిక చేయాలి.
- .........................(కొత్త అంశాలు జోడించండి)

## కొలమానాలు:

1. ఎన్ని అధ్యయన పర్యటనలు చేపట్టారు?
2. ఎంతమంది బృంద నాయకులు, సభ్యులు ఈ పర్యటనల్లో పాల్గొన్నారు?
3. ఈ సంఘం ఎన్ని బృందాలను స్వాగతించింది ?
4. పరస్పర పర్యటన విషయాలు వివరించే సమావేశంలో ఎంతమంది సభ్యులు పాల్గొన్నారు?

5 ..... పద్ధతులు, ..... జోక్యం చేసుకునే రూపాలు కొత్తగా నేర్చుకున్నారు?

6. ఈ అధ్యయన పర్యటనల తర్వాత పూర్వం నిర్ణయించుకున్న వ్యూహాలు, ప్రణాళికల్లో ఎన్నింటిని తాజా పర్చుకున్నారు?
7. ఎంతమంది సభ్యులు పర్యటించిన బృందం పర్యవేక్షణలో ఉన్న సభ్యులతో నిరంతరం సంప్రదింపుల్లో ఉన్నారు?
8. ............................(అదనపు విషయాలు జోడించండి)



## సమాచార సేకరణకు ఉపయోగపడే వివరాలు:

| వ. సం | బృందాల ఏర్పాటు, శిక్షణ | దేనివల్ల పని జరిగింది, ఎలా జరిగింది | ఎవరు ఎలా పనిచేసారు మెరుగుపరచడానికి ఏమి చేయవచ్చు, ఎలా చేయవచ్చు |
|---|---|---|---|
| 1. | ఏ ప్రాంతం పరిధిలో ఉన్న ప్రాజెక్టును సందర్శించారు | | |
| 2. | పర్యటించే బృందం, పొందిక ఎంపిక | | |
| 3. | సన్నాహాలు, ఎజెండా నిర్ధారణ | | |
| 4. | పర్యటన తేదీ, సమయం | | |
| 5. | ఎంపిక చేసిన ఎజెండా అమలు జరుగుతున్న ప్రాజెక్టుకు ఉపయోగమా కాదా? | | |
| 6. | బృంద సభ్యులతో సంప్రదించటానికి సరిపోయినంత సమయం వెచ్చించారా? | | |
| 7. | పర్యటన పట్ల ఏ మేరకు సంతృప్తి చెందారు? | | |
| 8. | అన్ని విషయాలు చర్చించేందుకు సరిపోయినంత సమయం వెచ్చించారా? | | |
| 9. | సంఘ సిబ్బంది ప్రశంసలు, స్వాగతించిన తీరు | | |
| 10. | సమావేశం తర్వాత కలిగిన అభిప్రాయాలు పంచుకోవటం వలన కలిగిన ప్రయోజనం | | |
| 11. | తాము నేర్చుకున్న విషయాలను సంఘ సభ్యులతో పంచుకోవటం | | |
| 12. | నేర్చుకున్న విషయాలను రోజువారీ పనిలో ఎలా వర్తింపచేశారు? | | |

## ప్రశ్నలు

1. ప్రణాళిక, అమలు, అనుభాలు సేకరణలో ఉన్న బలహీనతలు, బలాలు గురించి ఈ పర్యటనలో ఏమి తెలుసుకున్నారు?
2. సభ్యులకు ఈ పర్యటన ప్రయోజనమేమిటో అర్థమైందా? అయితే ఏ విషయాలు తెలుసుకున్నారు? లేదా గుర్తించిన సమస్యలు ఏమిటి?
3. సంఘ నాయకులు సభ్యులకు నాయకత్వం వహించటంలో ఎలా వ్యవహరిస్తున్నారు?
4. సభ్యులు సంఘ నాయకులు, సంఘ సభ్యులుతో సంప్రదించటంలో ఆత్మ స్థైర్యంతో వ్యవహరిస్తున్నారా?

5. శిక్షణ, సామర్థ్య పెంపు శిబిరాల్లో నేర్చుకున్నదానికంటే భిన్నంగా ఈ పర్యటనలో ఏమి నేర్చు కున్నారు?

6. సమావేశానంతరం చర్చించుకున్న విషయాల ద్వారా నేర్చుకున్నవేమిటి?


7. ..........................(ఇతర అంశాలు జోడించండి)

## పిల్లల పార్లమెంట్ ద్వారా నేర్చుకున్న విషయాలేమిటి?

"చేతనాలయ విద్యార్థులు ఇటువంటి పర్యటనల ద్వారా ప్రధానంగా లబ్ధిపొందారు. నిర్వాహకులు చేతనాలయ విద్యార్థులను ఇతర సంఘాలు నిర్వహించే సంస్థలను సందర్శించారు. పిల్లల పార్లమెంట్‌లో పాల్గొన్నారు. పార్లమెంట్ నుండి రెట్టించిన ఉత్సాహంతో విద్యార్థులు తిరిగి వచ్చారు. ఇతర సంస్థల ద్వారా నేర్చుకున్న పిల్లలు మరింత ఐకమత్యంతో వ్యవహరించటం మొదలు పెట్టారు. తద్వారా సమాజాభివృద్ధికి ఉపయోగపడేలా చర్యలు తీసుకున్నారు. మార్పు సాధించటంలో పిల్లల సామర్థ్యాన్ని గుర్తించటానికి ఈ పర్యటనలు ఉపయోగపడ్డాయి. సంచార క్రెంచ్ పార్క్ ఏర్పాటు ఆలోచన సీమాపురి విద్యార్థులకు ఇటువంటి సమావేశాల్లో పాల్గొనటం ద్వారానే సాధించార"ని, చేతనాలయ క్షేత్ర స్థాయి సమన్వయకులు వికాస్ తెలిపారు.

అధ్యాయం 9

# కార్యాచరణ, పునరాలోచన ప్రక్రియ, మరియు ప్రయోగాత్మక ఉదాహరణలు



# కార్యాచరణ, పునరాలోచన ప్రక్రియ, మరియు ప్రయోగాత్మక ఉదాహరణలు

## లక్ష్యం:

ఉమ్మడి సమస్యను పరిష్కరించుకోవడానికి చిన్న చిన్న సమూహాలు కలసి సమాజంలో ఓ ప్రజా ఉద్యమం ప్రారంభమవుతుంది. అది అనంతరం చిన్న గ్రూపులుగా, సంస్థలుగా మారి అనంతరం ఓ ప్రణాళికను రచించుకొని, కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా చిన్న సమస్య నుంచి పెద్ద సమస్య వరకూ అన్నింటిని పరిష్కరించుకుంటారు. సంఘంలో ఉన్న సభ్యులు వారి అనుభవాల నుంచి పాఠాలను నేర్చుకొని వాటిని భవిష్యత్తు కార్యక్రమాల్లో మిళితం చేస్తేనే అసలైన అభివృద్ధి ప్రారంభమై మరింత లోతైన ఫలితాలు సాధించగలరు. ఈ ఉరుకులు పరుగుల జీవితంలో ఒకరికి ఒకరు తోడుగా, ఒకరికి మరొకరు సాయంగా ఉండేందుకు సమాజంలో ఇలాంటి ఉద్యమాలు చేయూతనిస్తాయి లోతైన చర్చలు జరగడానికి పరిశీలనా సమయం బాగా ఉపయోగడపాలి.

ఈ క్రియ – ఫలితం ప్రక్రియ ఇప్పటి వరకూ ఏం జరిగింది అనే విషయాన్ని దాటి ఎందుకు ? ఎలా? అనే ప్రశ్నలను సంధిస్తుంది. వ్యక్తిగతంగా ఎలా జరిగింది? బృందంగా ఎలా జరిగింది? అలా ఎందుకు జరిగిందని ప్రశ్నిస్తుంది. ఇది మామూలు పరిశీలన కన్నా ఎంతో లోతైనది. ఈ ప్రక్రియకు లోతైన ఆలోచనాలు, భావాలు, శరీరం, ఆత్మ అన్ని కలసి ఆలోచించడం అవసరం. మనం ప్రస్తుతం నమ్ముతున్న విషయాలపై ఇది విమర్శనాత్మక కోణంతో ఆలోచిస్తుంది. ఇది మౌనంగా, అర్థం చేసుకుంటూ, మననం చేసుకుంటూ అనుభవాలను సాధించే జీవిత – మరణ చక్రం లాంటిది.

ప్రణాళికల్లో మార్పులు చేసి అలా చేసి ఉంటే ఎలా ఉండేది అన్న ఆలోచనను కూడా ఈ ప్రక్రియ కల్పిస్తుంది.



లోతైన అంతర్గత అవకాశాలు, క్రియలను చూపిస్తుంది. ప్రయోగాత్మక ప్రక్రియలు అనుభవాలతో కూడిన క్రియాత్మక పరిశోధన ద్వారా జనిస్తాయి. దీనివల్ల సభ్యులు మరింత లోతుగా సమాజ క్రియల గురించి ఆలోచిస్తారు.

## సమయ వ్యవధి :-

ఇది చాలా విభిన్నమైన పక్రియ. అందువల్ల ఇది ప్రజా ఉద్యమ కార్యక్రమంతటా సాగాలి. ప్రతి దశ ముగిసిన తర్వాత సంఘాలు ఈ క్రియ - ఫలితం పై సమగ్ర ఆలోచన ప్రక్రియ ద్వారా పరిశీలించుకుంటే ఉత్తమ ఫలితాలు వస్తాయి. ఈ విధంగా భావాలు, ఆలోచనలు, స్పందనలు, ప్రక్రియలు ఎల్లప్పుడు నూతనంగా ఉంటూ కలసి పని చేసేలా సభ్యులకు తోడ్పడతాయి.

## ప్రగతి మార్గంలో ప్రయాణించేందుకు మార్గాలు:-

- సరైన నిర్ణయాలు, క్రియలను ఎంచుకొని వాటిపై చర్యలు జరిపేందుకు గ్రూపులకు అవకాశం కల్పించాలి.
- సభ్యులకు సులువైన అంశం మీదనే చర్చ జరిగి పరిశీలన లోతుగా జరిగేలా సంఘ సభ్యులను ప్రోత్సహించాలి.
- పరిశీలనకు అత్యంత అనువైన నమూనాను గానీ పరిశీలనను గానీ తీసుకోవాలి. తద్వారా ఇందులో పాల్గొనేవారు సులువుగా, సందర్భానుసారంగా ఉందని భావిస్తారు.
- భావాలు, స్థితి, మరియు ఆలోచనలను చార్టులు, బొమ్మలు, నాటకాల ద్వారా విభిన్న మార్గాల్లో చెప్పేలా పాల్గొనేవారిలో స్ఫూర్తి నింపండి.

- సభ్యులు తమ ఆలోచనా పరిధి దాటిపోయి వారి భావాలను, తెలియజేసేలా అవకాశం కల్పించండి వారి శరీర భాషను పరిశీలించండి.
- క్రమబద్ధమైన సంస్థ యొక్క సాధనం, సమూహ సభ్యులకు వారి సొంత ఆలోచనలు మరియు భావాలను లోతుగా పరిశోధించడానికి అవకాశం ఇస్తుంది మరియు వారి అభ్యాసాన్ని గుర్తించి వారి అనుభవం నుండి జ్ఞానాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఈ పద్ధతులు చాలా ఉపయోగకరం, ఇది చాలా ప్రభావవంతమైనది సాధనం కూడా.
- సమూహాలు సౌకర్యవంతంగా ఉండే పి.ఆర్.ఎ. మరియు పి.ఎల్.ఎ. పద్ధతులు అభ్యాసాన్ని సంగ్రహించడానికి వారి స్వంత వినూత్న ఆలోచనలతో చర్య – మదింపు ఉపయోగిస్తూ ప్రత్నామ్నాయంగా, సమూహాలకు కూడా ప్రోత్సహించవచ్చు.
- ఒకే కార్యక్రమానికి సంబంధించి పలు కోణాల్లో సభ్యులు దాన్ని వర్ణించవచ్చు. ఈ బేధం ఇతరులు నేర్చుకోవడానికి ఉపయోగపడతాయి.
- అదే పనిని మళ్లీ చేయాల్సి వస్తే సభ్యులు ఏ మార్గాన్ని ఎంచుకుంటారో చెబుతూ ఈ ప్రక్రియ ముగియాలి. ఏఏ పనులు వారు విభిన్నంగా చేస్తారు? అలాగే ఏఏ పనులు వారు అదే విధంగా చేస్తారో వాటికి కారణాలేమిటో తెలుసుకోవాలి.
- ................. (నేపథ్యాన్ని బట్టి కలపండి లేదా మార్చండి)

## ఉపయుక్త సూచనలు :

- మొదట్లో కష్టంగా ఉన్నప్పటికీ పరిశీలించుకునే ప్రక్రియ సంస్కృతిని సంఘాల్లో పెంచండి.
- తక్కువ అంశాలపై లోతైన చర్చ జరిగినట్లయితే సభ్యులు మరింత ఉత్తమంగా నేర్చుకుంటారు. అది వారికి బాగా పట్టున్న అంశమైతే మరీ మంచిది.
- పరిస్థితిని లోతుగా తెలుసుకోవడానికి ఈ పుస్తకంలో ప్రతి అంశం చివరా ప్రశ్నలు ఉన్నాయి. వాటి ద్వారా మరింత గొప్ప తుది ఫలితాలను సాధించవచ్చు. క్రియ – పరిశీలన పద్ధతిని ప్రారంభించడానికి అవి గొప్ప అవకాశాలు.
- దృష్టంతా పనులు ఎలా జరిగాయి? ఎందుకు జరిగాయి? ప్రజలు ఎలా స్పందించారు అనే దాని మీద ఉండాలే తప్ప విజయాల మీదే ఉండాల్సిన అవసరం లేదు.
- కొన్నిసార్లు సభ్యులు వేరే ప్రాంతాలకు వెళ్ళడం, అక్కడ రోజు వారి పనులు నుంచి విముక్తి పొందుతున్నప్పుడు ఈ ప్రక్రియ నిర్వహిస్తే మరింత ఉత్తమ ఫలితాలను సాధించవచ్చు.
- సంవత్సరానికి రెండు లేదా మూడు రోజులపాటు ఈ పరిశీలన నిర్వహిస్తే బాగుంటుంది.
- ఈ ఆలోచనాత్మక పరిశీలనా ప్రక్రియ కొన్ని సార్లు గాయాలను మాన్పుతుంది. తేడాలను ఎత్తి చూపుతుంది. ఒక్కొక్కరి వ్యక్తిగత హద్దులను గుర్తు చేసుకుంటూనే కలసి ఎలా సాధించవచ్చో తెలియజేస్తుంది.
- కమ్యూనిటీ సభ్యుల మధ్య లోతైన బంధాలు ఏర్పడటానికి, నమ్మకం, స్వేచ్ఛ పెరగడానికి ఇది తోడ్పడుతుంది.

- ఒక విశాలమైన ప్రదేశంలో ప్రజా ఉద్యమం బలంగా సాగుతున్నప్పుడు అక్కడ వారు ఉపయోగించిన పరిశీలనా విధానాన్ని నిశితంగా పరిశీలించి, దాన్ని వేరే చోట్ల కూడా అనుసరించవచ్చు.
- ........... (నేపథ్యాన్ని బట్టి కలపండి లేదా మార్చండి)

## ఉపయోగపడే జాగ్రత్తలు:-

- పరిశీలనా ప్రక్రియను బలవంతంగా రుద్దవద్దు. పాల్గొనేవారు వారికై వారు స్పందించేలా అవకాశం కల్పించండి.
- ప్రారంభంలో సభ్యులు తమను తాము పొగడుకోవడం, విజయాలు చెప్పుకోవడం ఇతరులపై ఫిర్యాదులు చేయడం, వాదనలు, చర్చలు, కుమ్ములాటలు జరుగతాయి. వేరే వారికి తమ ఫీలింగ్స్ చెప్పడానికి కష్టంగా అనిపించవచ్చు. అలాంటి చోట్ల వారిని జాగ్రత్తగా నడిపించండి.
- ఈ ప్రక్రియ లోతైన విషయాలను బయటకు తీసుకొచ్చేది. కనుక కేవలం దీన్ని విజయాలకు లేదా తప్పులను గుర్తించడానికి మాత్రమే వాడవద్దు. పూర్తి స్థాయి పరిశీలన పూర్తయ్యాక పలు ప్రక్రియల ద్వారా వచ్చిన మార్పులను గుర్తించగలగాలి.
- ............ (నేపథ్యాన్ని బట్టి కలపండి లేదా మార్చండి)

## సూచికలు:


- XXX గ్రూపులు లేదా సీబీఓలు ఈ క్రియా మదింపు పద్ధతి గుండా XXX సార్లు వెళ్లాయి.




- XXX మంది సభ్యులు తమ ఫీలింగ్స్‌ను స్వేచ్ఛగా వ్యక్తీకరిస్తున్నామని చెప్పగలిగారు. మరియు XXX మంది సభ్యులు ఇతరులు చెప్పే వాటిని జాగ్రత్తగా విన్నారు.
- XXX మంది సభ్యులు పరిశీలనలో ఇతరులు చెప్పేవి విన్న తర్వాత తమ కోణాన్ని, తమ అభిప్రాయాలను మార్చుకున్నారని చెప్పారు.
- సాధారణంగా గుర్తించలేని విషయాలను పరిశీలన సందర్భంగా గుర్తించి వాటిని మార్చుకున్నామని XXX మంది గ్రూపు సభ్యులు లేదా గ్రూపులు చెప్పాయి.
- XXX మంది ఒకరితో ఒకరికి ఉన్న అనుబంధాన్ని మరింతగా ఈ పరిశీలన ద్వారా పెంచుకున్నామని చెప్పారు.
- సభ్యుల బలాబలాలను గుర్తించడానికి వారి తెలివిని అంచనా వేయడానికి పరిశీలన ద్వారా ఓ అవకాశం దొరికినట్లు అయిందని XXX మంది సభ్యులు లేదా గ్రూపులు తెలిపాయి.
- XXX మంది సభ్యులు పరిశీలన తర్వాత తమ ప్రణాళికను, కార్యక్రమాలను నేర్చుకున్న వాటికి అనుగుణంగా మార్చుకున్నారు.
- ............. (నేపథ్యాన్ని బట్టి కలపండి లేదా మార్చండి)

## చర్య – మదింపు మాదిరి నమూనాలు:


### నమూనా 1 : క్రియ, పరిశీలన, నేర్చుకున్నది మరియు ప్రణాళిక (ఏఆర్ఎల్పీ)




### నమూనా 2 : గిబ్స్ పరిశీలనా గొలుసు (గిబ్స్ జి, 1988)




### నమూనా 3: వ్యవస్థీకరణ సాధనము



## నమూనా 4 : ఇగ్నేషియస్ లోతయిన సంభాషణ – వ్యక్తిగత మరియు మత వివేచన




## మదింపు – బృంద చర్చకు ప్రశ్నలు :

1. సంఘము చర్య – మదింపులో నిమగ్నమై ఉండటంలోను సమూహం యొక్క అనుభవం మరియు ప్రక్రియ ఏమిటి?
2. సభ్యులు పూర్తిగా ప్రతి విషయములో పాల్గొనగలుతున్నారా? అవును, ఎలా? కాకపోతే, ఎందుకు?
3. సభ్యులు ఎదుర్కొన్న కొన్ని సమస్యలు, సవాళ్లు ఏమిటి?
4. మదింపు చివరిలో పాల్గొనేవారి శక్తి స్థాయి ఏమిటి మరియు దాని
5. ప్రక్రియ ఏమిటి?
6. ఈ ప్రక్రియ ద్వారా సభ్యులు నేర్చుకున్న కొత్త విషయాలు ఏమిటి ?
7. ................. (నేపథ్యాన్ని బట్టి కలపండి లేదా మార్చండి)

అధ్యాయం 10

# కలసి పని చేయడం, నెట్వర్కింగ్, అడ్వకసీ



# కలసి పని చేయడం, నెట్వర్కింగ్, అడ్వకసీ

## లక్ష్యం :

ప్రజా కేంద్ర ప్రక్రియల్లో కలసి పనిచేయడం, నెట్వర్కింగ్, న్యాయపరమైన సహాయక చర్యలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. కేవలం ఒకే సంస్థతో కలసి ఉండటం ద్వారా సంపూర్ణ అభివృద్ధిగానీ, హక్కుల గురించి తెలుసుకోవడం, రావాల్సినవి పొందడం జరగదు. వారు ఒంటరిగా మిగిలిపోకూడదు. సమాచారం పంచుకోవడం, కార్యక్రమాలను కలిపి నిర్వహించడం, ఉమ్మడి కార్యాచరణ వంటి వాటి ద్వారా కలసి పని చేయడంతోనే ఇది సాధ్యమవుతుంది. ఒక నెట్వర్క్‌లో వివిధ రకాల సంబంధాలు, బంధాలను బలపరచే మార్గాలు, నమ్మకం, ఒక లక్ష్యం, విస్తారమైన మద్దతు వంటి పలు అంశాలు ఇమిడి ఉంటాయి. దీన్నే మనం ఓ ఆవరణంగా కూడా చెప్పవచ్చు. ఇక్కడ పలు నైపుణ్యాలున్న వారు కలసి పనిచేస్తుంటారు. సంకీర్ణ మరియు భాగస్వామ్య భవనం వంటి వేరే రకాలు కూడా మనకు కనిపిస్తాయి. చట్టాలు, పాలసీలు, నిర్మాణాలం, సంస్థల కార్యక్రమాలు వంటి వాటిని మార్చేందుకు ఉపయోగపడే కార్యాచరణే మధ్యవర్తిత్వ ప్రక్రియ. ఇది క్రింది స్థాయి నుంచి ప్రారంభం కావాలి. వ్యక్తిగతంగానీ, లేదా అనాధికారికంగాగానీ వ్యక్తులను కలసి వారి నిర్ణయాలను ప్రభావితం చేయడాన్ని లాబీయింగ్‌గా చెప్పవచ్చు.

మధ్య వర్తిత్వ ప్రక్రియను ప్రారంభించేందుకు సభ్యులు వారి సొంతగా ప్రయత్నించవచ్చు. లేదా పలు సంస్థలు మీడియా, వ్యక్తులు, కార్యకర్తలు, విద్యావేత్తలు, స్థానిక నాయకులు, వేరే నెట్వర్క్‌లను ఆశ్రయించవచ్చు. మానవ హక్కుల ఆధారిత అభివృద్ధిలో ఉన్న క్లిష్ట ప్రక్రియల కారణంగా వారు ఈ మార్గములను ఎంచుకో వచ్చు. కార్యక్రమాల పరంగా చూస్తే, కొన్ని ఉమ్మడి కార్యక్రమాలను అయినా పరిశీలించుకోవచ్చు. బృహత్తర కార్యచరణకు ముందుగా జనాలను సమీకరించుకోవడానికి, వనరులను సమకూర్చుకోవడానికి విభిన్న నైపుణ్యాలను, నిపుణులను, అనుభవం ఉన్న వారిని సేకరించుకోడానికి ఈ సహకార చర్యలు నెట్వర్కింగ్ బాగా ఉపయోగపడుతుంది. క్లిష్టమైన సమస్యలు, ప్రత్యేకించి పాలసీల విషయంలో అందరూ కలసి పని చేయాల్సిన అవసరం ఉంటుంది. వివిధ సంఘాలు, సంస్థలు, నెట్వర్క్‌లతో కలసి పని చేయడమే అసలు లక్ష్యం. దీని ఫలితం కూడా అదే.

## సమయ వ్యవధి :-

సీబీఓలు, సంఘాలు తమ ఎజెండాను సొంతగా తయారు చేసుకొనేలా దృఢంగా మారేలా ఈ దశ సహకరిస్తుంది. ఒక వేళ అలా చేసుకోలేకపోతే, అదే ఉమ్మడి లక్ష్యం ఉన్న ఇతర సంస్థల, సంఘాలతో కలసి నిర్వహించవచ్చు. సహకారం, నెట్వర్క్ , రెండు చెప్పేది ఉన్న నైపుణ్యాలను, సంఘ నాయకులను ఉపయోగించుకొని ప్రభుత్వాధికారులతో అవసరమైన పనుల చేయించుకోవడం మాత్రమే.

## ప్రగతి మార్గంలో ప్రయాణించేందుకు మార్గాలు:

- ఒకే విధంగా ఆలోచించే సంస్థలు, నెట్వర్కులు, ఉద్యమాలు, వ్యక్తులు, కార్యకర్తలు, మీడియా, స్థానికత నుంచి రాష్ట్ర స్థాయినాయకులు వంటి వాటితో సీబీఓలు కలసి పని చేసేందుకు పూర్తి స్థాయి సమాచారం తయారు చేసుకోవాలి.
- మీడియాతో ఫోన్లు, ఈమెయిల్స్, సమావేశాల ద్వారా సంబంధాలు పెంచుకోవాలి. మీరు చేస్తున్న పనిని వారితో చెప్పడం ద్వారా పరిచయాలు పెంచుకోవచ్చు.
- పలు ఉమ్మడి కమిటీలు, గ్రూపుల్లో కలసి భాగస్వాములుగా పని చేసేలా సీబీఓల నాయకులను ప్రోత్సహించాలి.
- ఒకేలాంటి లక్ష్యాలు కలిగిన మిత్రులు, మిత్ర సంస్థల గురించి చెప్పల్సిందిగా కమ్యూనిటీ సభ్యలను చర్చల ద్వారా ప్రోత్సహించాలి, సహకరించాలి.
- మధ్యవర్తిత్వ చర్చల్లో పాల్గొన్న వారిని గుర్తించి వారిని అభినందించి, వారిని కూడా గ్రూపుల్లో చేరుచ్చకోవడానికి ప్రయత్నించాలి.
- ఇతర నెట్‌వర్క్‌లు పేదల కోసం తీసుకురావాల్సిన పాలసీలకు మద్ధతుగా జరిగే కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందిగా సభ్యులను ఆహ్వానిస్తే సభ్యలను వారితో కలసి నడిపించాలి. దీని వల్ల సభ్యులు ఇతరుల నుంచి నైపుణ్యాలను నేర్చుకొని మధ్య వర్తిత్వ క్రియలను బాగా తెలుసుకుంటారు. ప్రత్యేకించి ప్రభుత్వాధికారుల విషయంలో కూడా ఇది జరుగుతుంది.



- సంస్థకు చెందిన సభ్యులు ఇతర కమిటీలైన స్కూళ్ల కమిటీలు, ఆరోగ్య కమిటీలు, అభివృద్ధి కమిటీల్లో సభ్యులుగా ఉండేలా ప్రోత్సహించండి. దీనివల్ల నిర్ణయాత్మక విషయాల్లో వారు పాలుపంచుకోవడానికి అవకాశం కలుగుతుంది.
- పంచాయితీ రాజ్ సంస్థల యొక్క ప్రాముఖ్యతను గ్రూపులకు సీబీఓలకు తెలియజేయండి. స్థానిక పాలన హక్కు దానిలో ఎలా ఉంటుందో అర్థమయ్యేలా తెలుసుకోవచ్చు. ఎన్నికల్లో పాల్గొనాల్సిందిగా సభ్యులను ప్రత్యేకించి మహిళలను ప్రోత్సహించండి.
- సీఎస్ఆర్ ఎంటిటీలు, దాతృత్వ సంస్థలకు సీబీఓ లీడర్లను పరిచయం చేయండి. కమ్యూనిటీ మంచికోసం పని చేయడానికి సహకరించాల్సిందిగా వాటిని కోరాల్సిందిగా సీబీఓ సభ్యులకు సూచించండి.
- స్థానిక ప్రభుత్వాలు అమలు చేసే పథకాలను, కార్యక్రమాలను గమనిస్తూ, పర్యవేక్షిస్తూ ఉండాల్సిందిగా సభ్యులకు సూచించండి. తద్వారా అధికారులను జవాబుదారీ తనంతో పని చేయించడమేగాక, పొరపాట్లు జరిగినప్పుడు పర్యవేక్షణ ఉపయోగపడుతుంది.
- ................ (నేపథ్యాన్ని బట్టి కలపండి లేదా మార్చండి).

## ఉపయోగపడే చిట్కాలు :

- ఉత్తమమైన ఫలితాల కోసం కలపి పని చేయడాన్ని, అభినందించడం గురించి సభ్యులు చెప్పండి.
- ఆసక్తులను కలుపుకొనిపోవడం, వ్యక్తుల శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకోవడం స్థిర మార్పులకు కీలకాంశాలు.
- కలిసి పని చేయడం, అనుసంధానాలు, నెట్‌వర్కింగ్ వల్ల కేవలం అభివృద్ధి కార్యాచరణ జరగడం మాత్రమే గాక నిర్ణయాత్మక ప్రక్రియల్లో పాల్గొనడానికి అవకాశం కలుగుతుంది.
- కొన్ని ప్రదేశాలలో, బహుళ సంస్థలు భిన్నంగా విద్య, ఆరోగ్యం మరియు పరిశుభ్రత, అర్హతలు, అక్రమ, రవాణా, గృహ కార్మికులు, పిల్లలు మరియు యువత, మధ్య ఒక సహకార విధానం పనిచేస్తాయి, మరియు సంఘ సమగ్ర అభివృద్ధికి నెట్‌వర్క్ సభ్యులు ఎంతో సహాయం చేస్తారు.
- సమస్యలను  గుర్తించడానికి ప్రధాన విధానం మధ్య వర్తిత్వ చర్యలు తోడ్పడతాయి. ఈ అవకాశాన్ని నెట్‌వర్క్‌లు కల్పిస్తాయి.
- ........... (నేపథ్యాన్ని బట్టి కలపండి లేదా మార్చండి)

## ఉపయోగపడే జాగ్రత్తలు :

- నా దారి రహదారి అనే సంస్కృతిని విడనాడి అందరిని కలుపుకొని పోవాల్సిందిగా సూచించండి.
- పలు ఆసక్తులు కలిగిన వారు కలసి పని చేస్తుండటం వల్ల సహకారం చర్యలు, నెట్‌వర్కింగ్ వ్యూహాలు అభివృద్ధి కావడానికి సమస్య కావచ్చు.
- ఉమ్మడి వ్యూహాలు, కార్యాచరణ విషయంలో కొన్ని గ్రూపులు రాజీపడాల్సిన సమయం రావచ్చు.
- కొంత మంది వారు చేసిన పనుల కంటే ఎక్కువగా చేసినట్లు సమాజంలో చూపించుకుంటూ ఉంటారు.
- వేర్వేరు సంస్థల మధ్య ఉన్న పోటీ ఈ ప్రక్రియకు విఘాతం కలిగిస్తుంది.
- సంస్థలు, కమ్యూనిటీ సభ్యుల్లో, సంస్థలే అధికారులు.  వారిలో కమ్యూనిటీ సభ్యులు హక్కుల కార్యకర్తలు. నిర్మాణాత్మకంగా పని చేసేందుకు ప్రజలు సహాయక సంస్థలను ఎదుర్కొని అయిన సిద్ధంగా ఉండాలి.
- .......... (నేపథ్యాన్ని బట్టి కలపండి లేదా మార్చండి)

## సూచికలు :

1. సీబీఓలు XXX  మంది సమర్థులైన మిత్రులను మరియు XXX  ఒకే లక్ష్యం కలిగిన సంస్థలను దగ్గరి గ్రామాల్లో గుర్తించగలిగాయి.

2. XXX సీబీఓలు వివరణను పనులను, వచ్చిన మార్పులను బ్రౌచర్ల ద్వారా వివరించాయి.
3. సీబీఓలు, ఒకే ఆలోచన కలిగిన సంస్థల మధ్య XXX సమావేశాలు జరిగాయి. అందులో ........ సమస్యలపై చర్చించారు.
4. XXX సీబీఓ నేతలు, కమ్యూనిటీ సభ్యులు XXX జిల్లాలో, XXX రాష్ట్రంలో, XXX జాతీయ స్థాయి కార్యక్రమాలు, ప్రచారాలు నిర్వహించారు.
5. XXX అడ్వకసి చర్యలు పేర్ల స్థాయి నుంచి ప్రారంభమయ్యాయి.
6. XXX మంది కమ్యూనిటీ సభ్యులు స్కూళ్లు, ఆరోగ్య, అభివృద్ధి కమిటీల్లో సభ్యులుగా మారారు.
7. XXX సంఘం నేతలు పంచాయితీ రాజ్ ఎన్నికల్లో పాల్గొన్నారు. అందులో XXX- మంది ఎంపికయ్యారు.
8. XXX దాతృత్వ సంస్థలు, లేదా సీఎస్ఆర్‌లను కలిసి సీబీఓ ప్రొఫైల్ ఇచ్చారు.
9. ................ (నేపథ్యాన్ని బట్టి కలపండి లేదా మార్చండి)

## కలిసి పనిచేసి సహకార భాగస్వాములను గుర్తించుట

| సహకార భాగస్వాములు | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | వ్యక్తులు | | సీఎస్ఆర్ లేదా ప్రభుత్వ వనరులు | | సంస్థల మద్దతు | |
| సీబీఓ పేరు | పేరు సంప్రదించు వివరాలు | ఆసక్తి ఉన్న అంశాలు / సమస్యలు | పేరు సంప్రదించు వివరాలు | ఆశక్తి ఉన్న అంశాలు – సమస్యలు | పేరు సంప్రదించు వివరాలు | సమస్యలు |
| సీబీఓ 1 | | | | | | |
| సీబీఓ 2 | | | | | | |
| సీబీఓ 3 | | | | | | |
| సీబీఓ 4 | | | | | | |
| సీబీఓ 5 | | | | | | |

## వనరుల భాగస్వాముల మ్యాపింగ్

| వనరుల భాగస్వాములు | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | వ్యక్తులు | | సీఎస్ఆర్ లేదా ప్రభుత్వ వనరులు | | సంస్థల మద్దతు | |
| సీబీఓ పేరు | పేరు సంప్రదించు వివరాలు | ఆశక్తి ఉన్న అంశాలు, మానవ వనరులు లేదా ఆర్థిక సహకారం | పేరు మరియు వివరాలు | ఆసక్తి ఉన్న అంశాలు | పేరు సంప్రదించు వివరాలు, మానవ వనరులు లేదా ఆర్థిక సహకారం | మానవ వనరులు లేదా ఆర్థిక సహకారం |
| సీబీఓ 1 | | | | | | |
| సీబీఓ 2 | | | | | | |
| సీబీఓ 3 | | | | | | |
| సీబీఓ 4 | | | | | | |
| సీబీఓ 5 | | | | | | |

నెట్వర్క్ అడ్వకసికి సంబంధించి ఇలాంటి ఇతర పట్టికలు కూడా ఉపయోగపడతాయి.



## ధ్యానించటానికి మరియు పంచుకోవడానికి ప్రశ్నలు :

1. కలసి పని చేయడం, నెట్‌వర్కింగ్ మధ్య వర్తిత్వ క్రియలపై సీబీఓలు, సభ్యులు ఎలా స్పందించారు? వారి బలాలు, నేర్చుకున్న అంశాలు, సవాళ్లు ఏమిటి?
2. ఇతరులతో కలసి పని చేయడంలో సీబీఓ నాయకులు ఏమైనా నేర్చుకున్నారా? వారికి అనిపించిన సులువైనవి, క్లిష్టమైనవి అయిన అంశాలేమిటి?
3. ఏయే మార్గాల్లో కలసి పని చేయడం, నెట్ వర్కింగ్ అంశాలు హక్కుల ఆధారిత అభివృద్ధి ప్రక్రియను ప్రతిబింబించాయి.
4. కలసి పని చేయడానికి సీబీఓలకు సహకరించిన ముఖ్యమైన అంశాలు ఏవి? ఎలా?
5. ..... (నేపథ్యాన్ని బట్టి కలపండి లేదా మార్చండి).

## ప్రభుత్వ పరిపాలన విభాగాలలో చేరి మీ స్వరాన్ని వినిపించండి.

సహాయక సంస్థలు నడుపుతున్న జిల్లా స్థాయి, క్షేత్రస్థాయిల్లో పలు ఎన్జీఓలతో కలసి పని చేయడం, నెట్‌వర్కింగ్‌కు సంబంధించిన గుర్తులు మనకు కనిపిస్తాయి. అయితే సంఘ సభ్యుల కంటే సంస్థల యొక్క సిబ్బంది ఎక్కువగా కీలక పాత్రలు పోషిస్తూ ఉండటం చూస్తుంటాము. కమ్యూనిటీ నాయకులు పలు స్థానిక స్థాయి సమావేశాల్లో పాల్గొనడంలోనే అసలైన విజయం దాగి ఉంది. కొందరు స్కూలు కమిటీల్లోనూ, గ్రామాభివృద్ధి కమిటీల్లోనూ, ఆరోగ్య కమిటీల్లోనూ పాల్గొని స్థానిక పాలక సంస్థలతో సంబంధాలు కలిగి ఉంటారు. ఈ సమావేశాలు అడ్వకసీనకు సమాజ సమస్యలను ఎత్తి చూపడానికి మంచి అవకాశం కల్పిస్తాయి. ప్రభుత్వ వ్యవస్థలు మెరుగైన పాలన అందించడానికి ఈ నిర్మాణాత్మక సంబంధాలు దోహదం చేస్తాయి.

అధ్యాయం 11

# స్వచ్ఛంద సేవ, ఇచ్చుట, పంచుకొను



# స్వచ్ఛంద సేవ, ఇచ్చుట, పంచుకొను

## లక్ష్యం:

సంఘ సమీకరణలో మరొక ముఖ్యమైన అంశం స్వచ్ఛంద సేవ, ఇచ్చే గుణాన్ని పెంపొందించుకొనుట మరియు సభ్యుల మధ్యలో పంచుకొనే స్ఫూర్తిని అలవర్చుట. స్వచ్ఛందసేవ అంటే సంఘానికి మీరు మీ సమయాన్ని మరియు మీ సేవను అందించుటకు మీరు చేసుకొనే నిబంధన. అది ఎటువంటి ధనం కానీమారే విధమైన ప్రతిఫలం కానీ ఆశించకుండా మీరు సంఘానికి మీ ఇష్టపూర్తిగా చేసే సేవ సంఘం లోనిసభ్యులు ఇతరులకు సహాయం చెయ్యడానికి తమ సమయాన్ని, సేవను వెచ్చించడం ద్వారా స్వచ్ఛంద సేవా భావాన్ని పెంపొందించుకోవచ్చు.

మానవులుగా మనందరికి సొంత అనుభవం అవసరం. ఈ భావన వలన మన సంబంధ బాంధవ్యాలు కొనసాగుతాయి. పంచుకోవడం అనేది ఒక ప్రక్రియ కాదు. అది ఒక జీవన విధానం. కష్ట సమయాలలో మనకు సహాయం చెయ్యడానికి అనేక మంది ముందుకు వస్తుంటారు. నేటికి కూడా అనేక గ్రామీణ మరియు ఆదివాసి సమూహాలలో అనేక సహాయక సంఘాలు కనిపిస్తాయి. వినియోగదారు పద్ధతి వలన ఈ సహాయక సంఘాల సంస్కృతి అంతరించిపోతుంది. అవసరాలలో ఉన్న పేదలకు సహాయం చెయ్యడం మానవులుగా మనకు ఇవ్వబడిన దైవిక కార్యం, మానవత్వ విలువలు కలిగి, కరుణ మరియు సానుభూతి అను గుణాలు కలిగిన వారు వారికి ఉన్న అతి తక్కువ నుండి కూడా ఇతరులకు సహాయం చెయ్యడానికి ముందుకు వస్తారు.



సంఘంలోని ప్రతి ఒక్కరిని గౌరవంతో చూచుటవలన ఆ సంఘంలోని వాతావరణం ఆరోగ్యకరంగా ఉంటుంది. సామూహిక శ్రేయస్సు, సోదరభావం మరియు సంఘీభావం అను అంశాలపై ఇది ఆధారపడి ఉంటుంది.

పరస్పరం సహాయం చేసుకునే సంఘం పరిపక్వతను మరియు అభివృద్ధిని సూచిస్తుంది. ఇవ్వడం లేక పంచుకోవడం అనేది ఆర్థిక విషయాలకు మాత్రమే వర్తించదు. సమాచారం, జ్ఞానం, ప్రతిభ, శ్రమ మరియు సమయాన్ని వెచ్చించడం వంటి వాటిని కూడా పంచుకోవచ్చు. సంఘంలోని సభ్యులు పేదవారై అత్యల్ప వనరులు కలిగిన వారి వద్ద పంచడానికి చాలా ఉంటుంది. సి.బి.ఓ.లు మరియు గ్రూపులు వారి సంఘంలోని సభ్యులకు సహకారం అందించడానికి దాతృత్వ సంస్థల నుండి సహాయాన్ని తీసుకోవచ్చు. పేదవారికి సహాయం చెయ్యడానికి ఇతరుల నుండి సహాయాన్ని అర్థించడం స్వచ్ఛంద సహాయక ప్రక్రియలో ఒక ఉత్తమమైన అంశం.

## సమయ వ్యవధి

దీనికి ప్రత్యేక సమయం అంటూ ఏమి లేదు, చిన్న చిన్న కార్యాల ద్వారా మన సంస్కృతిలో సమ్మిళితం చెయ్యాలి.

## ప్రగతి మార్గంలో ప్రయాణించేందుకు మార్గాలు

- స్వచ్ఛంద సేవ చేసిన వారి గురించి చర్చిస్తూ, వారి కథలను వింటూ, ఇచ్చుటలోని సంతోషాన్ని వివరిస్తూ సంఘ సభ్యులకు స్వచ్ఛంధ సేవ పట్ల మక్కువ పెరిగే విధంగా వారిని ప్రేరేపించాలి.
- సాటి వారిని గౌరవించడం, సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావం, అందరి మంచి, సంఘీభావం వంటి గుణాలను అలపర్చుకోవడానికి తర్ఫీదు ఇవ్వాలి.

- అవసరతలో ఉన్న వారికి సహాయం చెయ్యడానికి, తమ నైపుణ్యాన్ని, తమ సమయాన్ని స్వచ్ఛందంగా వెచ్చించడానికి సంఘంలోని స్త్రీ పురుషులు మరియు చిన్నారులను, యువతను కూడా ప్రేరేపించాలి.
- "ప్రతి ఒక్కరు ఒకరికి సహాయం చెయ్యాలి" అనే సిద్ధాంతాన్ని అలవర్చుకోవాలి. యువకులు ఇతర యువకులకు, చిన్నారులు చదువులలో వెనుకబడి ఉన్న తమ తోటి వారికి చదువులలో సహాయం చేయాలి.
- అవసరాలలో ఉన్న ఒక్కొక్కరిని వారి ప్రతిభకు తగినట్లు ఒక్కొక్క కార్యకర్తలకు అప్పగించండి.
- మన సంఘాన్ని మరియు సి.బి.ఓ. లను వేరు వేరు సహాయ సంఘాలకు పంపి, పేద వారికి సహాయాన్ని కూడగట్టండి.
- సంఘంలోని అందరు తలో కొంత ధనాన్ని కానీ, వస్తువులను కానీ ఇతరులతో పంచుకోవడం అలవాటు చేసుకోవాలి.
- సాధారణంగా ఒక ప్రత్యేక కారణాన్ని బట్టి అధిక దాతృత్వాన్ని కనబరుస్తారు. కనుక సంఘ సభ్యులకు ప్రేరణ కరంగా ఉండునట్లు సందర్భాలను గుర్తించి సభ్యులను ప్రేరేపించాలి.

## ఉపయుక్తికరమగు సూచనలు :

- తమ సమయము, నైపుణ్యము మరియు సామర్థ్యాలను కొద్ది మొత్తంలోనైనా ఇతరులతో పంచుకొనే ఆలోచన ఉన్న సంఘ సభ్యులను ప్రోత్సహించాలి.
- ప్రతి సంవత్సరం స్వచ్ఛందంగా సేవ చెయ్యడానికి మరియు సంఘ సభ్యులను ప్రోత్సహించడానికి ముందుకు వస్తున్న వారిని గుర్తించి వారికి బహుమతులు అందించాలి.
- స్వచ్ఛందంగా సహాయం చెయ్యడానికి మరియు తమ నైపుణ్యాలను పంచుకోవడానికి ముందుకు వచ్చే కార్యకర్తలకు బహిరంగముగా అభినందించే అవకాశాలను జార విడుచుకోకండి. వారిని అభినందించుట ద్వారా ఇతరులు కూడా ప్రేరేపించబడి స్వచ్ఛందంగా ముందుకు వస్తారు.
- తమకు ఉన్న అతి తక్కువ నుండి కూడా ఇతరులకు సహాయం చెయ్యడానికి ముందుకు వచ్చే వారిని మెచ్చుకోండి.
- .................. (సందర్భానికి తగినట్లు మరికిన్ని ఉపయుక్త కరమైన సూచనలను చేర్చవచ్చు).

## సహకరించు జాగ్రత్తలు :

- సంఘంలోని సభ్యులను స్వచ్ఛంద సేవ చెయ్యడానికి వారి ఇష్టానికి విరుద్ధంగా బలవంత పెట్టవద్దు.
- స్వచ్ఛంద సేవలో మీరు చేసే కొన్ని ప్రయత్నాలు ఫలింపక పోయినా  నిరాశ చెందవద్దు.
- ఈ సేవలో మీ దృష్టి విజయం లేదా అపజయం పై ఉండకూడదు. మొదటిలో మీకు ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు కానీ కాలం గడిచే కొద్ది మీకు సత్ఫలితాలు వస్తాయి.
- ............................ (సందర్భానికి తగినట్లు మరిన్ని జాగ్రత్తలను చేర్చ వచ్చు)

## సూచికలు :

1. సంఘంలోని XXX యువత, XXX పిల్లలు, XXX స్త్రీలు మరియు XXX పురుషులు స్వచ్ఛందం గా తమ నైపుణ్యాలను మరియు సామర్థ్యాలను సంఘంలోని అవసరతలలో ఉన్న వారితో పంచుకో వడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.
2. XXX యువకులు ఇతర యువకులకు వృత్తి విద్యలలో తర్ఫీదు ఇవ్వడానికి ముందుకు వచ్చారు.
3. XXX  పిల్లలు చదువులలో వెనుకబడిన పిల్లలకు చదువులలో సహాయం చెయ్యడానికి ముందుకు వచ్చారు.
4. XXX మహిళా సంఘాలు లేదా స్వయం సహాయక సంఘాలు సహాయం కోసం సాధారణ విరాళా లు నుండి డబ్బును విరాళంగా ఇచ్చాయి.
5. అత్యవసరమైన అవసరాలు ఉన్న ప్రజలు.
6. సంఘంలోని  XXX మంది సభ్యులు పరిసరాలను శుభ్రపరచుటకు ముందుకు వచ్చారు.
7. XXX మంది సభ్యులు వ్యాధిగ్రస్తులను సందర్శించి వారిని పరామర్శించి, వారికి సహాయం చెయ్య డానికి ముందుకు వచ్చారు.
8. సంఘం కోసం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగుతున్నాయి లేదో ... పు రుషులు మరియు XXX స్త్రీలు నిత్యం పర్యవేక్షిస్తున్నారు.
9. సంఘ అభివృద్ధి కోసం XXX ధనం సమకూరింది.
10. XXX శాతం ఆహార వ్యయాలు సంఘంలోని సభ్యులు భరించుటకు ముందుకు వచ్చారు.
11. .................... (అవసరానికి తగినట్లు  సూచికలు కలుపుకోవచ్చు).

## స్వయం పరీక్షా పట్టిక

మీ సంఘ అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు నడిచిన తీరును బట్టి 1 నుండి 5 కొలమానంలో ఈ క్రింద వాటికి మీ అంకెను ఇవ్వండి (1 అతి తక్కువ మరియు 5 అతి ఎక్కువ).

| S. No | Growth areas | Score |
|---|---|---|
| 1. | ఇతరులకు సహాయం చెయ్యడానికి, నా వద్ద ఉన్న వాటిని ఇతరులతో పంచుకోవడంలో నేను అభివృద్ధి చెందాను. | |
| 2. | పేదవారికి, అవసరతలో ఉన్న వారికి సహాయం చెయ్యగలుగుతున్నందుకు గరవ్వపడుతున్నాను. | |
| 3. | అవసరాలలో ఉన్న వారికి నా సమయాన్ని, సహకారాన్ని, నా నైపుణ్యాన్ని పంచగలుగుతున్నాను. | |
| 4. | శిక్షణలలో సంపాదించినా జ్ఞానాన్ని తోటి వారితో పంచుకుంటున్నాను. | |
| 5. | నా ఖర్చులు తగ్గించుకొని ఆ డబ్బును ఇతరులకు సహాయం చెయ్యడానికి వెచ్చిస్తున్నాను. | |
| 6. | నా స్వచ్ఛంద సేవకు సంఘం నన్ను గుర్తించింది. | |
| 7. | సంఘంలోని సభ్యులు స్వచ్ఛంద సేవలో మరియు ఇతరులకు సహాయం చెయ్యడంలో అభివృద్ధి సాధించారు. | |
| 8. | సంఘంలోని చాల మంది సభ్యులు వారి నైపుణ్యాలను, డబ్బును మరియు వారి సమయాన్ని ఇతరులకు సహాయ చెయ్యడానికి వెచ్చిస్తున్నారు. | |
| 9. | సమిష్ఠి అవసరాలకు అందరు చేయూతనిస్తున్నారు. | |
| 10. | పంచుకోవడం, స్వచ్ఛందంగా సహాయం చెయ్యడం వంటి అలవాట్లను సంఘంలోనిసభ్యులు స్వాగతిస్తున్నారు. | |

**గమనిక :** అన్ని సంఘ సభ్యులను స్వీయ – అంచనా మరియు మొత్తం మార్కులు వేయమని అడగండి. వచ్చినా మొత్తం మార్కుల ఆధారంగా సంఘములో సంభాషణ కొనసాగించవచ్చు.

## మదింపునకు – బృంద చర్చకు ప్రశ్నలు :

1. సంఘ సభ్యులు ఎటువంటి సేవ కార్యక్రమాలలో నిమగ్నమైవున్నారు?
2. తోటి వారి పట్ల శ్రద్ధ చూపుతున్నట్లు ఎటువంటి పనుల ద్వారా ఎలా తెలుస్తుంది?
3. తమ వద్ద ఉన్న ఎటువంటి వనరులను పంచుకోవడానికి సభ్యులు ఆసక్తి చూపుతున్నారు?
4. ఏ పనుల ద్వారా సంఘ సభ్యులు స్వచ్ఛంద సేవ అలపర్చుకున్నట్లు తెలుస్తుంది?
5. కుల మతాలకు అతీతంగా స్వచ్ఛంద సేవను చెయ్యడానికి సభ్యులు ముందుకు వస్తున్నారా?
6. ……………… (అవసరానికి తగినట్లు మరిన్ని ప్రశ్నలు చేర్చుకోవచ్చు).


उद्यान विभाग में संचालित योजनायें वर्ष 2014-15
1- जिला औद्यानिक मिशन योजना
आँगनबाड़ी केन्द्र- मिर्जापुर
वि.ख.- चरगावाँ
जनपद- गोरखपुर
कुपोषण को मात, है अपने हाथ

## అంత్యక్రియలకు సహాయం

మధ్యప్రదేశ్‌లోని షాజాపూర్ జిల్లాలో ఉన్న చక్బాజిపూర్ అనే గ్రామంలో మున్నా భాయ్ అనే ఒక స్త్రీ స్వయంసేవ మహిళా సంఘ సభ్యురాలిగా ఉంది. ఆమె భర్త రోజు వారి కూలి చేసుకునేవాడు. మున్నా భాయ్ అత్తగారు మరణించినప్పుడు మరణానంతర కార్యక్రమాలు నిర్వహించడానికి వారి వద్ద డబ్బు లేదనే విషయం మహిళా సంఘ సభ్యులకు అర్థమై వారందరు కలిసి ధనాన్ని పోగుచేసి మున్నా భాయ్ అత్తగారి అంత్యక్రియలు జరిపించారు. కేవలం ధనాన్ని మాత్రమే కాదు మున్నా భాయ్ కుటుంబంలోని విషాదాన్ని కూడా మహిళా సంఘ సభ్యులు అందరు కలిసి పంచుకున్నారు. "అని ఆ సంఘ సభ్యురాలైన తార భాయ్ చెప్పారు.

## కోల్‌కత్తాలోని సోలో బిగాలో ఒక స్కూల్ భవనం నిర్మించాం.

కోల్‌కత్తాలోని సోలో బిగా అనే ప్రాంతం మురికి వాడ మాత్రమే కాదు అది ఒక అనాధికారికవాడ. అక్కడ ఎందరో కటిక పేదరికంలో జీవిస్తున్నారు. అక్కడి చిన్నారులు పాఠశాలకు వెళ్లడం మానేసి చెత్త ఏరుకునే పనులకు వెళ్తూ, సంఘ విద్రోహ కార్యాలకు పాల్పడుతున్నారు. ఈ పరిస్థితిని చూసి మేము ఎంతో కలత చెందాము. అక్కడి వారికి సహాయం చెయ్యడానికి ఎటువంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రాలేని కారణం చేత అక్కడి వారికి సహాయంగా ఉండడానికి, అక్కడి చిన్నారులను విద్యావంతులను చెయ్యడానికి అక్కడ ఒక పాఠశాల భవనం నిర్మించాలని నిర్ణయించుకున్నాం. మొదట ఈ కార్యక్రమానికి సంఘ సభ్యులు అందరు సహకారాన్ని అందించలేకపోయారు. ఈ కార్యక్రమాన్ని ఆమోదించిన వారు కుటుంబనికి 50 రూపాపయలు చొప్పున పోగు చేసి స్కూల్ భవన నిర్మాణాన్ని ప్రారంభించాము. మాలో ఇంజినీర్లు కానీ, నిర్మాణ రంగంలో ప్రవేశం ఉన్న వారు ఎవరు లేరు. కూలి వారిని కూడా నియమించుకోకుండా అన్ని పనులు సంఘ సభ్యులే విడతల వారీగా చేసారు. మొత్తం 3 లక్షల రూపాయలు ఖర్చు అయ్యింది. అంత డబ్బు పోగు చేస్తామని గానీ, సమకూర్చగలమని గానీ మేము ఊహించలేదు. మెల్లగా ఒకొక్క అడుగు ముందుకు వేస్తూ వెళ్ళాం. పని సాగుతున్న కొద్ది మొదట సహకరించని వాళ్ళు కూడా తమ సహకారాన్ని ఇవ్వడానికి సానుకూలంగా స్పందించారు. చివరకు పాఠశాల నిర్మాణం పూర్తి అయిన తర్వాత అందరు ఆశ్చర్యచకితులై చూసారు.

అధ్యాయం 12

# వేడుకలు నిర్వహించుట, సంఘాలకు, సభ్యులకు గుర్తింపు మరియు గౌరవం



# వేడుకలు నిర్వహించుట, సంఘాలకు, సభ్యులకు గుర్తింపు మరియు గౌరవం

## లక్ష్యం:

పేదవారు పట్టణ, మురికివాడల్లో నివసించిన లేదా మారుమూల గ్రామాలలో నివసించిన, సమాజ వేడుకలు వారి జీవితాలలో ఒక అంతర్భాగం. సాధారణంగా, మతపరమైన లేదా సాంస్కృతిక పరమైన స్వభావం పేదవారు కలిగి ఉంటారు కనుక ఈ స్వభావం వలనే ప్రజలు ఒకచోట చేరి ఆనందకరమైన సమయాన్ని గడుపుతారు. ఈ దశ యొక్క ఉద్దేశ్యం, సంఘ సభ్యులు వారి విజయాలను ఒక పండుగల కొనియాడే విధంగా చేయడం, మరియు జన సమీకరణ ప్రక్రియలో మార్పు తీసుకొనిరావటము. పండుగలను కొని యాడటంలో ముఖ్య ఉద్దేశం ఏమిటంటే, ప్రజలు అనుభవించిన, జరిగిపోయిన సంఘటనలను, విజయా లను, మంచిచెడులను ఒక్కసారి గుర్తుకు తెచ్చుకొని, అంతటి విజయాలకు కారకులైన వారిని మరియు వారు చేసిన గొప్ప పనులను గుర్తుచేసుకొంటు కొనియాడటము. దృశ్యమానతలో సమాచార వ్యూహం ఒక అంతరభాగంగా కలిగి ఉంటుంది. దీనివలన సమాజంలోని ప్రతి సభ్యుడికి సమాచారం ఇస్తూ ప్రతి సభ్యుడితో సంబంధాలు కలిగి ఉంటుంది. మంచి పనులను చేసిన సభ్యులకు బహిరంగంగా గుర్తింపు ఇచ్చి మరియు వారికి బహుమతి ఇస్తూ ఉంటే, ఈ చిన్న గుర్తింపు సమాజ సభ్యుల విశ్వాసమును మరియు వారిని సామూహికంగా బలపరచి ఐక్యం చేస్తుంది. దీనివలన ఎంతమంది వ్యక్తులు ప్రేరేపించబడుతారు. ఇలాంటి సంఘటనల వలన పేదలు మరియు బలహీనంగా ఉన్న వారికి ఉత్సాహం కలుగుతుంది మరియు వారి సొంత పురోగతిని తీసుకురావడానికి ఇది ఎంతగానో దోహదపడుతుంది. సంఘము తన జ్ఞానమును మరియు శక్తిని ఇతరులతో ఆనందంగా పంచుకోవటం వలన రాబోవు తరానికి గొప్ప విజ్ఞానమును దాచి పెట్టినట్లే.

## సమయ వ్యవధి:

ఇది నిరంతరం కోనసాగాలి మరియు కాలనుక్రమంగా దశల వారిగా జరగాలి ఇది మూడోవ దశలో ప్రారంభించాలి. మరియు సి.బి.ఓ.లు స్థిరంగా పనిచేస్తున్నప్పుడే సంఘానికి ఒక స్థిరమైన పద్ధతి కలిగి ఉండి ఈ కార్యక్రమాలు చేయవచ్చును.

## ప్రగతి మార్గంలో ప్రయాణించేందుకు మార్గాలు:

- సమూహాలను మరియు సి.బి.ఓ లను ప్రోత్సహించి, అన్ని అంశాలను గుర్తించి మరియు ఒక జాబితా తయారు చేయాలి. అప్పుడే ఈ సంఘ సమీకరణ ప్రయాణంలో, సభ్యులు వారు అర్హులు అని భావిస్తారు. పండుగల జరుపుకుంటారు, గుర్తించబడతారు మరియు గౌరవింపబడతారు. ఇవి మైలురాళ్ళు లాంటివి, నిర్ధిష్టమైన సంఘటనలు కావచ్చు. నాయకులు పరిచర్య, సంఘం సభ్యుల సేవ, బయట కార్యకర్తలు పోషించిన పాత్ర, కార్యకర్తలు వారి వారి సేవ సరిగా చేయకపోతే చేసే ప్రయత్నం అంత వ్యర్థం అవుతుంది.
- కేవలం వ్యక్తుల ఒక్క సేవనే కాకుండా సంఘము ఇక్క సేవలను కూడా మనం గుర్తించాలి.
- వ్యక్తుల లేదా సమూహాల పేర్లలను చర్చించడానికి ముందుగానే, ప్రమాణాల సమితిని లేదా మార్గదర్శక నిబంధనలను తయారు చేసుకోవాలి. సంఘం అంగీకరించిన నిబంధనలు పారదర్శక మరియు లక్ష్యంగా ఉండటానికి ఎంతగానో సహాయపడతాయి.
- అందరూ అంగీకరించిన వాటిని ఏకాభిప్రాయం ద్వారానే సమూహాలు మరియు సి.బి.ఓ.లు ఉద్దేశపూర్వకంగా మరియు సమగ్రమైన వాటి నుండి ఎంచుకోవడానికి మార్గనిర్దేశమైనా జాబితా తయారు చేయాలి.
- సమూహాలు మరియు సి.బి.ఓ.లు ఒక కమిటీ ఏర్పాటు చేయాలి. ఈ నిర్వహణ కమిటీలే ప్రణాళిక, అమలు, పర్యవేక్షణ, ఇతర కార్యక్రమాలకు బాధ్యత వహించాలి. ఈ నిర్వహణ కమిటీ నిర్దిష్ట అంశాలను పరిశీలించడానికి అనేక ఉప కమిటీలను ఏర్పాటు చేయవచ్చు.
- వీలైనంత ఎక్కువ సంఘ సభ్యుల ప్రమేయం ఉండేలా చూసుకోండి.
- సామాజిక వేడుకలలో ఒక భాగాన్ని సంఘ సభ్యుల ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశం కల్పించాలి. సంఘ సభ్యులు, ముఖ్యంగా యువత మరియు పిల్లలు, ప్రేక్షకుల ముందు వేదికల మీద ప్రదర్శనలు చేసినప్పుడు అది చాలా మందికి జీవితాన్ని మార్చే అనుభవంగా ఉంటుంది.

– సంఘ సభ్యులు సాధించిన విజయాలను ఇతరులకు తెలియచేయడానికి, వారికి ఒక్క గుర్తింపు ఇవ్వటానికి ఈ వేదికలు ఎంతగానో ఉపయోగపడతాయి. దీని వలన సంఘ సభ్యులు అందరు కలసి పనిచేసుకోవటాని ఒకరికి ఒకరు సహకారం అందించుకోవచ్చు.

– స్థానిక నాయకులకు లేదా సభ్యులకు నగదుతో గుర్తింపు మరియు గొప్ప బహుమతులు ఇవ్వవలిసిన అవసరం లేదు. అందరి ముందు వారిని ప్రేమతో సన్మానము చేసి గౌరవిస్తే అదే అత్యంత విలువైన బహుమతి. స్థానిక నాయకులను లేదా సభ్యులను సన్మానపత్రం ద్వారా లేదా ప్రశంసా పత్రం

ద్వారా గౌరవించవచ్చు లేదా ముఖ్య ప్రముఖుల పక్కన వేదికపై కూర్చునేలా చేయడం లేదా వారి కథను వారు ప్రేక్షకులతో పంచుకునే అవకాశం కలిపించాలి.

- స్థానిక నాయకులకు లేద సభ్యులకు జరిగిన సన్మానం, స్థానిక, వార్త పత్రికలో, మీడియాలో రేడియాలో వస్తే అది వారికీ ఎంతో గౌరవాన్ని, గుర్తింపుని ఇస్తుంది.
- జరిగినా ప్రతి కార్యక్రమాన్ని సంస్థతో పంచుకోవాలి, దాని వలన నిర్వహణ సభ్యులు సమూహాలు మరియు సి.బి.ఓ.లతో కలసి ఒక్క సమావేశాన్ని నిర్వహించి, కార్యక్రమము ఎలా జరిగింది. బాగా జరిగిందా అని నిర్మాణాత్మక అభిప్రాయాన్ని తీసుకుంటారు. ఇలా చేయటం వలన, భవిషత్తులో జరిగే కార్యక్రమాలకు ఇది చాలా ఉపయోగపడుతంది.
- చేసే ప్రతి కార్యక్రమము బాహ్య ప్రపంచానికి తెలియాలి అంటే వారి విజయగాథలు కరపత్రాల ద్వారా, బ్రోచర్లు, ద్వారా బుకలెట్స్ ద్వారా సోషల్ మీడియా ద్వారా ప్రచురితం చేయాలి. ఇటువంటి సమాచారం తరుచుగా ప్రచురితం కావాలి అందుకు కొంతమంది యువతకు శిక్షణ ఇవ్వాలి.
- ప్రజా గుర్తింపు పొందే కార్యక్రమాలను చేయటానికి అవకాశాలు కలిపించాలి.
- వేడుకలు మరియు బహిరంగ కార్యక్రమాలకు ప్రజలు సహకరించడానికి ఎంతగానో ఇష్టపడతారు. కనుక ఇలాంటి కార్యక్రమాలకి సంఘ  సభ్యుల గరిష్ట సంఖ్యలో పాలుగొనటానికి ప్రోత్సహించాలి.
- ................ (సందర్భం ప్రకారం జోడించండి లేదా సవరించండి)

## ఉపయోగకరమైన చిట్కాలు:

- నిర్వాహక కమిటీ మరియు ఉప కమిటీలు సభ్యులు, పురుషులు, మహిళలు, యువత, పిల్లలుమరియు పిడబ్ల్యుడి సభ్యులతో ఒకటిగా ఉండి, వారికి ప్రతినిధిగా ఉండాలి.
- ప్రతి ఒక్కరి స్వరం వినిపించేలా మరియు ప్రతి ఒక్కరి అభిప్రాయాలు మరియు సూచనలు పరిగణ నలోకి తీసుకొనే విధముగా చర్యలు తీసుకోవాలి.
- సంఘ  సభ్యులు తమ సమయాన్ని, కృషిని, వారికున్న వనరులను కార్యక్రమాలు జరగటానికి తోడ్పడాలని ప్రోత్సహించాలి. వారి సహకారంతో, యాజమాన్యంతో మాత్రమే కార్యక్రమాలు అనుకున్న లక్ష్యాలను చేరగలము.
- అనేక కార్యక్రమాలు నిర్వహించబడితే, అప్పుడు నిర్వహణ సభ్యులు ఒక్కరే కాకుండా అందరికి అవ కాశం ఇస్తే, ప్రతి ఒక్కోరు ఒక్క కార్యక్రమము ఎలా నిర్వహించాలో మరియు వాటిలోఉన్న నైపుణ్యాలను నేర్చుకుంటారు.
- సంఘం సాధించే విజయాలను ఒక దగ్గర (ఐఇసి) భద్రపరుచటానికి సదుపాయాలను ఏర్పాటు చేయాలి.
- ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు సంఘం యొక్క విషయాలను తెలియ చేయాలంటే సంఘము యొక్క వెబ్సైట్ను సిద్ధం చేస్తే మంచిది.
- సమాజం కోసం, సమాజం యొక్క లక్ష్యాన్ని ఒక లోగో రూపంలో తెలియజేయటానికి, ఆ లోగోను సిద్ధం చేయటానికి సామర్థ్యం గల యువతకు శిక్షణ ఇవ్వాలి. సంఘానికి దీని ద్వారా పేరు ప్రతిష్ట లు పెరగటమే కాకుండా మంచి గుర్తింపు కూడా లభిస్తుంది.

– ..................... (సందర్భం ప్రకారం జోడించండి లేదా సవరించండి)

## ఉపయోగకరమైన జాగ్రత్తలు:

- ఉత్తమ వ్యక్తులను ఉత్తమ కళాకారులను ఎంపిక చేసే విధానంలో కార్యకర్తలు కానీ సిబ్బంది కాని కఠినంగా వ్యవహరించవద్దు. ఈ విషయంలో సంఘానికి సంఘ సభ్యులకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలి.
- సంఘ సభ్యులు ఒక కార్యక్రమం నిర్వహించినప్పుడు, ఆనాటి కార్యక్రమంలో, స్థానిక నాయకులను మంచి ఫలితాలను తీసుకొచ్చిన కార్యకర్తలను, ఆనాటి కార్యక్రమంలో హీరోలుగా నిలబెట్టాలి. ప్రభుత్వ అధికారులను, బయటి నుండి వచ్చిన కార్యకర్తలకు, కార్యక్రమ నిర్వాహకులకు సమాన ప్రాముఖ్యత ఇవ్వాలి.
- ................ (సందర్భం ప్రకారం జోడించండి లేదా సవరించండి)

## సూచికలు:

1. XXX గొప్ప కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.
2. XXX వ్యక్తిగతంగా, సంఘముగా, ప్రతి ఒక్కరూ ఒక కార్యక్రమాన్ని నిర్వహించడానికి దాన్ని విజయ విజయవంతం చేయటానికి తమ వంతు సహకారం అందించారు.
3. XXX కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం, సంఘ సభ్యులందరూ వారి యొక్క సమయాన్ని మానవీయ వనరులను కేటాయించడమే కాకుండా ఆర్థికంగా సహాయం అందించారు.
4. XXX కమ్యూనిటీ సభ్యులు హాజరయ్యారు మరియు పాల్గొన్నారు.
5. XXX ఈ కార్యక్రమం ద్వారా ఏజెన్సీలు మరియు వాటాదారులను గొప్ప గుర్తింపు పొందినారు.
6. XXX స్థానిక నాయకులను ప్రశంసించారు మరియు గర్తించారు.
7. XXX కొత్త సంఘ సభ్యులు కొత్త కార్యక్రమాలు నిర్వహించడం నేర్చుకున్నారు.
8. సంఘం సభ్యులు బహిరంగ వేడుకలు చేయటం వలన కొత్త పరిచయాలు మొదలవుతాయి.
9. ........................ (సందర్భం ప్రకారం జోడించండి లేదా సవరించండి)

## సమూహముచే గుర్తించి గౌరవింపబడిన సంఘ సభ్యుల వివరాలు

| వ. నెం. | పేరు | వ్యక్తిగత వివరాలు, స్త్రీ /పు వయసు, వృత్తి, సంఘం | నిర్దిష్ట సహకారం | ప్రభావం |
|---|---|---|---|---|
| 1 | | | | |
| 2 | | | | |
| 3 | | | | |
| 4 | | | | |
| 5 | | | | |

## సమూహముచే గుర్తించి గౌరవింపబడిన సంఘాల వివరాలు


| వ. నెం. | సంఘం పేరు | వివరాలు: సంఘ సభ్యుల సంఖ్య, ఎప్పుడు ప్రారంభించారు, కార్యక్రమాలు | నిర్దిష్ట సహకారం | ప్రభావం |
|---|---|---|---|---|
| 1 | | | | |
| 2 | | | | |
| 3 | | | | |
| 4 | | | | |
| 5 | | | | |

## మదింపునకు - బృందా చర్చ కొరకు ప్రశ్నలు:-

1. ఒక వ్యక్తిని లేక ఒక సంఘాన్ని, చేసిన మంచి పనులకు సన్మానం చేయటానికి సంఘ సభ్యులు ఎలాంటి పద్ధతిని అవలంభించారు?
2. ఒక కార్యక్రమాన్ని ప్రణాళిక చేయటానికి దాన్ని నిర్వహించడానికి సంఘ సభ్యులు ఎక్కువ మందిని భాగస్తులు కావటానికి ప్రయత్నించారా? అవునా, అయితే? దానినిసంఘ సభ్యులు ఎలా సాధించారు?
3. ఒక సంఘ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రధాన అవరోధాలు ఏమిటి మరియు ఎలా వారు వ్యవహరించారు?
4. జరిగిన సంఘటనలు సంఘ నాయకులపై మరియు సంఘం సభ్యులు ఎలాంటి ప్రభావం చూపాయి?
5. సంఘ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా సమాజం నేర్చుకున్నవి ఏమిటి.
6. సంఘ కార్యక్రమాలు, సంఘం సాధించిన విజయాలు, ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరటానికి, తెలియచేయటానికి, సంఘ సభ్యులు తీసుకున్న నిర్ణయాలు ఏంటి? ఉపయోగించిన సాధనాలు ఏమిటి?
7. సంఘం నిర్వహించిన కార్యక్రమాలను చూడటం ద్వారా ప్రభుత్వ అధికారులు, స్థానిక రాజకీయ నాయకులు అతిథులు మరియు ఇతరుల స్పందన ఏమిటి?
8. ......................... (సందర్భం ప్రకారం జోడించండి లేదా సవరించండి)

అధ్యాయం 13

# క్రియాశీల సహాయక సంస్థ యొక్క పాత్రలో మార్పు



# క్రియాశీల సహాయక సంస్థ యొక్క పాత్రలో మార్పు

## లక్ష్యం :

సంఘ సమీకరణ యొక్క ముఖ్య లక్ష్యం. ఒక నిర్ధిష్ట పద్ధతి ప్రకారం సభ్యులను నడిపిస్తూ, వ్యక్తిగతంగా మరియు సామూహికంగా కూడా వారి వారి బాధ్యతలను ఎరిగి సన్నద్దులై, సాధికారతను సాధించడం. ఈ పుస్తకంలో అనేక దశలలో స్పష్టము చేసినట్లు, సహాయ సంస్థ సహాయకుని పాత్రను మాత్రమే చేస్తుంది. సంఘంలోని అన్ని కార్యక్రమాలు సంఘ సభ్యులు, సి.బి.ఓ.లు నిర్వహించవలసి ఉంటుంది. సంఘంలోని సభ్యుల నమ్మకం, విశ్వనీయతలను బట్టి క్రియాశీల సహాయక సంస్థ తన పాత్రను మార్చుకోవలసి ఉంటుంది. ఈ దశ "నిష్క్రమణ" లేక "ఫేస్ అవుట్" ప్రక్రియ అంటారు.

"నిష్క్రమణ" లేక "ఫేస్ అవుట్" అనే పదాలు పత్రాలు మార్పును సూచించకపోయినా ఈ పుస్తక రచయితలు ఈ దశను "క్రియాశీల సహాయక సంస్థ యొక్క పాత్ర మార్పు" అని అన్నారు. సంఘం దృష్టి నుండి చూస్తే వందశాతం తమ కార్యాచరణ సంఘమే నిర్వహించు దశ అని కూడా అనవచ్చు.

సభ్యుల యొక్క సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకొని సంఘము మరియు సంస్థ తమ బాధ్యతలను తిరిగి నిర్దేశించుకోవడానికి ఈ దశ ఒక ఆహ్వానము వంటిది. దీని ఉద్దేశం సంస్థను మరియు సంఘాన్ని విడదీయడం కాదు. సంఘం యొక్క కార్యక్రమలలో సంస్థ యొక్క ప్రమేయాన్ని క్రమంగా తగ్గించి, సంఘమే తమ అవసరాలను చూసుకునే సామర్థ్యాన్ని కలిగించడం. సంఘానికి, సంస్థ అన్ని విషయాలలో సహకారం అందించే దశ నుండి అత్యవసరాలలో మాత్రమే సంఘానికి సహాయం అందించే దశకు చేరుతుంది.

ఏమేరకు సంస్థ జోక్యం ఉండాలనేది సంస్థ మరియు సంఘం క్షుణ్ణంగా చర్చించుకోవాలి. మరో విధంగా చెప్పాలంటే రాతపూర్వకంగా దీనిని నిర్ధారించుకోవాలే గాని కాకతాలీయంగా అనుకోకూడదు.

## కార్యాచరణ మరియు ప్రణాళిక:

ఈ క్రియాశీల సహాయక సంస్థ యొక్క పాత్రలో మార్పు అను అంశము సంఘాన్ని స్థాపించే సమయంలోనే చర్చించుకోవాలి. మెదటిలో దీనిని గురించి బహిరంగముగా చెప్పలేకపోయినా, దీనిని గూర్చి తప్పనిసరిగా చర్చించుకోవలసిన ఆవశ్యకత ఉన్నది. ఈ ప్రక్రియను సంఘ సమీకరణ ఉచ్ఛ స్థితిలో ఉన్న సమయంలో సంఘాలు మరియు సి.బి.ఓ.లు కలిసి పని చెయ్యడం నేర్చుకున్న తర్వాత ప్రారంభించాలి. సాధారణంగా ఈ ప్రక్రియ సజావుగా జరగడానికి కనీసం మూడు సంవత్సరాలు పడుతుంది.

## ప్రగతి మార్గంలో ప్రయాణించేందుకు మార్గాలు

- సంస్థ యొక్క క్రొత్త రూపాంతరంను గూర్చి సభ్యులు అందరు చర్చించుకోవాలి. సంఘంలోని సభ్యుల పరిణతిని దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛంద సేవా సంస్థ యొక్క ప్రమేయాన్ని తగ్గించడం యొక్క ఆవశ్యకతను సంఘ సభ్యులు అందరు అర్థం చేసుకోవాలి.
- పలు దశలలో చర్చలు జరిపి ఒక నిర్ధిష్టమైన “ఫేజ్ అవుట్” ప్రణాళికను తయారు చేసుకోవాలి. సంఘ సభ్యులు మరియు సి.బి.ఓ.లు మరింత ఆత్మ విశ్వాసంతో పని చెయ్యడానికి ప్రేరేపించాలి.
- ప్రణాళిక సజావుగా జరుగు సమయం వచ్చు వరకు అందరు సమన్వయము కలిగి నడుచుకోవాలి. కొన్ని సార్లు సహాయక సంస్థలో పని చేసే వారితో అనుబంధం వలన కొంత ఇబ్బందులు కలగవచ్చు.
- ఈ ప్రణాళికకు రెండు దశలు ఉండవచ్చు. రూపాంతర దశ మరియు పాత్ర మారిన స్వచ్ఛంద సేవా సంస్థ
- పై రెండింటిలో ఒక దశను మాత్రం ఖచ్చితమైన సమయంలో పూర్తి చెయ్యవలసి ఉంటుంది. ఈ విషయాన్ని సంఘ సభ్యులందరికి మరియు భాగస్వాములకు తప్పనిసరిగా తెలియజేయవలసి ఉంటుంది.
- రూపాంతర ప్రక్రియలో భాగంగా సహాయక సంస్థ ఏ విషయాలలో తమ సహాయాన్ని అందిస్తుందో వాటిని గుర్తించి ఆయా పనులకు ప్రత్యామ్నాయాలను చూడ వలసి ఉంటుంది. సంఘంలోని సభ్యులు భవిషత్తులో రానున్న సవాళ్ళను ఎదుర్కోవడానికి సన్నద్ధంగా ఉండడానికి ఈ దశను ప్రతి నిత్యం పునర్విచారించి చూస్తూ ఉండాలి.
- స్వచ్ఛంద సేవా సంస్థ యొక్క ప్రమేయాన్ని గురించి సంఘ నాయకుల వద్ద నుండి మరియు ఇతర సభ్యుల ఉండి సలహాలను తీసుకుంటూ యన్.జి.ఓ. యొక్క పాత్రను నిర్ణయించాలి. యన్.జి.ఓ. సంస్థ భవిష్యత్తులో ఎటువంటి పాత్రను పోషించాలనే విషయాన్ని నిర్ధిష్టంగా నిర్ణయించుకోవడంలో అందరు ఏకాభిప్రాయానికి రావాలి.

## సహాయపడు చిట్కాలు

- సంఘం యొక్క ప్రస్తుత పరిస్థితిని మరియు ఆరంభ దశలోని పరిస్థితిని పోల్చి చూసుకోవాలి. దీని ద్వారా సభ్యులందరు సంఘం యొక్క శక్తి సామర్థ్యాలను గ్రహించి భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు సాగగలం అనే నమ్మకం కలుగుతుంది.
- రూపాంతర ప్రక్రియ సజావుగా మరియు సంతోషంగా సాగడానికి పూర్వ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కృతజ్ఞతా సదస్సులను ఏర్పాటు చెయ్యాలి.
- రూపాంతర ప్రణాళిక ఎంతో శక్తివంతమైనది మరియు క్రియాశీలమైనది అయి వుండాలి. తద్వారా సంస్థ మరియు సంఘంలోని సభ్యులు ప్రతి ఆరు నెలలకు ఒకసారి సంఘం యొక్క అప్పటి స్థితిని ఆ ప్రణాళికతో పోల్చి చూసుకునే అవకాశం ఉంటుంది.
- 8 నుండి 9 సంవత్సరాల సంఘ సమీకరణ ప్రక్రియలో రూపాంతర ప్రక్రియకు సుమారు 3 సంవత్సరాలు సరైన సమయం అవుతుంది.

## ఉపయుక్తకరమైన జాగ్రత్తలు

1. కొనసాగించుటకు ఎప్పుడూ కారణాలు మరియు సమర్థనలు ఉంటాయి. సుదీర్ఘ సహకార మరియు ఆధారపడే పద్ధతికి ప్రలోభితులవడం మానివేయాలి.
2. ఆకస్మాత్తుగా నిష్క్రమించడం మానుకోవాలి.
3. సంస్థాగత ఆలోచనాల ప్రకారం నడవడం కానీ, రూపాంతర ప్రక్రియ అనంతరం సహాయక సంస్థ పాత్రను గూర్చి గానీ ఎటువంటి ప్రమాణాలు చెయ్యరాదు. ఎటువంటి నిర్ణయమైనా సమిష్టిగా తీసుకోవాలి.

## సూచికలు:–

1. XXX గ్రూపులకు మరియు XXX లకు రూపాంతర ప్రణాళికను గూర్చి తెలియజేయడమైనది.
2. XXX గ్రూపులకు మరియు XXX సి.బి.ఓ.లు సంఘ అభివృద్ధి ప్రక్రియను ముందుకు తీసుకు వెళ్ళుటకు సన్నద్ధంగా ఉన్నారు.
3. XXX గ్రూపులకు మరియు XXX సిబిఓలు రూపాంతర ప్రక్రియ సాఫీగా కొనసాగుటకు స్థిరత్వ ప్రణాళికను ఆకళింప జేసుకున్నారు.
4. XXX గ్రూపులకు మరియు XXX సిబిఓలు స్థిరత్వ ప్రణాళికకు కావలసిన వనరులను సిద్ధం చేసియున్నారు.

5. XXX గ్రూపులకు మరియు XXX సంఘ సభ్యులు తమ సంఘాన్ని స్వంతగా నడిపించుటకు గర్వపడుతున్నారు.

6. XXX గ్రూపులకు మరియు XXX సిబిఓలు సహాయక సంస్థ యొక్క ఈ క్రొత్త పాత్రను ఒక మంచి పరిణామంగా గమనించారు.

## దశ – మార్పిడి యొక్క ఫలితాలు ఏమిటి?

| క్రమ సంఖ్య | సంస్థ అందించిన ముఖ్యమైన సేవలెంటీవి | సుస్థిరత ప్రణాళికలు మరియు సంఘము యొక్క యంత్రాంగాలు | వ్యక్తి లేదా సమూహం లేదా సంస్థ |
|---|---|---|---|
| 1. | శిక్షణ లేదా సామర్థ్యమును పెంచటం | | |
| 2. | ప్రభుత్వంతో మరియు ఇతర సంస్థలతో సమన్వయము | | |
| 3. | సహకారం, నెట్‌వర్కింగ్ మరియు పొత్తులు | | |
| 4. | ప్రత్యక్ష అనుభవ జ్ఞాన సముపార్జన మరియు పరస్పరం ఇరువురు నేర్చుకొనుట | | |
| 5. | చర్య – మదింపు మరియు నేర్చుకున్నది కార్యాచరణలో పెట్టడం | | |
| 6. | స్వచ్ఛంద సేవా ఇచ్చుట మరియు పంచుకోవటం | | |
| 7. | దశలవారీగా సమగ్ర రిపోర్టును తయారుచేయటం | | |
| 8. | మానవ వనరుల సమీకరణ | | |
| 9. | ఆర్థిక వనరులు సమీకరణ | | |
| 10. | వేడుకలు లేదా బహిరంగ కార్యక్రమాలను నిర్వహించడం | | |
| 11. | ఏమైనా ఇతరములు | | |

## మదింపునకు - బృంద చర్చలకు ప్రశ్నలు:

1. గ్రూపులకు మరియు సి.బి.ఓ.లకు ఈ రూపాంతర ప్రక్రియ యొక్క ముఖ్య ఉద్దేశం అర్థమైందా? దీనికి సంబంధించిన చర్చలు ఎలా కొనసాగాయి?
2. ఈ ప్రక్రియను గూర్చి బహిర్గత వాటాదారుల యొక్క స్పందన ఎలా ఉంది?
3. రూపాంతర ప్రణాళికలో ఏ దశను అమలు చెయ్యడం అత్యంత కష్టరతంగా ఉంది?
4. తమంతట తాము స్థిరపడటానికి ఏ విభాగాలలో కష్టతరం మరియు ఏ విభాగాలలో సులభం అని సంఘం అనుకుంటుంది.
5. మునుపటి సంవత్సరాలతో పోలిస్తే ఏ విధంగా, చివరి దశలో సంస్థను సులభతరం చేయడం భిన్నంగా ఉంటుంది?
6. ......................... (సందర్భం ప్రకారం జోడించండి లేదా సవరించండి)



# తుది పలుకులు

సంఘ సమీకరణ ప్రక్రియలలో అభివృద్ధికి పాటుపడుతున్న ప్రతి ఒక్కరికి ఈ పుస్తకం “ఒక సహచరుని” లాంటిది. అనుభవ పాఠలా ద్వారా, సంఘ సమీకరణ అభివృద్ధి నాలుగు స్తంభాలపై నిర్మించబడింది. 12 దశల ప్రక్రియను అభివృద్ధి చేస్తున్నప్పుడు, ఈ నాలుగు స్తంభాలు సంఘ సమీకరణ అభివృద్ధికి పునాదిగా నిలిచాయి. ఈ నాలుగు స్తంభాలను బలపరచాలని, ముందుగా సూచనలను, సలహాలను ప్రారంభ దశలోనే అభివృద్ధి చేశాము.

**మొదట,** ఈ చేపుస్తకం సహకారంతో సంఘం సభ్యులను ‘డ్రైవర్‌గా ముందు సీట్లో కూర్చోపెట్టి (ఎన్.జి.ఓ.ఎస్.) ఎన్జీఓలు, కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమానికి ముందుండి నడిపించటానికి మరియు ముఖ్య పాత్ర పోషించమని ఆహ్వానించాము. సిద్ధాంతపరంగా, చట్టపరముగా కార్యక్రమాలు ఆమోద యోగ్యంగా ఉన్నప్పటికి ఆచరణలో చాలా కష్టం ఉంటుంది. చాలా మంది అభ్యాసకుల వాదన ఏమిటంటే పట్టణ మరియు ఎక్కువగా గ్రామీణ పేదలు సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ వివక్షకు బలి అవుతున్నారు. ఈ వివక్ష చాలా లోతుగా మరియు ప్రబలంగా ఉంది. దీని వలనా పేదవారు విమర్శనాత్మకంగా విశ్లేషించి మరియు ప్రశ్నించే సామర్థ్యాన్ని కోలిపోయారు. దానికి తోడుగా, వారిలో ఎక్కువ మందికి విద్య నైపుణ్యాలు, సామర్థ్యాలు మరియు ప్రేరణ లేదు. కాబట్టి, సంఘ సభ్యులను డ్రైవర్ సీట్‌లో కూర్చో పెట్టట ం ప్రమాదకరం అంతేకాకుండా చాలా మంది సభ్యులు “మార్పు తయారీదారులు” కాకుండా ‘ఆటలో మ ంక్కలు’గా మిగిలిపోతారు. ఈ వాదన అందరిచే పాక్షికంగా అంగీకరించబడింది. దీనికి ఇంకో మార్గం కూడా ఉంది. సంఘ సభ్యులు తమ జీవితాన్ని మెరుగుపర్చుకోవాలనీ కోరిక ప్రతి ఒక్కరికి ఉంటుంది,

ఈ వాదనను ఎవరు వ్యతిరేకించరు. ఎంత నిస్సహాయస్థితిలో ఉన్నప్పటికి, పేదవారు గట్టి నమ్మకంతో మంచి జీవితం కోసం పరితపిస్తుంటారు. ఎన్ని అవరోధాలు ఉన్నప్పటికీ, పేదవారు సంఘీభావం, సోదర భావం, పంచుకోవటం, న్యాయం పట్ల గౌరవము, పేదల పట్ల ఆదరణ అనే ఈ సుగుణాలను, విలువలను ఆచరిస్తారు మరియు పాటిస్తారు.

సంఘ సమీకరణ యొక్క ముఖ్య ఉద్దేశం సంఘ సభ్యులలో ఉత్తమమైనవి తీసుకొని రావాలని మరియు వారి యొక్క సామూహిక జ్ఞానం ఉపయోగించాలని చివరికి సంఘ సభ్యులే సంఘ అభివృద్ధికి నిరంతర సారధులు కావాలి, వారి చేతులో సంఘ భవిష్యత్తు ఉండాలని మా కోరిక.

**రెండవది :** నమూనా అభివృద్ధి ప్రక్రియ పరంగా ఉద్దేశపూర్వక మార్పు జరుగుతుంది. ఈ రోజు పిలుపు స్వచ్ఛంద లేదా పేదరిక నిర్మూలన కార్యక్రమాల నుండి హక్కుల ఆధారిత సామాజిక కార్యాచరణ నమూనాగా రూపాంతరం చెందింది. వ్యక్తుల సంరక్షణ మరియు హాని కలిగించేవారు వ్యక్తులు చర్చించలేనివారు, సామూహిక మేధస్సు పై ప్రాధాన్యత ఇస్తారు సంఘం మరియు విధితో చర్చలు జరపడానికి పౌరులుగా వారి ఉమ్మడి బలం బేరర్లు. సరళీకరణ, ప్రైవేటీకరణ మరియు ప్రపంచీకరణ యుగంలో, ఇక్కడ రాష్ట్రాలు వారి రాజ్యాంగ బాధ్యతలు మరియు నిబద్ధత నుండి తప్పుకుంది. ఇది అభివృద్ధి ప్రకారం అన్ని పౌరసత్వ ప్రసంగ, ప్రాథమిక స్థానాన్ని ఆక్రమించడం చాలా ముఖ్యమైనది.

**మూడవదిగా,** సంఘం నేతృత్వంలోని లేదా ప్రజల నేతృత్వంలోని ప్రక్రియను నిర్ధారించడం ఒక వ్యూహం. క్రమంలో ఈ ప్రక్రియను సులభతరం చేయడానికి, సమాజ – జ్ఞానాధారిత సంస్థ ఏర్పాటు చాలా కీలకం. సంఘ సభ్యుల యొక్క భాగస్వామ్య అవగాహనను పెంపొందించడానికి వీలు కల్పిస్తుంది. మిషన్, విలువలు మరియు సమాజానికి ఒక సాధారణ దృష్టితో కట్టుబడి ఉంటాయి. సభ్యులు క్రమంగా జ్ఞానం మరియు నైపుణ్యాలు పెంపొందించుకుంటారు, శిక్షణ పొందుతారు ప్రజా స్వామ్య పద్ధతిలో సమాచార నిర్ణయాలు తీసుకోవడం, ప్రక్రియ అంతా అత్యవసర ఫలితాల వలె విజయ గాథలు ఎంత ముఖ్యమో, నేర్చుకునే సామర్థ్యం కూడా అంతే సమానంగా ముఖ్యమైనది. సంఘంలో అభ్యాసం అంతర్గతీకరించబడితే, అప్పుడే ప్రజలు నిజంగా గొప్ప శక్తిని పొందుతారు మరియు స్వతంత్రంగా సొంత నిర్ణయాలు తీసుకొని వారి మార్గాన్ని వారే నిర్మించుకోగలరు. సంఘం సభ్యులు ఈ ప్రక్రియను సొంతం చేసుకోవాలి మరియు అదే వారు వేసే ప్రతి అడుగును నిర్ణయిస్తుంది. సహనం, పట్టుదల మరియు సున్నితత్వం ప్రతి సంఘానికి చాలా కీలకమైనా అంశాలు.

**నాల్గవది:** అభివృద్ధి ప్రక్రియ కేవలం ఆర్థిక ప్రశ్న మాత్రమే కాదు, దాని గురించి ఒక వైఖరి మరియు సాంస్కృతిక మార్పు మరియు కలిసి కలలు కనే సామర్థ్యాన్ని పెంపొందించడం. పేదలు ఆధిపత్య మరియు పాలకుల చేత దేనికి పనికిరాని వాళ్ళని, అంటరాని వారని, నిరక్షరాస్యులను మరియు తాగుబోతులని కొన్ని సందర్భాలలో చివరికి “నేరస్తులని” పిలువబడేవారు. ఇలాంటి సమయములో, పేదవారిలో సానుకూలతలో చన, స్వీయధృవీకరణ, ఇతరుల ప్రశంసలు మరియు స్వచ్ఛంధ సేవకుల వలె తయారుకావడం, ఇవ్వడం, పంచుకోవటం వారిలో అపారమైన ఫలితాలను ఇస్తుంది. పేదలను, సంఘ సభ్యులను బహిరంగంగా ప్రశంచినప్పుడు వారికీ ఎక్కువ అవకాశాలు ఇచ్చినప్పుడు వారి కొత్త ఆలోచనలను తెలియచేయడానికి అవకాశం ఇచ్చినప్పుడు, సంఘ ప్రయోజనాలకు వారి చేసిన సహాయ సహకారాన్ని గుర్తించి వారికి బహిరంగంగా సన్మానం చేసినప్పుడు వారి విజయ గాథలు ప్రజల ఎదుట కనిపిస్తాయి. ఇలా చేయటంవలన సంఘ ప్రక్రియ దీర్ఘకాలంలో స్థిరంగా ఉంటుంది. ఈలాంటి క్రియ దశలను మనము ‘అమూల్యమైన పెట్టుబడులుగా భావించాలి’.

కోవిడ్-19 దేశ అభివృద్ధి పరిస్థితులను తీవ్రంగా ప్రభావితం చేసింది. నిరుద్యోగం, బాధమాయమైన వలసలు మరియు తిరుగు వలసలు, సామాజిక భద్రతా చర్యల నుండి ప్రభుత్వం ఉపసంహరణ, మరియు రక్షణ చట్టాలను బలహీనపరచడం వీటివలన ఇప్పటికే చాలా మంది పేద మరియు మధ్య తరగతి పేద లకు తీవ్రమైన ఇబ్బందులు కలిగాయి. ప్రభుత్వాలు నిస్సహాయముగా నిలిచి ఉండటం మరియు వారి ద్వంద వైఖరిని దేశ పౌరులు గ్రహించారు. ప్రజా పాలన కనపడటం లేదు. ప్రజలు రహస్య రాజకీయ మరియు ఆర్థిక ఎజెండా అర్థం చేసుకున్నారు. జాతీయంగా మరియు ప్రపంచ వ్యాప్తంగా శాసనసభ బ్యూరోక్రసీ, న్యాయవ్యవస్థ మరియు అత్యాశగల వ్యాపార తరగతులు అన్ని కలిసి అపవిత్రమైన ఒక్క కూటమిగా ఏర్ప డినవి. కొత్త లాభదాయకమైనా ఉదారవాద నమూనా వాటిని విఫలచేసింది. కలిగిన ఈ శూన్యతను ప్రజల స్వరాలతో, పౌరులుగా గౌరవప్రదంగా జీవించాలనే వారి కోరికతో నింపాలి మరియు స్థిరమైన మంచి పర్యావరణలో అనుకూలమైన జీవనం జీవించాలనే ఆశను నెరవేర్చాలి. గతంలో కంటే, కోవిడ్ తరువాత సామూహిక బేరసారాల కొత్త యుగంలో, కొత్త సాధారణ దృష్టాంతంలో ప్రజల నేతృత్వంలోని సమాజ సమీకరణ చాలా ప్రాముఖ్యతను కలిగివుంది.

పరిచయ అధ్యాయంలో పేర్కొన్నట్లుగా సంఘం నేతృత్వంలోని అభివృద్ధి ప్రక్రియ కోసం ప్రయత్నం జరుగుతుంది. అందువలన 12 దశలను సమగ్రంగా లేదా సూచనాత్మకంగా పరిగణించకూడదు. ఈ దశలు వాస్తవికతలకు సందర్భోచితంగా ఉండాలి. సంస్థ 12-దశల పద్ధతులను, ఈ నాలుగు స్తంభాలను జాగ్రత్తగా చూసుకోవడం అనే అంశమును సంఘ సభ్యులు చాలాకాలం గుర్తుంచుకుంటారు.





# Select Bibliography

Boud, D., and N. Miller. (1997). *Working with Experience: Animating Learning*. London: Routledge

Dernbach, J. C. (2003). 'Achieving sustainable development: The Centrality and multiple facets of integrated decision-making'. *Indiana Journal of Global Legal Studies*, 247-285.

Gerard McElwee et. al. (2017). "Conceptualising animation in rural communities: The Village SOS case".

Gibbs, G., (1988). Learning by Doing: A guide to teaching and learning methods. Further Education Unit. Oxford Polytechnic: Oxford.

Heinrich C. J., (2002). "Outcomes-based Performance Management in the Public Sector: Implications for Government Accountability and Effectiveness". *Public Administration Review*, Vol. 62, No. 6, pp. 712–725.

Kenny, S. (2007). *Developing Communities for the Future* (3rd ed.). South Melbourne: Thompson.

Kovach, Margaret. (2009). *Indigenous methodologies. Characteristics, conversations and contexts*. Toronto: University of Toronto Press. p. 171.

Osborne, S. (2002). *Public Management – A Critical Perspective*, London: Routledge.

Schnarch, B. (2004). Ownership, control, access, and possession (OCAP) or self-determination applied to research: A critical analysis of contemporary First Nations research and some options for First Nations communities.

Smith, R. (2013). "Developing and Animating Enterprising Individuals and Communities: A Case Study from Rural Aberdeenshire, Scotland." *Journal of Enterprising Communities, People and Places in the Global Economy* 6 (1): 57–83.

Spivak, G.C. (1988). *Can the Subaltern Speak?* Basingstoke: Macmillan, 1988.

Stoddart, H. (2011). *A Pocket guide to sustainable development governance*. Stakeholder Forum.

Strauss, Anselm L. (1978). "A Social World Perspective", *Studies in Symbolic Interaction* 1: 119-128.



**డాక్టర్ జోసెఫ్ గ్జేవియర్ ఎస్.జె.**

డాక్టర్ జోసెఫ్ గ్జేవియర్ ఎస్.జె. గారు మాస్టర్స్ ఇన్ హ్యూమన్ రైట్స్, హ్యూమన్ రైట్స్ మరియు క్రిమినోల జిలో పి.హెచ్.డి. చేశారు. జెస్యూట్స్ఇన్ సోషల్ ఎక్షన్ ఇన్ సౌత్ ఏషియాలో కార్యనిర్వహణ అధికారిగా 2001 నుండి 2007 వరకు పనిచేశారు. ఐ.యస్.ఐ. ఢిల్లీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా మరియు "సోషల్ యాక్షన్" అనే త్రైమాసిక జర్నల్‌కు ఎడిటర్‌గా 2012 నుండి 2015 వరకు పనిచేశారు. జెస్యూట్ రెఫ్యుజి సర్వీస్ రోమ్‌లో డిప్యుటి ఇంటర్నేషనల్ డైరెక్టరుగా 2017 నుండి 2019 వరకు పనిచేసారు. ఈయన ఐదు పుస్తకాలను వ్రాసారు.మరియు ఆయన రాసిన 20 ఆర్టికల్స్‌ను వివిధ ప్రముఖ జోర్నల్స్‌లో ప్రచురించటం జరిగింది. వీరు 6 మూల్యాంఖన అధ్యాయనములు నిర్వహించారు. 'లోక్‌మంచ్' ఫౌం డర్స్‌లో ఈయన ఒకరు. ఈయన పరిశోధన విధానాలు, వ్యూహాత్మక ప్రణాళిక, ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్ ప్రోసెస్‌లపై వర్కుషాపులునిర్వహిస్తారు. ఈయన పాలసీ ఆఫ్ దలిత్ ఎంపవర్‌మెంట్ ఇన్ ద కాథోలిక్ చర్చ్ ఇన్ ఇండియా ఎథికల్ఇంపరేటివ్ టు బిల్డ్ ఇన్‌క్లూసివ్ కమ్యూనిటీస్‌కి చీఫ్ ఎడిటర్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఇండియన్ సోషల్ ఇనిస్టిట్యూట్, బెంగుళూరు సంస్థలో డైరెక్టరుగా పనిచేయుచున్నారు.



**శ్రీమతి శ్రీ విద్యా సాయినాథన్**

శ్రీమతి శ్రీ విద్యా సాయినాథన్ గారు మాస్టర్స్ ఇన్ బయోకెమెస్ట్రి మరియు మాస్టర్స్ ఇన్ సోషియాలజి చదివారు. వీరికి సోషల్ డెవలప్‌మెంట్ సెక్టారులో 18 సంవత్సరాలు పనిచేసిన అనుభవం కలిగిఉన్నారు. ఈమె, ఆరోగ్యము మరియు పౌష్టికాహారము విభాగములో ముఖ్యముగా తల్లి, పిల్లల ఆరోగ్య విభాగ ములో అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ "కేర్ ఇండియా"లోను మరియు స్వచ్ఛంద కన్సల్టెంట్‌గా పనిచేసారు. ఈమెసంఘటిత, అసంఘటిత విభాగములలో ఉన్న మహిళా కార్మికుల కోసం పనిచేస్తూ వివిధ మహిళాసమస్యలపై పనిచేసారు. ముఖ్యముగా పనిచేసేచోట మహిళలు ఎదుర్కొనే లైంగిక హింసల వంటిసమస్యలపై పనిచేశారు. వారు వివిధ అంశములపై ప్రత్యేక నైపుణ్యమును కలిగి ఉన్నారు అవి జీవనోపాధులు, జెండర్, యుక్తవయస్సు కలిగిన ఆడపిల్లల ఆరోగ్యము, వివిధ రకాల వైకల్యములు, సోషల్ ఇన్‌క్లూషన్, భావోద్వేగాలు మరియు సంఘంలో ఆరోగ్యకరమైన సత్‌సంబంధాలు ఎలా కలిగి ఉండాలి వంటి అంశాలపై పరిశోధనలు, కాన్సెప్టులైజింగ్ ప్రాజెక్టులు, పర్యవేక్షణ వ్యవస్థలను, పద్ధతులను అభివృద్ధి చేయటం, ప్రాజెక్టు మార్పులను, ఫలితాలను ముల్యాంకనము చేయుట, ప్రక్రియల యొక్క విదానమును గ్రంధస్థం చేయుట, మంచి కార్యక్రమాలను, అనుకరించటానికి యోగ్యమైన కార్యక్రమాలను, ప్రాజెక్టులను గుర్తించుట.



**డాక్టర్ సదానంద్ బాగ్**

డాక్టర్ సదానంద్ బాగ్ గారు పొలిటికల్ సైన్స్‌లో పి.హెచ్.డి. ఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యా లయంలో చేశారు. వీరికి సోషల్ డెవలెప్‌మెంట్ సెక్టారులో 13 సం॥రాలు అనుభవం కలిగి ఉన్నారు. ముఖ్యముగా పరిశోధనలు, అడ్వకసీ, అంశాలవారీగాను, ప్రాజెక్టుల వారిగాను ఉద్యమ రూపప్రచారం, మానవహక్కులు, మహిళా సాధికారత, పంచాయతిరాజ్ వ్యవస్థ మరియుసంస్థలు, విద్యా–ఆరోగ్యము. వీరు వివిధరకాల ప్రాజెక్టుల ముల్యాంఖనాలలో భాగస్వాములై ఉన్నారు. ఆ సంస్థలు, మిజిరియోర్– జర్మని, యస్.కె.యన్. నెదర్లాండ్స్ మొ॥నవి. ప్రస్తుతం డాక్టర్ సదానంద్ బాగ్ గారు పరిశోధన మరియు వనరుల అభివృద్ధి విభాగము, కారితాస్ ఇండియా, న్యూఢిల్లీలో మేనేజర్‌గా పనిచేయుచున్నారు.

With financial support of
the Federal Ministry for
Economic Cooperation and Development

**Caritas India**
CBCI Centre
1 Ashok Place
New Delhi - 110001
www.caritasindia.org

**Indian Social Institute**
24 Benson Road
Benson Town
Bengaluru - 560046
www.isibangalore.com

ISBN: 978-81-952078-3-1

Printed @ Jyoti Printers, Noida. Ph: 9289199317